


లిటిల్స్ పోలీకార్బ్ ఫీడింగ్ బాటిల్‌తో
మీపాప జీవితానికి ఆరోగ్యవంతమైన
ఆరంభం చెయ్యండి
• లిటిల్స్ మరింతగా శుభ్రత గలది, ఎందుకంటే దీన్ని, మరిగే నీటిలో స్టెరిలైజ్ చెయ్యవచ్చు గనక.
• దిగుమతి చేయబడిన, పగలని, కారని పోలికార్బనేట్‌తో చేయబడినది.
• రెండు సైజుల్లో దొరుకుతుంది—స్పెషల్ వాల్వ్ ఏక్షన్ వివల్స్ గల మినీ పోలీ మరియు రెగ్యులర్.
• ఉచితంగా లభించే టంబ్లర్ మరియు సిప్పర్‌తో బాటు మీరు ఒకే దాన్లో మూడు కొనుక్కోండిక.
Little
Babycare
that mothers trust
లిటిల్స్ పోలీకార్బ్
ప్రపంచంలోకెల్లా సర్వోత్తమమైన వాటిలాగ ఉత్తమమైనది.

సంస్థాపకులు
వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
లీలావతి రాఘవయ్య

సంపుటి 21 ఏప్రిల్ '83 సంచిక 3

ఇదీ వరస...

ఇంకెన్నో బాపు కార్టూన్లు (గ్యారంటీ వచ్చేనెల మరికొన్ని)

ఈనెల నవలానుబంధం

జ్యోతి-భాగ్యలక్ష్మి నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన నవల


పొలి

వీరపల్లి వీణావాణి

జ్యోతి పి.బి. నెం. 1824, హైదరాబాదు - 20

ముఖచిత్రం : అమితాబచ్చన్

తొలిమాట



మౌనం............

అన్నార్తి నిశ్శబ్దపు కేక ప్రస్తుత స్థితి రాజకీయ మార్పులో శరవేగంతో తీసుకునే నిర్ణయాలు అన్నీ బాగానే వున్నాయి కానీ వుద్యోగ విరమణ వయస్సు ఒక్కసారిగా నిర్ణయం చేసి, ఒక్కసారిగా వేలాదిమందిని రిటైర్ కమ్మంటే పండడానికి సిద్ధమవుతున్న దశలో చెట్టుని కూల్చివేయడం వంటిదే. కాని కొత్త వారికి ఉద్యోగావకాశం లభించడమనే విషయంలో ఈ నిర్ణయం మంచిదే. ఎటొచ్చీ నిర్ణయవేగమే భరించలేనిది. పైగా వాగ్దానాల సంగతి ఎలా ఉన్నా కొత్తబడ్జెట్ వచ్చింది ఒక సామాన్యుడి గతి చూడాల్సిందే ముందుముందు

ఓటు మార్కెట్, లేదా - "రిగ్గింగ్ పండగ" దేశాన్ని ఏమైనా చెయ్య గలదని 'అస్సాం' నుంచీ ఆంధ్రాదాకా ఎవరైనా భయపడవచ్చు!

ఇక ఈ సంచికతో శ్రీ యండమూరి డబ్బు టు ది పవర్ ఆఫ్ డబ్బు సీరియల్ సమాప్తమయింది పాఠకుల మనసులో అల్లుకుని, ఎదిగి, మొగ్గ తొడిగి, పుష్పించి. ఫలించింది సౌభాగ్యలత సరికొత్త సీరియల్ 'ప్రణయ పిచికలూ' కొత్త శీర్షిక 'ఇదీ మన ప్రపంచమే' మొదలయ్యాయి మీకోసం..

వెండితెరమీద హాస్యరసం పట్టకట్టినట్టయింది శ్రీ రాజబాబు మరణంతో సామాజిక, సాంస్కృతిక వైవిధ్యం గల రచయిత్రి శ్రీమతి మాదిరెడ్డి సులోచన హఠాన్మరణం . మంటలలో [illegible] రాసి సాహితీనదిలో "పడవ ప్రయాణం" చేసి, తెలుగు సాహిత్యం మీద "గాలివాన"లా నిలిచిన శ్రీ పాలగుమ్మి పద్మరాజు మృతి ఎంతటి నిస్పృహ నిచ్చిందో గదా మనకి.

డా. వేలువోలు రాఘవరావు

ఉత్తరాలు

మార్చి 83 సంచిక చదివాను హ్యూమర్‌కి మీరు ఇచ్చే ప్రాధాన్యతకు ముగ్ధుణ్ని అయ్యాను

మానవ నిత్య జీవన సమరంలో ఎన్నో కష్టాల అలలు ఆ అలల్లో కొట్టు కొని పోయేటప్పుడు అతనికి ఆలంబన అవసరం ఆ ఆలంబన కొద్ది క్షణాలు హాస్యరచన చదివినప్పుడు కలిగే ఆనందం

ఒక కథారచయితగా "హ్యూమర్ ఈజ్ ఎ బూన్ టు లైవ్" అని నా అభిప్రాయం శ్రీ మైనంపాటి భాస్కర్ 'సినిమానియాక్' చదివి, కథ పూర్తయాక ప్రక్కన 'కె' ఫాన్ ఉన్నాడేమోనని చూసుకోవాల్సి వచ్చింది యర్రంశెట్టి శాయి, "శంకర్‌దాదా జిందాబాద్" ప్రస్తుత రాజకీయ వాతావరణం కన్నులకు కట్టినట్టుగా వ్యంగ్యంగా చిత్రీకరించారు. శ్రీ శాయిని నిజంగా "ముళ్ళపూడి" అనవచ్చునేమో.

కె బి. కృష్ణ
నల్గొండ

రాజారామమోహన్‌రావుగారి 'అనుక్షణం" నవల బాగుంది. నిజాయితీగా వుంది. చాలా సాదాసీదాగా చెప్పదలుచుకుంది రచయిత చెప్పేరు శైలి సూటిగా వుంది.

ఏ యస్ నాగేశ్వరరావు
పోతక్కపల్లి

పి యస్ తక్కువ పాత్రలవల్ల ఎక్కువ సాహిత్య ప్రయోజనం సాధించవచ్చని రచయిత నిరూపించారు. కాని ముగింపుకాని నవలగా దీన్ని పేర్కొనవచ్చు

"ప్రతీసారి బావు హైలైట్ !"

సి సుధాకర్ రెడ్డి,
ముసారాంబాగ్


ఈ మధ్య తెలుగు సాహిత్యంలో హాస్యం కరువైనదనే వారికి మార్చి జ్యోతిలో ప్రచురించిన మైనంపాటి భాస్కర్ గారి 'సినిమానియాక్' యర్రంశెట్టిశాయిగారి 'హ్యూమరాలజీ' కథలు గొప్ప రిలీఫ్ రెండు కథలూ పోటీపడి మనసారా నవ్వించాయి. రచయితలకు నా హృదయపూర్వక అభినందనలు.

పి యస్ సి హెచ్ వరప్రసాద్
ఏలూరు

శ్రీమతి మాదిరెడ్డి మనకు లేరా!

ఫిబ్రవరి 16వ తేదీ రాత్రి ఆంధ్రసాహిత్య లోకానికి కాళరాత్రి అయింది. ఇప్పటికే ఎందరో సన్నిహితుల, అభిమానుల ఆవేదనలు వినిఉంటారు. అయినా ఎన్నిసార్లు అనుకున్నా ఎప్పటికప్పుడు వింతగానే తోస్తున్నది ఆమె మరణవార్త. నమ్మలేని నిజంగా ఉంటున్నది కొందరు మరణించరు, మరణించగూడదు అలాటి వారిలో ఒకరు మాదిరెడ్డి.

17వ తేదీ పగలు సుమారు 12 గం॥లకు వాసిరెడ్డి ఫోన్ చేసి తెలిపిందా మీకు అని ఏమీ మాట్లాడలేక వణికిపోతున్నారు. నాకూ ఖంగారుగా ఉంది ఆమె ధోరణి. ఆమె ఆప్తులకు ఎవరికో, ఏదో జరిగినట్లుగా ఉంది. మా॥ సులోచన గారికీ, రెడ్డిగారికీ గ్యాస్ యాక్సిడెంటయ్యిందట, ఉస్మానియా హాస్పిటల్లో చేర్పించారు. సీరియస్‌గా ఉందని ఆంధ్రజ్యోతి కరస్పాండెంటు చెప్పారని చెప్పారు. ఆమె చెప్పే ప్రతిమాటకు అయ్యో, అయ్యో అని ప్రతిపలకడం తప్ప మరోమాట రావడం లేదు. మరో గంటకు రెడ్డిగారు పోయారట అన్నవార్త తెలిసింది. బ్రెయిన్ స్థంభించిపోయింది శరీరం మాత్రం యాంత్రికంగా ఉంది.




....సంతాపసభలో వాసిరెడ్డి సీతాదేవి, డా. కే. వి. కృష్ణకుమారి, కనకాంబరరాజు, డా. అక్కినేని,వి. మధుసూదనరావు భగీరథ గారలు....శ్రీ దాసరి ప్రసంగిస్తున్నారు ....

నేను కాశీరత్నంగారూ హాస్పిటలుకు చేరుకొనేసరికే ఎందరో జనం గుమిగూడి ఉన్నారు. అంతలోనే సులోచనా రాణిగారు, గో॥ సీతాదేవిగారు వచ్చారు. ఒకరి మొహాలు ఒకరు చూసుకోవడం, వారూ వీరూ చెప్పే మాటలను వినడం తప్ప మరేమీ చేయలేని వారమయ్యాము. విధి నేను చాలా క్రూరమయిన దానినని నవాలు చేస్తున్నట్టుంది.

మాదిరెడ్డితో నాకు మొదటి పరిచయం ఉద్యోగరీత్యా ఆమె జాంబియాలో ఉన్నప్పుడు ఉత్తరాల ద్వారానే. 1971లో జ్యోతిలో 'శిక్ష' సీరియల్‌గా వేసాము. నాకు తెలిసినంతవరకు ఇదే ఆమె మొదటి సీరియల్ అనుకొంటున్నాను. దీనిని తర్వాత 'మేనకోడలు'గా తెరకెక్కించారు మరొక సీరియల్ 'మిస్టర్ సంపత్' జ్యోతి ప్రచురించింది దీనిని కూడా 'యీతరం మనిషిగా' తెరకెక్కించబడింది. ఇంకా ఎన్నో కథలు, నిరీక్షణ అనే చిన్న నవల ఒకటి జ్యోతి ప్రచురించింది.

ఆమె ఎప్పుడు యెక్కడ కలసినా ప్రేమగా మాట్లాడడం వారి జన్మ హక్కున్నట్లుగా తోస్తుంది. అలాగే ఇంటికి వెళ్ళిన ప్రతి అతిధినీ సమయోచితంగా ఆదరించడం ఆమె విధిగా ఆచరిస్తారు. ఆమెని ఒకసారి కలిసిన వారెవరూ ఆమెను అభిమానించకుండా ఉండలేరు రచయిత్రిగా ఎంత కీర్తి గడించుకొన్నారో గృహిణిగా కూడా అంత పేరు ప్రతిష్టలు సంపాదించుకొని ప్రతి పరిచిత వ్యక్తిలోను సుస్థిరత స్థానాన్ని సంపాదించుకొన్నారు

ఆమెకు ఆమె భర్త శ్రీ రెడ్డిగార్కి నా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను.



-: మినీకథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ :-

భయపడినవాడు

ఉదయమే ఊరంతా పాకింది. ద్వార ద్వారానికి చాటింపు జరిగింది ఒక్కొక్కరే వచ్చి వెళ్ళిపోతున్నారు. వస్తున్న వారు ఆశ్చర్యపడుతున్నా వెళ్ళి పోతున్న వారు ఏమీ లేదంటున్నారు. ఏమీ కాదంటున్నారు ఇదేమీ కొత్త కాదంటున్నారు పరవా లేదంటున్నారు భయం లేదంటున్నారు నానా మాటలు వెలువడుతున్నాయి వెళ్ళిపోయేవారు వెళ్తున్నా వున్నవాళ్లు హడావుడి పడుతున్నారు. ఏది ఏమైనా మందో మాకో పెట్టాలంటున్నారు. మంత్రమో, తంత్రమో వేయాలంటున్నారు వైద్యుడికో, డాక్టరుకో చూపించాలంటున్నారు

అసలు విషయం. బతుకు మీద ఎంతో ఆశ పెట్టుకుని జీవితాన్ని అగ్గిపెట్టెలో దాచేసుకుని తడిసిన అగ్గిపుల్లలా కాలాన్ని వెళ్లబుచ్చుతున్నాడు దాము తన మీద తనకే నమ్మకం లేనివాడు పిరికితనంతోపాటు చాదస్తం చోటు చేసుకుంది ఆయనలో పిసినారి తనంతోపాటు దీనత్వం చోటు చేసుకుంది ఆయనలో. ఇన్ని గుణాలు కలిగిన వాడు దాము వీడిని ముద్దుగా దాము అని అంటారు అసలు పేరు దామోదర్ పై చదువును మధ్యలో ఆపేసి, పెళ్ళి చేసుకున్నాడు. ఉద్యోగానికి తిరిగి తిరిగి నిరుద్యోగిగానే వెళ్ళగక్కుతూ పిల్లల్ని కూడా కనేసాడు. ఇప్పుడు ఒక కుటుంబీకుడయ్యాడు సొంత వ్యాపారంతో భార్యా పిల్లల్ని పోషిస్తున్నాడు

ఇది ఇలా వుండగా ఒకరోజు ఉదయం ఈ వార్త పొగలా ఊరంతా ముసురుకు పోయింది

ఉదయం ఎప్పటిలానే లేచి సంధ్యావందనాలు చేసుకున్నాక. ఇష్టదైవాన్ని ప్రార్థించుకున్నాక, ఊయల్లో ఏడుస్తున్న పిల్లవాడిని జోకొట్టాక, తన భార్య తెచ్చిన కాఫీ తాగేక, తను ఉదయంపూట పనిచేసే ఏ పనిముట్టు తీద్దామనో,

కందుకూరి శ్రీరాములు

తన తాత కట్టించిన ఇక కాసేపైతే కూలగలదన్న తనింటి చూరులో ఆనాడు ప్రారంభించె పనికి దాంతో మొదలు పెట్టాలనో, చూరులో మోచేతి వరకు పెట్టి వెతుకులాడటం మొదలెట్టాడు. వెతుకుతూనే వున్నాడు తను వెతకబోయే వస్తువు దొరకలేదు గాని, ఏదో కరిచినట్టు అనిపించింది వెంటనే చేయి లాగాడు. చేతికి రెండు కాట్లు పడ్డాయి, రక్తం కారుతుంది ఇందులో వున్న ఇనుప ముక్కలు కాబోలు గుచ్చుకున్నాయనుకున్నాడు కానీ కాట్లు వేసినట్టుంటే కొంచెం భయ పడ్డాడు. భార్యను కేకేసాడు భార్య చూసి ఏమీ కాదంది ఇంటి పక్కవాళ్ళను పిలిచాడు వచ్చారు, ఏమైందని అడుగగా ఆ గోడను తన చేయిని చూయించాడు దాము భయపడిపోతున్నాడు మాటలు పెగలటం లేవు ఆనోట ఆనోట పాకి ఊరంతా కదిలివస్తున్నారు ఏమీ లేదంటున్నారు ఏదో పురుగు కరిచిందం టున్నారు బల్లి కరిచిందంటున్నారు అవును గోడ చూరులో బల్లే వుంటుం దంటున్నారు "అమ్మో!" ఈ బల్లి సామాన్యమైంది కాదు కరిస్తే ఆరగ దంటున్నారు మంత్రాలు పనికి రావంటున్నారు ఏ మందూ పనిచేయదంటు న్నారు

ఇదంతా వింటున్న దాముకు మాత్రం ఈ లోకం నుండి వెళ్ళిపోతున్న ట్టుంది యమభటులు పిలుస్తున్నట్టుంది పిచ్చిగా చూస్తున్నాడు. అప్పుడప్పుడు కేకలేస్తున్నాడు కానీ. అక్కడున్న వాళ్ళకు యెవ్వరికీ చీమ కుట్టినట్టయినా లేదు. పైగా "వట్టి పిరికినాయాలు, వీడిలాగే మొరుగుతుంటాడులే" అని చల్లగా దాటు కుంటున్నారు.

దాము మాత్రం పిచ్చికుక్కలా అటూఇటూ తిరుగుతున్నాడు తన బతుకు నంతా జుట్టుపట్టుకొని లాక్కుంటున్నాడు దాదాపు రెండుగంటలు ఇలా గడి చాయి. అప్పుడు మొదలెట్టాడు వాడు నాకు కళ్ళు తిరుగుతున్నాయనీ, వాంతై నట్టౌతుందనీ, అప్పటికి గాని రూఢీగాని చుట్టుపక్కల వారు ఇక చూస్తే లాభం లేదనుకొని దాము అనుయాయులు కొంతమంది పొరుగూరిలో ఉన్న డాక్టర్ వద్దకు తీసుకెళ్ళారు డాక్టర్‌కు కథంతా చెప్పారు అప్పటికే వాడికి నోటిమాట బంద్త కనుసైగల్తో ఒక్కసారి డాక్టర్ కేసి "చెతులెత్తి దణ్ణం పెట్టాను" అన్నట్టుగా చూసాడు అది ప్రాణం పోసినా ప్రాణం తీసినా నీదే భారం అన్నట్టుగా వుంది. ప్రయత్నం చేస్తానన్నట్టుగా తలూపాడు డాక్టర్ "నా చేతిలో వున్నంతవరకు నేను

.......వచ్చే సంచికనుంచే.......

...మీ మనోసామ్రాజ్యం పాలించబోయే నవలారంభం...

. వచ్చే నెలే .

లల్లాదేవి నూతన రచన

'కల్లోల గౌతమి'

సుదూర పూర్వకాలంలో సమానత్వం, సహజీవన
సూత్రాలపై నిలచిన మనుగడ ....వీరోచిత
ధీరనాయిక "తుల్యభాగ" సాహస
జీవితంతో ఆదిమరాజ్యాలకు పునాది

అడుగడుగునా వీరోచితం, ఉత్కంఠత, నూతనత్వం...
ప్రతి అధ్యాయం ఓ నూతన అనుభవం...

చదవండి...


కాటన్ ప్రింటెడ్
MARKET QUEEN

చేస్తా ఆ మీదట భగవంతుని దయ" అని ఒకమాట పడేసి తన ప్రథమ చికిత్స మొదలెట్టాడు. ఇంజక్షన్ ఇచ్చాడు. లాభం లేదనుకుని గ్లూకోస్ ఎక్కించాడు. దాము గుండె మాత్రం డాక్టర్ చెవిలో "లబ్‌డబ్" మంటుంది. ఒక్కొక్క కొట్టు పంచాప్తుంది. పడక మీద శవంలా పడుకున్నాడు దాము. దాదాపు పది హేను నిమిషాలు గడిచాయి. ఇంకా సేపైతే కళ్లు తెరవ్వచ్చు అన్న డాక్టర్ మాట లకు చూస్తున్న మొహాల్లో సంతోషం తొణికిసలాడింది.

గాలి, కఫం అడ్డం తిరిగింది. డాక్టర్ చెవిలో దాము గుండె కొట్టుకోవడం ఆగింది. డాక్టర్ దాము చేతిలోని నాడిని పరీక్షగా చూసాడు. ఎక్కడా కొట్టు కుంటున్నట్టు జాడ లేదు. నెమ్మదిగా చేయి క్రిందికి జార్చాడు. "అయాం వెరీ సారి. నా ప్రయత్నమంతా నేను చేసాను. దేవుడికి దయలేదు" అని మెల్లగా అక్కడ్నుంచి కదిలాడు డాక్టర్. అందాక సంతోషంతో పొంగిపోయిన వారి కళ్ళ ఊటల్లోంచి చిరు లాశయాలు ఉప్పొంగాయి. ఏదిఏమైనా ఇక దాము మనకు లేడని ఒకరి మొఖాలు ఒకరు చూసుకుని చిత్తరపోయి, ఉన్నపళంగా శవాన్ని ఇంటికి తెచ్చారు.

ఉదయం ఒక్కొక్కరు చూసి వెళ్ళిపోయినవారే కాకుండా తండోపతండా లుగా వచ్చి శవం చుట్టు మూగారు. ఎట్టకేలకు వాళ్ళంతా కలిసి శవానికి దహన సంస్కారం చేసారు. తిరిగి ఇంటిముఖం పట్టాక వాళ్ళంతా దాము ఇంటిగోడ చూరులో ఏముందో చూద్దామని తవ్వగా అలాగే తోకమీద నిలబడి బుసలు కొడుతున్న నాగుపాము కనిపించింది. పామును చావబాదారు. చావలేదు. ఆశ్చర్య మేసింది. పరీక్షగా చూసిన మీదట తెలిసింది విచ్చుకపోయిన పడగ ఇనుపతీగలు పరిశీలించి చూస్తే, అది నిజమైన పాము కాదు స్ప్రింగ్ పాము.

o o o

స్ప్రింగ్ పాము ఈ వ్యవస్థకు ప్రతీక. అది కదులుతూ ప్రాణమున్నట్లు నటిస్తుంది. బుస కొట్టదు కాని కొట్టినట్టు నటిస్తుంది. కరవదు కాని కరిచినట్టు నటిస్తుంది. దానికి యెదురు నిలబడితే చాలు అది చచ్చినట్టే లెక్క. ★

ఆరంభం

ఈ సంచిక నుంచీ...

ఐరోపా ఆసియా ఖండాంతరాలని సహితం భావావేశంతో

కదలించిన నవలారాణి అపూర్వ రచన...



బార్బరా కార్ట్‌లాండ్

అముద్రిత ఆంగ్ల వీచికకి

వాసిరెడ్డి సీతాదేవి అనువాద వీచిక

'ప్రణయ వీచికలు'

ముగ్ధసౌందర్య ప్రేమవనంలో తిరుగాడే యవ్వన కథా దృశ్యం

తెలుగు మనసుకి అతి దగ్గరయే కమ్మని వాస్తవం !

"ఈ రోజు మన ఆఫీసుకు మేనేజరమ్మ దిగుతుందట" అంటూ వార్త మోసుకొచ్చాడు హరి.

"ఈరోజా, రేపన్నారే ఎవరో?" అంటూ అర్ధోక్తిలో ఆగిపోయాడు జనార్ధనం.

"అబ్బాయీ, ఈ రోజు అయినా రేపయినా పెద్ద తేడా ఏం లేదు, ఒక్క ఇరవై నాలుగు గంటలు మాత్రమే అది అలా వుంచి ఆ అమ్మ రావడంలో గల ఇబ్బందులు ఆలోచించావా?" అంటూ సమావేశ పరిచాడు రామారావు నలుగుర్నీ

"ఇబ్బంది కాదు బ్రదర్ అనర్థం" అంటూ గద్దబోయాడు హరి


"మరే! అనర్థం కూడా చిన్నమాటేనేమో ఈ ఆఫీసుకు రాబోయే వినాశనం" అంటూ అతితెలివి ఉపయోగించబోయాడు జనార్ధనం



"వినాశకాలే విపరీతబుద్ధిః అని ఉచ్ఛ్రస్థితి అడుక్కుపోయే రోజు మారితే అన్నారా పెద్దలు? మన ఆఫీసుకా వచ్చింది అందుకే మేనేజింగ్ డైర

ఆఫీసరమ్మ

జొన్నలగడ్డ లలితాదేవి



ర్తర్లకి ఆ వెధవబుద్ధి పుట్టింది" అంటూ తన వంతు అందించాడు రామారావు

"మరే! ఆమాట అక్షరాలా నిజం" అంటూ ఏకగ్రీవంగా ఆమోదించారా మాటని

ఇంతలో అంతవరకూ మేనేజరుగా వున్న శివప్రసాద్ వస్తూ కనిపించాడు

అతని వెనకే ముప్ఫయి సంవత్సరాల ఆమె వస్తూ కనిపించింది ఆమె తల ఎత్తకుండా శివప్రసాద్ వెనకనే అతని గదిలోకి వెళ్ళిపోయింది

"శివప్రసాదుని వెంటనంటిన ఆ పూటోజీ ఎవరై వుండనోవ్?" అన్నాడు హరి స్వగతంగా

"ఎవరో ఉద్యోగార్థిని అయి వుంటుంది ఈ ఆఫీసుకు మేనేజరమ్మ అయితే మన షార్జిటీ పరిచయం చేసుకుంటా వుంటాడా?"

"మరే! మేనేజరమ్మ అంటే నూట ముప్ఫయి వాసకు తక్కువకాని శరీరం - [illegible], [illegible], [illegible], పట్టు వరం బాపతు చీర పొడుగు అయితే వెల్వెట్ చెప్పులు - పొట్టి అయితే హైహీల్స్ - ముందు జడ [illegible] వంగి తీర్చుంది కూడా" అంటూ తీర్మానించాడు అలాంటి మాటల్లో అందెవేసిన చెయ్యి అయిన రామారావు

"శభాష్! నీ ఊహ అద్భుతంగా వుంది" అంటూ భుజం చరిచాడు హరి.

శివప్రసాద్ ఆమెతో పావుగంట మాట్లాడుతూ లోపలే వుండిపోయాడు

"ఇంతకీ మేనేజరమ్మగారు డైరెక్టరుకు బంధువయి వుంటుందంటావా?" అంటూ సందేహం వెలిబుచ్చాడు జనార్దనం

"మరే! అది ఏ బాపతు చుట్టరికమో" అంటూ ఒక డాష్ పారేశాడు హరి ఎవరికిష్టం వచ్చినట్లు వారిని పూరించుకోమని.

ఇవన్నీ పని ఆపి మరీ వ్యాఖ్యానిస్తుంటే ప్యూను శ్రీరంగం అటూ ఇటూ తిరిగే నెపంతో వింటూనే వున్నాడు

పావుగంట మేనేజరు శివప్రసాద్‌తో మాట్లాడి బయటకి వచ్చింది ఆమె

సంపంగిపువ్వు రంగు చీర - అదే రంగు జాకెట్ సన్నగా పొడుగ్గావున్న ఆమె హ్యాండ్‌బ్యాగ్ కూడా చేతిలో వేసుకుంటా [illegible] సింపుల్‌గా ఎలా వచ్చిందో అలా వెళ్ళిపోయింది

ఆ పూటకి విమర్శలు చాలించి అంతా పనిలో నిమగ్నమయ్యారు

ఆ రోజు మరేం ప్రత్యేకత లేకుండానే గడిచిపోయింది ఎవరి దారిన వారు టైము అయిపోగానే వెళ్ళిపోయారు ఇళ్ళకి

ఆ మర్నాడు, అందరూ ఎప్పటంత

పెందరాడే వచ్చారు ఆ మేనేజరమ్మ ఎలా వుంటుందో నన్న కుతూహలంతో కొందరు.

"మహాతల్లి! ఆవిడ కింద పని చేయాల్సిన గతిపట్టింది నేటి కాలానికి" అనుకుంటూ మరికొందరు

ఏ విధంగా వ్యాఖ్యానిస్తే బాగుం టుందోనని ఆలోచనలతో కొందరు వచ్చారు ఆఫీసుకు.

అయితే అంతా తాము పెందరాడే వచ్చామని జబ్బలు చరుచుకున్నప్పటికి వారికంటే ముందే వచ్చింది మేనేజ రమ్మ

మేనేజరు శివప్రసాద్ కూర్చునే కుర్చీలో కూర్చుని వుంది ఆమె.

ఆమెని చూడగానే అందరూ కళ్లు తేలవేశారు.

అందర్నీ చూడగానే అంతవరకూ ఆమె ఎదురుగా కూర్చుని కబుర్లు చెబు తున్న శివప్రసాద్ రపీమని లేచి నిల బడ్డాడు

అతను లేచి స్ప్రింగ్ డోర్ తెరచు కుని బయటకు వచ్చాడు

ఆమె కూడా బయటకు వచ్చింది

"ఈవిడ మీకీరోజునుంచి మేనేజరు పేరు శ్రీమతి హిరణ్మయీ దేవి" అంటూ పరిచయం చేస్తుంటే అంతా తెల్లముఖాలతో నమస్కారాలు చేశారు

ఆమె- నిన్న తమముందు నించి నడిచిపోయిన హూటోడిగా నిలిచిన ఆమె.

అందరి నమస్కారాలకు ఒకే నమ స్కారం పెట్టి తిన్నగా తన గదిలోకి వెళ్ళిపోయిందామె

వుసూరుమంటూ కుర్చీల్లో కూలబడి పోయారు.

ఏం వ్యాఖ్యానించాలన్నా ఆఫీసరమ్మ గారి చూపులు బాణాల్లా గ్లాసువిండోస్ [illegible] కుంటున్నాయి

ఆ పూటకి అందరి నోళ్ళు విప్పే అవకాశం లేకుండా పోయింది.

ఆ మర్నాడు- అంతా మేనేజరమ్మ గారికంటే ముందే వచ్చారు

"ఇదేమిట్రా హరీ! మన అంచనా తారుమారయింది" అన్నాడు రామా రావు

"మీరే' గట్టిగా గాలివీస్తే పడిపో యేలా వుంది-

"అది సరే! మొన్న మనం అన్న మాటలన్నీ విన్నదంటావా?" అని అడి గాడు జనార్దనం అనుమానంగా

"వినివుండక పోవచ్చు" అన్నాడు హరి.

"ఏమో నాకుమటుకూ సందేహం గానే వుంది- ఆరోజు ఆమె అన్నీ విన్నదనే నా అనుమానం".

ఈ ముసుగులో గుద్దులాట దేనికి?

ప్యూను శ్రీరంగాన్ని పిలిచి అడిగితే సరిపోతుంది అంటూ "శ్రీరంగం" అంటూ కేకవేశాడు హరి.

అతి వినయ విధేయతలను కనబరుస్తూ వచ్చాడు శ్రీరంగం.

"శ్రీరంగం! మొన్న మేనేజరమ్మగారు ఉదయం ఎన్నింటికి వచ్చింనోయ్" అని అడిగాడు రామారావు.

"ఏరోజండీ?"

"మొన్ననోయ్! పాతమేనేజరుగారి వెనకేరలా?" అంటూ గుర్తు చేశాడు

"ఆ రోజు! అమ్మగారు బయట సోఫాలో చాలా సేపు కూర్చున్నాకనే గదండీ అయ్యగారు వచ్చింది" తాపీగా అన్నాడు శ్రీరంగం.

ఆ మాటకి పచ్చి వెలక్కాయ గొంతులో పడింది హరికి.

"అయితే మనం మాట్లాడుకున్నవన్నీ విన్నదంటావా?"

"ఆ! విన్నాను" ఫెడీమని వెనక నించి వచ్చిన జవాబుకి అదిరిపడి అంతా లేచినిలబడ్డారు.

ఎఱ్ఱ పొలియస్టర్ చీరలో గంభీరంగా వచ్చి నిలబడింది హిరణ్మయి దేవి.

అందరికీ ఆమెని చూడగానే వాళ్ళల్లోంచి వణుకు పుట్టుకు వచ్చింది.

అదికాదు—అదికాదు అంటూ ఏదో సర్దబోయారు.

"ఏది కాదు? మీరంతా చదువుకున్నవారు- పిల్లా జల్లాతో బతుకుతున్నవాళ్లు. ఆడవాళ్లు ఆఫీసరుగా వచ్చినంత మాత్రాన కంపెనీ దివాలా తీస్తుందా?

ఇప్పటికిప్పుడు మీటింగు పెట్టి ఆడవాళ్ళని గురించి ఉపన్యాసం ఇమ్మంటే గంటలకి గంటలు ఫుల్‌స్టాప్-కామాలు లేకుండా ఉపన్యాసం దించగలరు


ఆడవాళ్ళ అభివృద్ధిని గురించి, సంస్కరణలని గురించి అనర్గళంగా చెప్పగలరు కాని అదే ఆడది మీ పై అధికారిగా వస్తే మటుకు భరించలేరు. ఆమె క్రింద పనిచేయడం మీ పురుషత్వాని కేదో దెబ్బ కింద భావించుకుంటారు అంతేనా?" సూటిగా ఆమె వేసిన ప్రశ్నకి తడబడ్డడు రామారావు.

"అబ్బె! అదేం లేదండీ! భారత దేశ ప్రగతంతా ఆడళ్ళ మీదే ఆధారపడి వుంది" అంటూ ఏదో డైలాగులు వదలబోయాడు జనార్దనం.

"ఏ ఒక్కరి మీదా ఆధారపడదు-అందరిమీదా ఆధారపడి వుంటుంది" కరుగ్గా జవాబిచ్చింది హిరణ్మయి

"అంతే లెండి" అన్నాడు మళ్ళీ ఏం అనాలో తోచక.

"మేనేజింగ్ డైరక్టరుగారికి ఏరకం చుట్టమో?" అంటూ భావగర్భితమైన మాట వదిలితే అర్థం చేసుకోలేనంత



అమాయకురాళ్ళెవరూ లేరిక్కడ" ఈసారి బాంబు హరి నెత్తినే పడింది.

హరి ముఖం మాడిపోయింది.

మీరంతా బంధువులే అయితే నేనూ బంధువురాల్నే అవుతాను. మీరంతా పెద్ద క్వాలిఫికేషన్లతో వచ్చినట్టూ, ఓ ఆడపిల్ల వస్తే చుట్టరికం కలుపుకుంటూ వన్నమాట.

ఇలాంటి సిల్లీ ఆలోచనలు. వెకిలి మాటలు విసిరేవారుండటం ఈ ఆఫీసుకే తలవంపులు. నేనీరోజే రాస్తాను, ఈ స్టాఫ్‌ని మార్చిపారేసి కొత్తవారిని వేయమని - ముఖ్యంగా ఆడపిల్లల్నే ఎంకరేజ్ చేయమని." అంటూ అందరి గుండెల్లోనూ తలోరాయి వేసి విసవిసా తన గదిలోకి వెళ్ళిపోయింది మేనేజరమ్మ హిరణ్మయీదేవి

ఎక్కడో పడుతుందనుకొన్న స్కైలాబ్ వాళ్ళ నెత్తినే పడిపోయినట్టయి అంతా అమ్మగార్ని ప్రసన్నురాలిని చేసుకుని ఉద్యోగం పోస్టింగ్, బదిలీల్లాంటి ప్రమాదాలనించి కాపాడుకోవడం కోసం వరసక్రమంలో లోపలకి బయలుదేరారు.

"బౌరా! ఆఫీసరమ్మా! ఆఫీస్లరమ్మ వనిపించావు గదమ్మా!" అనుకుంటూ రామారావు.

"గట్టిగా గాలివీస్తే పడిపోయే మనిషి అనుకున్నాం గాని ఇలా అందర్నీ గాలిలో పల్టీలు కొట్టిస్తుందనుకోలేదు". అనుకుంటూ హరి

ఆ వెనకను పక్షీంద్రుడు అన్నట్టు జనార్దనం అంతా ఏడవలేక తలలు వాల్చుకుని స్ప్రింగ్ డోర్ నెట్టుకుంటూ లోపలికి అడుగుపెట్టారు. ★

యండమూరి వీరేంద్రనాథ్

సీరియల్

డబ్బు

డబ్బు


(ఇరవై లక్షలకి బాటిల్ నీళ్ల అమ్మకం జరిగింది గాంధీ నీళ్లు తాగాడు. ...నీ విద్యార్థి తన సదుద్దేశం, గురుభక్తి చూపాడు డబ్బు పుచ్చుకోకుండా అను ...న్న మొత్తం డ్రాఫ్టు, చెక్ రూపంలో చాలా భాగం సమకూరింది ....నీ లక్షయాభై వేల డెఫిషిట్‌లో వచ్రీ. అప్పుడు ప్రత్యక్షం అయ్యారు ఫెర్నాండస్, త్రివేదీలు. చివరి నిముషంలో ప్రియంవద సాయం అదృష్టంలా ...చింప్చి ఆ పాటి సంగతి హారికకి తెలిసింది ముందుగానే. టిట్ ఫర్ టాట్ షేర్ల అమ్మకం జరిగి త్రివేదీ ఫెర్నాండజ్‌లకి అవతార సమాప్తి కలిగింది. ...క్ష్మి మరణవార్త.. గాంధీకి "యు ఆర్ సన్ ఆఫ్ ఎ బిచ్" అని తెలియ చెప్పాడు విద్యార్థి)

-ఇక చదవండి-

ఒడ్డున నిల్చుని సముద్రాన్ని చూసేవారికి ఒక వింత దృశ్యం గోచరిస్తుంది. కొంత నీరు ఒడ్డుకు వస్తుంది ఆది తిరిగి వెనక్కి వెళ్ళటానికి ప్రయత్నిస్తూ వుండగా గాలికి మరొక అలకొట్టుకువచ్చి దాన్ని తిరిగి ముందుకు తోస్తుంది. మొత్తంమీద ఎక్కడ వున్న నీరు అక్కడే వుంటుంది.

గాంధీ మనసులో ఆలోచనల పరిస్థితికూడా అలాగే వుంది. తోసేసిన కొద్దీ లక్ష్మి తాలూకు ఆలోచనలే తిరిగి అతడి మనసులో ప్రవేశిస్తున్నాయి వాటి నుంచి తప్పించుకోవటం అంత సులభం కాదు. ఆమె అతడికి కేవలం స్నేహితురాలే కాదు. చిన్నపిల్లలా అలిగేది పెద్ద ఆరిందాన్లా సలహా ఇచ్చేది అధికారం చెలాయించేది అతడి వెనుక ఫోర్సు ఆమె! మామూలుగా అతి సాధారణంగా కనబడుతూ ఎన్నో కార్యాల్ని సుతారంగా నిర్వర్తించింది. ఆ లక్ష్మి. ఆ లక్ష్మి ఇకలేదా చాలా మామూలుగా, అతి సాధారణమైన విషయంగా తన జీవితం నుంచీ, ఈ ప్రపంచం నుంచీ అంత నిశ్శబ్దంగా ఎలా వెళ్ళిపోగలిగింది. అసలదంతా నిజమేనా?

అతడు కుర్చీలో కూలబడ్డాడు. క్రొవ్వొత్తి చివర్ని మంటవేడికి ఒక్కొ-



చుక్కా కరిగి క్రిందికి జారుతూంది. కన్నార్పకుండా దాన్నే చూడసాగాడు. అచే తన మయినది శరీరమే ... మనసు కాదు. పిచ్చెక్కేలావుంది.

అసలు మొట్టమొదటిసారి లక్ష్మి ఆత్మహత్యా ప్రయత్నం గురించి తెలిసినప్పుడు అతడు కలతపడిన మాట వాస్తవమే కాని సమయం గడిచేకొద్దీ 'ఏమీ కాదు - ఏమీ కాదు' అని చాలాసార్లు అనుకోవటంవల్ల, ఏమీ కాలేదని సైకలాజికల్ ట్రాన్స్‌లో పడిపోయాడు మామూలుగానే ఢిల్లీ వెళ్ళిపోయాడు వచ్చాక కూడా ఆమె ఆస్పత్రిలో కోలుకుంటూందనే భావంతోనే వున్నాడు. ఇప్పుడు ఒక్కసారిగా ఈ నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నాడు. తన స్నేహితురాలు ఈ ప్రపంచంలో తనకున్న ఒకే ఒక నేస్తం- చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టులాడుతూ వుంటే తను పాతిక లక్షల్ని యాభై లక్షలు చేయటం ఎలా అన్న ఆలోచన్లో వున్నాడు. కనీసం చూడటానికి కూడా టైమ్ లేకపోయింది ఛీ! ఎంత మూర్ఖంగా ప్రవర్తించాడు. ఎంత బాధపడకపోతే నా దహన సంస్కారానికి అతను రాకూడదు అని శాసిస్తుంది ఆమె! విద్యార్థిఅన్నట్టు తను సన్ ఆఫ్ బిచ్ ఎప్పుడూ మౌనంగా నిశ్శబ్దంగా వుండే విద్యార్థే కదిలిపోయాడంటే తనలో ఆ పైశాచకత్వం

అద్దంలో కనబడినట్టు ప్రస్ఫుట మవుతుందన్నమాట.

కరెంట్ లేకపోవటం వల్ల అతడి తలలోంచి చెమట ధారాపాతంగా కారుతూంది అయినా అతడు కదలేదు

లక్ష్మి చేతిని ఇంతకాలం అలరించిన వాచి అతడి ముందు బల్లమీద వుంది. విద్యార్థి పెట్టి వెళ్ళిపోయింది

అతడికి ఆ రోజు జ్ఞాప ం వచ్చింది

రెండున్నర సంవత్సరాల క్రితం, సరిగ్గా పందెం గడువు సగంలోకి వచ్చిన రోజు, ఆమెకి తను వాచీ ప్రెసెంట్ చెయ్యటం (ప్రెసెంటేషను థ్రిల్ కలిగిస్తాయా) ఆమె తనకి ఒక కాగితాన్ని కవర్లోపెట్టి సీల్ చేసి ఇవ్వటం—

అవును ఏమిటది?


—సరిగ్గా చివరిరోజున విప్పమని తనకి ఆమె ఇచ్చిన ఆ కాగితంలో ఏముంది?

అవును ఈ రోజేగా ఆఖరి రోజు!

అతడు చప్పున వంగి డ్రాయర్లు వెతికాడు ముందు దొరకలేదు. ఎప్పుడో రెండున్నర సంవత్సరాల క్రితం పెట్టిన కవరు ఎక్కడుందో. కానీ అయిదు నిముషాలు వెతగ్గా దొరికింది టెన్షన్‌తో మనసు నిండి వుండగా, అందులో ఏముందో అనుకుంటూ కవరు చింపిచూసేడు అతడు ఆశించినట్టూ అందులో పెద్ద ఉత్తరమేమీ లేదు నాలుగైదు లైనులున్నాయంతే- ముత్యాల్లాంటి అక్షరాల్తో ఇంగ్లీషులో ,

"MONEY CAN BUY BOOKS BUT NOT WISDOM
MONEY CAN BUY CLOTHES—BUT NOT BEAUTY
MONEY CAN BUY MEDICINES BUT NOT HEALTH
MONEY CAN BUY A HOUSE- BUT NOT HOME
MONEY CAN BUY WEALTH-BUT NOT HAPPINESS"

అంతే .. అదేవుంది. కాని అదిచాలు ఒక పెద్దకొండ చరియని బ్రద్దలు



కొట్టటానికి చిన్న డైనమేటు చాలన్నట్టూ ఎన్నో అర్థాల్ని ఆ అయిదు వాక్యాల్లో పొదిగి, రెండు సంవత్సరాల క్రితమే భవిష్యత్తును వూహించి ఆమె వ్రాసి కవర్లో పెట్టి సీల్ చేసి ఇచ్చిందంటే- తన గెలుపుని ఆ రోజే వూహించిందన్నమాట. అప్పటినుంచే మానసికంగా తన నుంచి దూరం కాసాగిందా? ఏమో తను గుర్తించలేకపోయాడు. అయినా తనేం తప్పు చేశాడు? చెయ్యలేదా? హనుమంతరావు మరణం- దానికేం సమాధానం చెప్తాడు? డిపాజిట్లు కలెక్టు చెయ్యటం న్యాయ సమ్మతమేనా అని అడిగితే తన దగ్గర సమాధానం ఏది? ఏది న్యాయం, ఏది చట్టం? అసలు తను గెలిచాడా? ఓడేడా? గెలుపుకీ ఓటమికీ తేడా ఏమిటి? ప్రాణాలు పోతూంటే సైకిల్ అమ్మి అప్పు తీర్చుకోమన్న వార్డుబోయ్- ఇరవై లక్షల్ని తృణప్రాయంగా తిరస్కరించిన విద్యార్థి- వీళ్లు గొప్పవాళ్ళా? చేతకాని వాళ్ళా? ఏ సిద్ధాంతానికి కట్టుబడి లక్ష్మి నిరాహారదీక్ష ప్రారంభించింది? ఎత్తులూ- పైఎత్తులూ- చంపుకోవటాలూ- చంపించటాలూ- అవతలివాడు మునిగిపోతూంటే గర్వంగా నవ్వుకోవటం- ఇంకా ఇంకా ఇంకా సంపాదించటం- దీన్నుంచి తనని రక్షించటానికే లక్ష్మి ఆత్మహత్య చేసుకుందా?

ఈ ఆలోచన వచ్చేసరికి వణికిపోయాడు.

ఆలోచించే కొద్దీ అదే నిజమనిపించసాగింది. కార్మికులని సమ్మె మానిపించటంలో కృతకృత్యుడయి తను పందెం గెలిచాననుకున్నాడు కానీ తన మరణం ద్వారా శాశ్వతంగా విజయం సాధించి లక్ష్మే గెలిచింది.

అతడికి ఆమెతో మొట్టమొదటి కలయిక జ్ఞాపకం వచ్చింది. నీళ్ళలో దూకి తను ఆత్మహత్య చేసుకోవటానికి ప్రయత్నించటం. ఆమె నీళ్ళలో ఆ సమయానికి పడటం- తను రక్షించటం "ఆత్మహత్యా! అది పిరికి వెధవలు చేసేదే పని" అని ఆమె అన్నప్పుడు తను గతుక్కుమనటం- అన్నీ వరసగా జ్ఞాపకం వచ్చాయి అన్ని కష్టాల్లోనే ఆత్మహత్య చేసుకోని లక్ష్మి, ఈనాడు మరణించిందంటే అది నిశ్చయంగా తనని సంస్కరించటానికే.

అతడికి దుఃఖం వచ్చింది 'లక్ష్మి-లక్ష్మి' అనుకున్నాడు మనస్సులో. 'ఇంత చిన్న మార్పుకోసం అంత పెద్ద త్యాగం ఎందుకు చేశావు లక్ష్మి'.... చెయ్యకపోతే తన ఈ డబ్బు దాహం తీరేదా? -ఎన్ని శుష్కమైన వాదనలు తమ మధ్య జరగలేదు? ఆమె ఎంత వాదించినా వినలేదు కాబట్టే కదా సిద్ధాంతాల మధ్య చర్చకి తన ఆత్మార్పణ ద్వారా ఓ ముగింపు చెప్పింది


ఆమె వ్యక్తిత్వం ఎంత పెరిగిపోయిందో - దానిముందు తను ఎంత అల్పుడో అనిపించసాగింది అతడికి అటువంటి లక్ష్మి ఇప్పుడేది? బహుశా ఈ పాటికి శ్మశానంలో ఆమె శరీరం కాలిపోవడం ప్రారంభం అయివుంటుంది

అతడి దృష్టి క్రొవ్వొత్తి మీద పడింది మందంగా వెలుగుతున్న వత్తి చివర ఎరుపు రంగు శ్మశానం మధ్యలో చితి మంట లాగా- కన్నార్పకుండా దాన్నే చూడసాగేడు ఒక హెల్యూసినేషన్ ఒక భ్రాంతి కలిగింది ఈ మంటల్లో ప్రపంచాన్ని కాల్చెయ్యాలని, అన్నిటిని స్టాక్ ఎక్చేంజీలనీ గోల్డు బాండ్‌లనీ- మొత్తం అన్నింటినీ

విసిన బ్రీఫ్‌కేస్‌లోంచి నోట్లు బైటకు తొంగి చూస్తున్నాయి వంగి ఒక వందరూపాయల నోటుతీసి క్రొవ్వొత్తి మంట చివర పెట్టాడు వెలుగు ఎక్కువైంది ఆ దృశ్యం మనోహరంగా వుంది

అతడు ఆసక్తిగా దాన్ని చూడసాగేడు ముందు యెర్రనుంట- దానిచుట్టూ నీలిమంట- దానిపైగా తెల్లటి పొగవలయం

మనిషిని శాసించిన డబ్బు తగలబడి పోవటం ఎంత గొప్పగా వుంటుంది కాబోలు! అయిదు సంవత్సరాలపాటూ అహోరాత్రులూ కష్టపడి పందెం నెగ్గి,



కొట్టటానికి చిన్నదైనమేటు చాలన్నట్టూ ఎన్నో అర్థాల్ని ఆ అయిదు వాక్యాల్లో పొదిగి, రెండు సంవత్సరాల క్రితమే భవిష్యత్తును వూహించి ఆమె వ్రాసి కవర్లో పెట్టి సీల్‌చేసి ఇచ్చిందంటే- తన గెలుపుని ఆ రోజే వూహించిందన్నమాట. అప్పటినుంచే మానసికంగా తన నుంచి దూరం కాసాగిందా? ఏమో తను గుర్తించిలేకపోయాడు. అయినా తనేం తప్పు చేశాడు? చెయ్యలేదా? హనుమంత రావు మరణం- దానికేం సమాధానం చెబ్తాడు? డిపాజిట్లు కలెక్టు చెయ్యటం న్యాయ సమ్మతమేనా అని అడిగితే తన దగ్గర సమాధానం ఏది? ఏది న్యాయం, ఏది చట్టం? అసలు తను గెలిచాడా? ఓడేడా? గెలపుకీ ఓటమికీ తేడా ఏమిటి? ప్రాణాలు పోతూంటే సైకిల్ అమ్మి అప్పు తీర్చుకోమన్న వార్డుబోయ్- ఇరవై లక్షల్ని తృణప్రాయంగా తిరస్కరించిన విద్యార్థి- వీళ్లు గొప్పవాళ్ళా? చేతకాని వాళ్ళా? ఏ సిద్ధాంతానికి కట్టుబడి లక్ష్మి నిరాహారదీక్ష ప్రారంభించింది? ఎత్తులూ- పైఎత్తులూ- చంపుకోవటాలు- చంపించటాలూ- అవతలివాడు మునిగిపోతూంటే గర్వంగా నవ్వుకోవటం- ఇంకా ఇంకా ఇంకా సంపాదించటం- దీన్నించి తనని రక్షించటానికే లక్ష్మి ఆత్మహత్య చేసుకుందా?

ఈ ఆలోచన వచ్చేసరికి వణికిపోయాడు.

ఆలోచించే కొద్దీ అదే నిజమనిపించసాగింది. కార్మికులని సమ్మె మానిపించటంలో కృతకృత్యుడయి తను పందెం గెలిచాననుకున్నాడు. కానీ తన మరణం ద్వారా శాశ్వతంగా విజయం సాధించి లక్ష్మే గెలిచింది.

అతడికి ఆమెతో మొట్టమొదటి కలయిక జ్ఞాపకం వచ్చింది. నీళ్ళలో దూకి తను ఆత్మహత్య చేసుకోవటానికి ప్రయత్నించటం, ఆమె నీళ్ళలో ఆ సమయానికి పడటం- తను రక్షించటం "ఆత్మహత్యా! అది పిరికివెధవలు చేసేపని" అని ఆమె అన్నప్పుడు తను గతుక్కుమనటం- అన్నీ వరసగా జ్ఞాపకం వచ్చాయి. అన్ని కష్టాల్లోనే ఆత్మహత్య చేసుకోని లక్ష్మి, ఈనాడు మరణించిందంటే అది నిశ్చయంగా తనని సంస్కరించటానికే.

అతడికి దుఃఖం వచ్చింది 'లక్ష్మి-లక్ష్మి' అనుకున్నాడు మనస్సులో. 'ఇంత చిన్న మార్పుకోసం అంత పెద్ద త్యాగం ఎందుకు చేశావు లక్ష్మి'.... చెయ్యకపోతే తన ఈ డబ్బు దాహం తీరేదా? -ఎన్ని శుష్కమైన వాదనలు తమ మధ్య జరగలేదు? ఆమె ఎంత వాదించినా వినలేదు కాబట్టే కదా సిద్ధాంతాల మధ్య చర్చకి తన ఆత్మార్పణ ద్వారా ఓ ముగింపు చెప్పింది


ఆమె వ్యక్తిత్వం ఎంత పెరిగిపోయిందో - దానిముందు తను ఎంత అల్పుడో అనిపించసాగింది అతడికి అటువంటి లక్ష్మి ఇప్పుడేది? బహుశా ఈ పాటికి శ్మశానంలో ఆమె శరీరం కాలిపోవడం ప్రారంభం అయివుంటుంది

అతడి దృష్టి క్రొవ్వొత్తి మీద పడింది మందంగా వెలుగుతున్న వత్తి చివర ఎరుపు రంగు శ్మశానం మధ్యలో చితి మంట లాగా- కన్నార్పకుండా దాన్నే చూడసాగేడు ఒక హెలూసినేషన్ ఒక భ్రాంతి కలిగింది ఈ మంటల్తో ప్రపంచాన్ని కాల్చెయ్యాలని, అన్నిటిని స్టాక్ ఎక్చ్సేంజీలనీ గోల్డు బాండ్‌లనీ- మొత్తం అన్నింటినీ

విరిగిన బ్రీఫ్‌కేస్‌లోంచి నోట్లు బైటకు తొంగి చూస్తున్నాయి వంగి ఒక వందరూపాయల నోటుతీసి క్రొవ్వొత్తి మంట చివర పెట్టాడు. వెలుగు ఎక్కువైంది ఆ దృశ్యం మనోహరంగా వుంది

అతడు ఆసక్తిగా దాన్ని చూడసాగేడు ముందు ఎర్రనిమంట- దానిచుట్టూ నీలిమంట- దానిపైగా తెల్లటి పొగవలయం

మనిషిని శాసించిన డబ్బు తగలబడి పోవటం ఇంత గొప్పగా వుంటుంది కాబోలు! అయిదు సంవత్సరాలపాటూ పగలూ రాత్రులూ కష్టపడి పందెం నెగ్గి,



ఆ విషయం ప్రకటన చెయ్యబోయేముందు, ఆఖరి క్షణంలో తనేం చెయ్య-బోతున్నాడో తనకి తెలుస్తూందా తెలుస్తూంది పోయిన దానికంటే ఉన్నది గొప్పదేం కాదు. పోయింది అయిదు సంవత్సరాలు తోడుగా నిల్చినది– ఉన్నది అయిదు సంవత్సరాలుగా వచ్చి కూడుకున్నది.

మరో నోటుతీసి మొదటి దానికి అంటించాడు.

అతడిలో యెవరిమీదో తెలియని కసికి, ఈ మంట మందుగా ఒక రకం సాడిస్టిక్ ఆనందాన్ని కలగజేస్తూంది

అయిదు నిముషాలు- పావుగంట- అరగంట

ఇంతలో కరెంట్ వచ్చింది.

అయినా అతడు క్రొవ్వొత్తి ఆర్పలేదు.

తన పనిలో నిమగ్నమై వున్నాడు.

o o o o o o o

"ఐ సి. 24 విమానం బయల్దేరుటకు సిద్ధంగా వుంది. ప్రయాణీకులను దయచేసి 'చెక్-ఇన్'లోకి వెళ్ళవలసిందిగా ప్రార్ధన" అన్న అనౌన్స్ మెంట్ విని పించగానే రామ్మోహనరావ్ లేచి బ్రీఫ్ కేసు పట్టుకొని కూతురివైపు చూసేడు.

హారిక కూడా లేచి నిలబడింది.

నిలబడి హాలు ప్రవేశ ద్వారంవైపు చూసింది.

అతడి జాడలేదు.

అతడు రాకూడదనే వుంది. కాని నిజంగా రాకపోవటం బాధగా వుంది.

విమానం వైపు స్త్రీలు వెళ్ళటానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడ్డ ద్వారం గుండా ప్రవేశిస్తూ ఆఖరిసారి మరో పర్యాయం చూసి, సెక్యూరిటి చెక్ పూర్తి చేసి లాంజ్‌లోకి అడుగుపెట్టింది

దాంతో ఆమెకీ ఆ పరిసరాలకీ సంబంధం తీరిపోయింది. అక్కణ్నుంచి విమానంలోకీ, ఆ తరువాత శాశ్వతంగా విదేశాలకీ . .

ఆమె తండ్రి కోసం చూసింది, ఆయనింకా లేదు. మొగవాళ్ళ క్యూ పొడువుగా వుంది. ఒక్కొక్కరి బ్యాగూ పరీక్షించి లోపలికి పంపిస్తున్నారు సెక్యూరిటీ గార్డులు. లాంజ్‌కి బైట వాళ్ళకీ మధ్య అడ్డుగా నిలువాటి అద్దాల ఫ్రేములున్నాయి.

రామ్మోహనరావు ముందు ఇంకా ఇద్దరున్నారు 'క్యూ'లో.

హారిక అద్దాల్లోంచి తండ్రిని చూస్తూంది ముందున్న ఇద్దరిలోనూ ఒకరు లోపలికి వచ్చేసేరు ఆయన అడుగు ముందుకేసాడు.

అప్పుడు చూసిందామె హాల్లోకి ప్రవేశిస్తున్న పరిచితమైన ఆకారంకేసి. అప్పుడే గడియారం అయిదు కొట్టింది.

లోపలికి బ్రీఫ్‌కేస్‌తో వడివడిగా వస్తున్నాడు గాంధీ.


. ..

"హల్లో"

"ఆ పిలుపుకి ఏదో ఆలోచిస్తున్న రామ్మోహనరావు ఉలిక్కిపడి తలతిప్పి చూసేడు.

గాంధీ!

గాలి స్థంభించినట్టయింది. అతడిని ఆ సమయాన అక్కడ అలా అంత దగ్గరగా చూసేసరికి నోటమాట రాలేదు. మొత్తం విమానాశ్రయం అంతా



ఒక్కసారిగా నిశ్శబ్దమైపోయినట్టూ, అంతా తనకేసి చూస్తున్నట్టూ భ్రమ కలిగింది గాంధీ కూడా వెంటనే ఏమీ మాట్లాడలేదు ఇద్దరూ అలా అచేతనంగా నిలబడ్డారు అదేచూపు సరీగ్గా అయిదు సంవత్సరాల క్రితం ఒకర్నొకరు ఎలా చూసుకుంటూ పందెం వేసుకున్నారో అలాగే

ఒక్క అరనిముషం ఆలస్యమయివుంటే ఎంత బావుణ్ణు నేనీ పందెం నుంచి దూరంగా వెళ్ళిపోయివుండేవాణ్ణికదా- అనుకున్నాడు రామమోహనరావు.

ఎటువంటివాడు ఎలా అయిపోయేడు—బిగపట్టిన పిడికిలి ఒక్కసారి వదిలేస్తే మానసికమైన వ్యధ మనిషిని ఎంత కృంగదీస్తుందో కదా- అనుకున్నాడు గాంధీ.

వారిద్దరిమధ్యా పందెంగా ఒడ్డబడ్డ హారిక మాత్రం అద్దాల అవతలవుంది. రెండు రాజ్యాల సైనికులూ పూర్తిగా మరణించాక, భీషణ సంగ్రామంలో రాజులిద్దరే మిగిలి, తాము తలపడాలో—జరిగిన వినాశనాన్ని చూసి దుఃఖపడాలో అర్థంకాక ఒకర్నొకరు చూసుకున్నట్టూ చూసుకున్నారు ఇద్దరూ.

"నేను ఓడిపోయాను"- అన్నాడు గాంధీ. మొదట ఒక క్షణం రామమోహనరావుకి అతడు చెపుతున్నది అర్థంకాలేదు. గాంధీ ఓడిపోవచ్చు అన్న అనుమానమే అప్పటివరకూ కలగ

లేదు అంచెలంచెలుగా అతడు పైకి వెళ్ళటమే తెలుసు గాంధీ చెపుతున్నది జీర్ణం చేసుకోవటానికి కొంచం సేపు పట్టింది.

రామమోహనరావు మాట్లాడకపోయేసరికి, గాంధియే "మరెందుకొచ్చావ్- అని అడుగుతారనుకున్నాను" అంటూ బ్రీఫ్‌కేస్ తీసి అందులోంచి కాగితాలు తీసి ఆయన చేతిలో పెట్టాడు "ఇవి మీకివ్వటం కోసం వచ్చాను జాగ్రత్త ఈ కాగితాలు బైటపడితే పోలీసులు మిమ్మల్ని అరెస్టు చేస్తారు" అన్నాడు రామమోహనరావు చప్పున వాటివైపు చూశాడు స్విస్ బ్యాంక్‌లో డబ్బు, టాక్సులు ఎగగొట్టటం — వీటి తాలూకు ఋజువుల్ని సూచించే కాగితాలు.

"ఇవి . . ఇవి నీ కెక్కడివి" అన్నాడు తడారిన గొంతుతో.

"మీ స్నేహితులు ఫెర్నాండెజ్, త్రివేది ఇచ్చారు"


వణుకుతున్న చేతులమధ్య కదలికకి అల్లలాడుతున్న ఆ కాగితాల వైపే తదేకంగా చూస్తూ చాలా సేపు వుండిపోయి, ఆయన నెమ్మదిగా తలెత్తాడు. ఆయన కళ్ళనిండుగా నీళ్ళున్నాయ్ నేను నీకెలా కృతజ్ఞతలు చెప్పుకోను?" అన్నాడు గాద్గదికమైన స్వరంతో.

"నేను చేసిందేముంది?" నిర్లిప్తంగా అన్నాడు.

"అలా అనకు. నువ్వు చేసిందేమిటో నీకూ నాకూ తెలుసు. ఈ కాగితాలే గానీ బైటపడితే మోసం చేసినందుకు నాకు మూడు సంవత్సరాలకి తక్కువ గాకుండా శిక్షపడేది."

గాంధీ మాట్లాడలేదు.

ఆయన వున్నట్టుండి ఆవేశపడ్డాడు. "నీకు తెలుసా గాంధీ- నీకు తెలుసా కేవలం నీనుంచి పారిపోవటానికే ఈ ప్రయత్నం! నువ్వు పందెం గెలుస్తావని వూహించి, నీకు నా కూతుర్నివ్వటానికి అహం అడ్డొచ్చి ఇలా భీరువులా వెళ్ళిపోతున్నాను....కానీ నువ్వలా కాదు, ఆఖరి క్షణంలో నన్ను కాపాడేవు. నీ ముందు నేనెంత అల్పుడినో అర్థమయింది. చెప్పు గాంధీ .చెప్పు-నీకు...."


"మమ్మీ, ఈ దురద,
మంటను ఎలాగైనా ఆపవూ."
నైసిల్
ఉపయోగించండి
అతి శీఘ్రంగా
ఉపశమనమునిచ్చే
చెమటకాయల పౌడర్.
2 రకాల
డబ్బీలలో
దొరుకుతుంది.
'నీలం' మరియు
'చందనం.'
Glaxo
nycil
PRICKLY HEAT POWDER
నైసిల్
తెచ్చుకోండి
చెమటకాయల
బాధ మరిచిపోండి.
ఔషధ యుక్త-నైసిల్
1. అధికమైన చెమటను నిరోధిస్తుంది.
2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధాన్ని కల్గించే సూక్ష్మ జీవులను నాశనం చేస్తుంది.
4. చర్మమునకు హాయి గొల్పుతుంది.
CASGLN-4-182 TEL

ఆ పైన అయిదు నిమిషాలకి విమానం కదిలింది

అతడి చేతిలో పుస్తకంలో అలాగే వుంది. ఆమె పుస్తకం అట్టమీద వ్రాసిన ఇంగ్లీషువాక్యాల్ని మరోమారు చదువుకున్నాడు.

"కొంతమంది వ్యక్తుల వల్ల ఈ ప్రపంచం ఆహ్లాదకరం అవుతుంది

నా చిన్ని ప్రపంచం-మీ వల్ల.

విష్ యూ ఆల్ ది సక్సెస్ ఇన్ యువర్ "

అంతే. అంతవరకే వుంది. పుస్తకంపై భాగాన ఇది వ్రాసి వుండడంవల్ల పుస్తకం పేరు మిగతాదాన్ని పూర్తి చేసింది ..

ఫ్యూచర్

ం ం ం

విమానం కదుల్తున్నా కూడా బెల్టు బిగించుకోకుండా కిటికీలోంచి బయటకు చూస్తున్న కూతుర్ని మాట్లాడించటానికి భయపడ్డాడు రామమోహనరావు అయినా ఆత్రుత అణుచుకోలేక కదిలించాడు "అమ్మా గాంధీ ఓడిపోయాడు " ఆ మాట ఆమెమీద ఏ ప్రభావమూ చూపించలేదు. తండ్రివైపు తిరక్కుండానే "లేదు నాన్నా! గెల్చాడు - పొరపాటున గెల్చిఉంటే ఓడివుండేవాడు కాడు." అన్నది


కొంతకాలం క్రితం కూడా అదేమాట అన్నది అప్పుడూ దాని అర్థం తెలియలేదు. అయినా దానిపట్ల అంత ఉత్సాహం చూపించక, "అమ్మా, విమానం కదిలేక చెప్తానన్నావుగా చెప్పు నీతో చేతులు కలిపి చివరి క్షణంలో గాంధీని ఓడించినదెవరు '" అని అడిగాడు

"గాంధీ ఓడిపోలేదు నాన్నా మేమిద్దరం కలిపి పెట్టిన పరీక్షలో నెగ్గాడు"

"పోనీ అదే - ఆ ఇంకొకరెవరమ్మా"

"ఆ ఒక్క ప్రశ్నకి సమాధానం మర్చిపోలేవా నాన్నా ? అప్పటివరకూ కనపడని విషాదం ఒక్కసారిగా కూతురి కంఠంలో వినపడేసరికి ఆయన కదిలిపోయాడు.

ఒక క్షణం తటతటాయించాడు. మనసులో ఏదో మాట బైటకి రాలేక కొట్టుకుంటూంది. ఎదురుగా కూతురి పరిస్థితి చూస్తుంటే గుండె తరుక్కుపోతూంది. "నువ్వు నన్ను క్షమిస్తానంటే ఒకమాట చెప్తానమ్మా విన్నాక నన్ను ద్వేషిస్తావు. కానీ ఇది చెప్పకపోతే నా మనసు తొలిచేస్తుంది ఇదంతా విన్నాక



నువ్వు వెనక్కి వెళ్ళిపోదామంటే ఆనందంగా వప్పుకుంటాను."

ఆమె తలతిప్పి చూసింది రామ్మోహనరావు వెంటనే చెప్పలేకపోయాడు. లజ్జతో ఆయన మొహం మరింత వృద్ధాప్యాన్ని సంతరించుకుంది. "నేను నిన్ను మోసం చేసేనమ్మా లక్ష్మికీ గాంధీకీ సంబంధం వున్నట్టు ఒక టేప్ సృష్టించి నీలో అపార్థం కలిగించటానికి ప్రయత్నం చేసేను ఆ టేప్ నిజమైంది కాదు".

"నాకా విషయం ఎప్పుడో తెలుసు నాన్నా"

ఆశ్చర్యపోవటం ఆయన వంతయింది

"ఏదో ఒక చిన్న ఆధారం కనబడగానే దానిమీద అర్థాలు అల్లుకుని మనసులో అపార్థాలు సృష్టించుకోవటానికి నేను నీ కూతుర్ని నాన్నా బిజినెస్‌లో నువ్వు నిర్ణయాలు తీసుకున్నట్టే నేనూ అన్నీ ఆలోచించాను కొంత పరిశోధన కూడా చేసేను అయితే ఆ పరిశోధనలో మీకెవరికీ తెలియని ఒక గొప్ప సత్యం బయటపడింది అది వస్తు ప్రధానమైనది కాదు మనసు ప్రధానమైంది ఎంతో లోతుగా ఆలోచిస్తేగానీ అర్థంకాని స్త్రీ హృదయపు లోతు లాటిది అది ఆ రకంగా నువ్వు నాకు పెద్ద సాయం చేసేవు ఇక దాని గురించి ఆలోచించటం మానెయ్యి నేను తీసుకున్న నిర్ణయం సరి అయినదే "

విమానం మేఘాల్ని దాటి పైకి వెళ్తూ వేగాన్ని పుంజుకుంది ఒక తెల్లటి మేఘపు తునక విమానాన్ని చుట్టుముట్టి వెనక్కి మిగిలిపోయింది జీవితపథంలో ఎక్కడో ప్రవేశించి, ఒకసారి చల్లగా స్పృశించి. సుతారంగా చుట్టుముట్టి వెనక్కి జారిపోయిన ప్రేమానుభవపు జ్ఞాపకంలాటి మేఘం .

అదే చివరకు మిగిలేది

ం ం ం ం ం

తిరిగి అతను ఆఫీసుకొచ్చేసరికి అరున్నర కావస్తోంది. బాగా చీకట్లు అలుముకున్నాయి. ఆఫీసులో చౌకీదారు కూగా లేడు నిర్మానుష్యంగా వుంది. తలుపు తెరుచుకుని తన గదిలోకి వెళ్ళాడు

ఆరిపోయిన క్రొవ్వొత్తి తాలూకు వాసన ఆ గది అంతా వ్యాపించి వుంది. కాలిక్రింద కాగితాల మసి నలిగి పొడి పొడి అవుతూంది.

అరగంటసేపు అతడు పూర్వపు గాంధీ అయ్యాడు ఏకాగ్రతతో ఆ అర గంట పని చేశాడు. కాలిపోయిన నోట్లు పోగా మిగతా డ్రాఫ్టులూ, చెక్కులూ లెఖ్ఖకట్టి స్టేట్ మెంట్ ప్రిపేరు చేశాడు. మోసగాడుగా ఈ వ్యాపార రంగంనుంచి తప్పుకోవటం ఇష్టంలేదు. కాలిపోయినదంతా తనది - మిగిలినదంతా తన మీద నమ్మకం వుంచిన భాగస్తులది - డిపాజిటర్లది.

కాగితాలమీద లెఖ్ఖలు పూర్తిచేసి, అతడు వళ్లు విరుచుకున్నాడు. మనసు తేలిగ్గా వుంది. వేదాంతపరమైన తేలిక !

కుర్చీలోంచి లేచి కిటికీ దగ్గిరకొచ్చి నిలబడి తెరలు పక్కకి లాగి తలుపులు తెరిచాడు. చల్లటిగాలి రివ్వున ఒక్కసారిగా రివ్వున లోపలికి వచ్చింది. ఎదురుగా నగరం అప్పుడే దీపాల్ని ఆశ్రయిస్తూంది చీకట్లో ప్రమిదలు పెట్టినట్టు దీపాలు. నీళ్ళలో కదులూన్న కార్తీకదీపాల్లా రోడ్డుమీద వాహనాలు. డబ్బు సంపాదించటం కోసం.. సంపాదించిన డబ్బు తీసుకెళ్ళటం కోసం .. మనుష్యుల హడావుడి ప్రయాణం


అతడు కిటికీ దగ్గిర్నుంచి కదిలాడు ఇక అక్కడ వుండి చేసేదేమీ లేదు. రేప్రొద్దున్న గది వూడవటానికి వచ్చిన మనిషి మాత్రం కొదిగా ఆశ్చర్య పోతాడు. మిగతా వాళ్ళందరూ తను తన డబ్బు తీసుకొని వెళ్ళిపోయాడనుకుంటారు. తమ డబ్బు ముట్టుకోనందుకు సంతోషిస్తారు

కుర్చీ వెనుక జారేసిన కోటు తీసుకొని బైటకు నడవటానికి అతడు రెండడుగులేసేడు.

సరిగ్గా అప్పుడు మ్రోగింది ఫోను. ఎత్తి 'హలో' అన్నాడు విసుగ్గా

ముందో సన్నటి నవ్వు ఆ నవ్వుని బిగపట్టిన ధ్వని అదే చిలిపి కంఠం- అదే అల్లరితనం

" నేనూ లక్ష్మిని".



ముందతనికి ఏమీ అర్థం కాలేదు. లక్ష్మి నిజంగా లక్ష్మి . ఒక్కసారి కెవ్వున అరవబోయాడు. ఆనందం నిండిన కంఠంతో మాట రాలేదు ఆనందం కాదు అక్కడ, పిచ్చితనం, ఎగ్జయిట్ మెంట్ అన్నీ కలగాపులగమైన ఉద్వేగం. అతడి నుదుటినరం ఉబ్బింది. చెయ్యి వణికింది మాట తడబడింది. అసలిది కలా నిజమా ? నిజమే అయ్యుండవచ్చు కల కావటానికి వీల్లేదు. కాకూడదు

"ఎక్కణ్ణుంచి — ఎక్కణ్ణుంచి మాట్లాడుతున్నావు నువ్వు ?"

అదే నవ్వు "శ్మశానం నుంచి కాదులే"

"జోకు వెయ్యకు"

"నీ నాలుగో అంతస్థు ఆఫీసు ఎదురుగా - రోడ్డు కవతలి వైపు కాకా హోటల్లో కూర్చొని నీ గది కిటికేసి చూస్తూ।"

"మరింకేం చెప్పకు . నేను వస్తున్నాను".

● ○ ○ ○ ○

"నేను నిన్ను చంపెయ్యదల్చుకున్నాను". బల్లకివతలి వైపు నిలబడి, కూర్చోకుండా అన్నాడు గాంధీ చిన్నపిల్లాడిలా. కసితోనూ, ఉక్రోషంతోనూ ఎర్రబడ్డ అతడి మొహంకేసి చూసి లక్ష్మి నవ్వి, "అందరూ మనల్నే చూస్తున్నారు, కాస్త మామూలుగా వుండలేవూ" అంది.

"నిజంగా చంపెయ్యదల్చుకున్నాను— నాకెలా వుందో తెలుసా ?"

"ఎలా వుంది ?"

గాంధీ తడబడి, "ఎలా వుందంటే ..." అని ఆగేడు. "జుట్టు పీకేసు కోవాలని వుంది. ఆనందం అని సంబరపడిపోక. పిచ్చికోపంగా వుం . అసలు నిన్ను కాదు, ముందు ఆ విద్యార్థని తన్నాలి. భలే నాటకం ఆడానని మురిసి పోతున్నాడేమో".

"గాంధీ, ముందు కూర్చో ప్లీజ్."

చాలా చిన్న టీ స్టాలు అది. ఒక అమ్మాయి అలా రావటం వింతగా ఉన్నా - అలవాటయి కొంతసేపటికి అందరూ సర్దుకున్నారు గాంధీకే తన పరి స్థితి బోధపడటం లేదు గుండెల్నిండా ఆనందం వుంది. పైకి మాత్రం కోపం ప్రకటించాల్సి వస్తూంది

లక్ష్మి అతడికేసి చూస్తూ "కార్మికుల సమ్మె దగ్గిర పందెం కట్టేనుగా, అందుకే ఈ నాటకం" అంది.

"నేనేదో విలన్ననీ - నాలో పరివర్తన తెచ్చాననీ సంతోషిస్తున్నావా ?" పళ్లు బిగపట్టి అడిగాడు. అతడిలో ఆ కసి చూస్తున్నకొద్దీ ఆమెకి సంతోషంగా వుంది

"ఈ పందెంలో ఆలోచన నాదికాదు కార్మికుల్ని నువ్వు సమ్మె మాని పించినపుడే నేను వోడిపోయా ననుకున్నాను అసలీ పధకం కూడా నాది కాదు"

"మరెవరిది ?"

"హారికది".

ఒక హిమవన్నగం లోపలి అంతర్ జ్వాలని ఇముడ్చుకోలేక నిలువునా మధ్యకు పగిలిన చప్పుడు. ఒక సముద్ర కెరటం ఉవ్వెత్తుగా లేచి కొండరాళ్ళని భీకరంగా ఢీకొన్న ధ్వని అతడు అయోమయంగా ఆమెకేసి చూసేడు అతడికి అర్థం కావటానికి అన్నట్టు ఆమె కూడా కొంచెంసేపు మాట్లాడలేదు తరువాత అన్నది. "చాలా రోజుల క్రితం హారిక నా వద్దకు వచ్చింది గాంధీ ' మేమేమీ పరస్పర త్యాగాల గురించి మాట్లాడుకోలేదు. ఆమె చాలా పట్టుదలగా ఉంది. ఆ పట్టుదల క్యాసెట్టు వినడంవల్ల వచ్చింది కాదు. మన అయిదు సంవత్సరాల పరి చయం గురించి తెలుసుకోవటం వల్ల వచ్చింది. నేనెంతో నచ్చ చెప్పాను. ఆమెలో ఒక అభిప్రాయం బాగా నాటుకుపోయింది. ఆమె వినలేదు ఈ నాట కం కొనసాగాలనే పట్టుపట్టింది. నువ్వు ఆస్పత్రికి రాకపోయేసరికి మా ఇద్ద

అంచనా తప్పయిందనీ - డబ్బు నిన్ను మింగేసిందనీ అనుకున్నాం. ఈ పరి స్థితుల్లో నువ్వు పందెం గెల్చినా హారికని ఓడిపోయి వుండేవాడివి. హారిక చాలా తెలివైన అమ్మాయి గాంధీ. పైకి మామూలుగా అందమైన డబ్బున్న అమ్మా యిగా కనపడినా - ఎంతో విశిష్టమైన ఔన్నత్యాన్ని మనసునిండా నింపుకున్న ముగ్ధ. ఏ మూలో నాక్కొద్దిగా నా పట్ల అహం వుంటే హారికని చూసేక పోయిందది నీలో మార్పు సరిగా ఎప్పుడొస్తుందో చక్కగా అంచనా వేసింది. పందెం ఓడిపోయానని రామ్మోహనరావుతో అన్నందుకు విచారపడకు గాంధీ ! ఈ పందెం ఓడిపోవటంవల్ల ఇద్దరమ్మాయిలు నీపట్ల పెంచుకున్న నమ్మకాన్ని నిలబెట్టావు అంతకన్నా గొప్ప గెలుపు మరొకటి వుంటుందని నేననుకోను".

గాంధీ కళ్లు మూసుకున్నాడు. హారిక వెళుతూ వెళుతూ పుస్తకం మీద వ్రాసిన వాక్యం జ్ఞాపకం వచ్చింది SOME PEOPLE MAKE THE WORLD VERY SPECIAL JUST BY BEING IN IT YOU FOR ME . . . అర్థం పూర్తిగా బోధపడింది.

లక్ష్మి అతడినే చూస్తుంది దీనన్నంతా అతడు జీర్ణించుకోవటం కష్టమని తెలుసు. కొంతకాలం పడుతుంది హారిక వప్పుకుని వుంటే ఎంత బావుండేది. హారిక ఒక భావనా చిత్రం కల్పన ఎప్పుడు వాస్తవంకంటే బాగానే ఉంటుంది. కానీ ఆమె వాదన ఆమెకుంది అదీగాక తనవాదన కరెక్టని ఆమె నిరూపించింది.

గాంధీ కళ్లు విప్పాడు మొత్తం అంతా అర్థమయినట్టుగా "మిమ్మల్నిద్దర్నీ వదిలేస్తున్నాను కానీ మీతో సహకరించిన విద్యార్థిని మాత్రం చంపెయ్య దల్చు కున్నాను" అన్నాడు

"ఆతగాణ్నీ నువ్వేం చెయ్యలేవు"

"ఏం?"

"గ్లాసు నీళ్ల ఇరవై లక్షలకి కొనుక్కొని, మళ్లీ అతడా డబ్బు వదిలేసు కున్నప్పుడు- దశరధుడు కైకేయికి వరం ఇచ్చినట్టు నువ్వూ ఇచ్చావు. అతడు వరంగా దీన్నే అడగబోతున్నాడు 'తనని క్షమించమని" అంటూ నవ్వింది.

గాంధీ నిస్సహాయంగా కుర్చీ వెనక్కి వాలి "టీ తెప్పించు" అన్నాడు.

"ఎలా? నా దగ్గిర డబ్బుల్లేవే"

గాంధీ జేబులన్నీ వెతికాడు- పై జేబుల్లో ఏమీ దొరకలేదు ఫాంటుజేబులో మాత్రం ఒక నాణెం దొరికింది బైటకి తీసాడు



పదిపైసల బిళ్ళ

"ఎక్కడ వేసిన గొంగళి అక్కడ వుండటం అంటే ఇదే అయిదు సంవత్సరాల తరవాత ఇదే మిగిలింది"

"అదేమిటి- నీ డబ్బు . "

"నాదంటూ ఏమీలేదు. అంతా కాల్చేచి కట్టుబట్టల్తో మిగిలాను. అన్నట్టు రూపాయి నోటు కాలుతూవుంటే ఎలా వుంటుందో నువ్వు యెప్పుడైనా చూసేవా? ఈసారి చూపిస్తాలే"

"అంటే మళ్లీ సంపాదిస్తావా ఏమిటి కొంపదీసి "

"ఆ! నీకు చూపించటం కోసమైనా మళ్లీ సంపాదించాలి. ఏం? పందెం కడ్తావా? ఈసారి సంవత్సరంలో యాభై లక్షలు·· ఈసారి మాత్రం ఫూల్‌లాగా డబ్బంతా కాల్చేయను అప్పుడంటే ఏదో ప్రాణ స్నేహితురాలు పోయిందని పిచ్చెక్కి ఆ పిచ్చిలో చేశానాపని అసలు నిజంగా నేను ఫూల్నే ఒక్కసారి ఆస్పత్రికి వచ్చి వుంటే మీ ఇద్దరి బండారం బైటపడి వుండేది".

లక్ష్మి వప్పుకోనట్టు- "అప్పుడు ఇంకో ప్లాన్ వేసి వుండేవాళ్ళం. నాదీ హారికదీ కలుపుతే నీకన్నా పెద్ద మాస్టరు మైండు అవుతుందన్న విషయం నీవు

వప్పుకోవాలి" అంది.

ఆ విషయమై వాదిస్తే ఓడిపోతానని గ్రహించి మాట మార్చేసి, "డబ్బు సంపాదించకపోతే ఏం చేస్తాం?" అన్నాడు

"అంటే ఈ ప్రపంచంలో వున్న తెలివైనవాళ్ళందరూ అవతలి వాళ్ళ బలహీనతల మీద ఆడుకొని, ఎత్తుకు పైఎత్తులు వేస్తూ లక్షలు లక్షలు సంపాదిస్తున్నారంటావా?"

"మనిషికి కొన్ని నైతిక విలువలు వుండాలి గాంధీ కేవలం చట్టమూ డబ్బూ - ఈ రెండే కాదు- ఈ విషయమే మనిద్దరికి అయిదు సంవత్సరాలుగా గొడవ జరుగుతూంది. ఇప్పుడన్నా దీనికి ఫుల్‌స్టాప్ పెడ్దాం అంది"

"మరైతే నువ్వు నావైపు ఎందుకు రాకూడదూ" అన్నాడు

"ఇంపాజిబుల్"

"లక్ష్మి . ప్లీజ్ '"

"ఉహూ-"

"పోనీ టాస్ వేద్దాం" చిన్నపిల్లాడిలా అడిగాడు అతడి మొహం చూస్తే ఆమెకి నవ్వొచ్చింది అయినా అతడివైపు కన్నార్పకుండా సీరియస్‌గా చూసింది మాస్టర్లా.


"...ప్లీజ్" అన్నాడు

"ఊఁ...." అంది

అతడు హుషారుగా, గెలుపు తనదే అన్నట్టు గాలిలోకి నాణేన్ని ఎగరేసేడు. నాణెం రెండు మూడు పల్టీలు కొట్టి టీ టేబిల్ మీద పడింది అంతలో 'హల్లో' అని వెనకనుంచి విద్యార్థి కంఠం వినిపించడంతో గాంధీ వెక్కి తిరిగి చూసేడు.

ఆ మాత్రం టైము చాలు లక్ష్మికి

-000-



ఉపసంహారం

"అదీ నాయనా కద" అంటూ పూర్తిచేశాడు గురువు. దూరంగా వాళ్ళు చేరవలసిన వూరు కనబడుతూంది.

శిష్యుడు సంతృప్తి చెందనట్టు గురువువైపు చూసి "అదేమిటి స్వామీ- అప్పుడే కథ అయిపోయిందా" అని అడిగాడు.

"ఇంకా ఏం చెప్పాలి నాయనా ?"

"లక్ష్మి-గాంధీ పెళ్ళి చేసుకున్నారో లేదో చెప్పనేలేదు"

గురువు భారంగా నిశ్వసించి, నాయనా-నీకు వ్యవస్థ గురించి చెప్పాను. స్టాకు ఎక్స్చేంజీల గురించి చెప్పాను డబ్బు లావాదేవీల గురించీ, రాజకీయాల గురించీ చెప్పాను వాటిని గురించి వదిలేసి ఇదేం ప్రశ్న చివరికి "

"లేదు స్వామీ- ఈ ఒక్కటి చెప్పండి "

"అంటే నేను ఇంతసేపు చెప్పిందీ వదిలేసి " అని గురువు కోపంగా ఏదో అనబోతూవుంటే శిష్యుడు అడ్డుపడి "చెప్తే మీసొమ్మేం పోయింది" అని అరిచాడు.

గురువు పిడికిలి బిగించి శిష్యుడి మొహం మీద కొట్టాడు. శిష్యుడు దుమ్ములో బోర్లా పడ్డాడు. అంతలాటి అనుమానం వచ్చిన పాఠకునికి అదే తగిన శిక్ష అన్నట్టు అతడి మొహం అంతా దుమ్ము అంటింది.

(సమాప్తం)

......థింకింగ్ ఎలౌడ్......

తులసిదళం పూర్తిచేసిన కొత్తలో నాలో అదో రకమైన వాక్యూమ్-శూన్యత ఏర్పడింది. పాఠకులు ఒకలా వ్రాస్తేనే మెచ్చుకుంటారేమో అన్నభావం బలీయమై నాలో నేనే నిస్పృహ చెందసాగాను. డబ్బు టు ది పవర్ ఆఫ్ డబ్బు థీమ్ జ్యోతి సంపాదకులకి చెప్పినప్పుడు వారు దీన్నే వ్రాయమని ఉత్సాహపరి చారు. అయినా నాలో ఏమూలో కొద్దిగా భయం వుండటంవల్ల ఒకబ్బాయి ఇద్దరమ్మాయిల ప్రేమని బ్యాక్ డ్రాప్‌గా వాడుకున్నాను.

కానీ వస్తు అమితాశ్చర్యంలో ముంచేసేలా పాఠకుల దగ్గర్నుంచి ఉత్సాహ పూరితమైన వుత్తరాలు వచ్చాయి. వాణిజ్యపరమైన రచనలు ప్రపంచం సాహిత్యంలో వచ్చినంతగా తెలుగులో రాలేదు. బహుశ పాఠకులు ఆదరించరేమో అన్న భయం దానికి కారణం కావచ్చు కానీ అలాంటి భయాన్ని (నాకూ వుండేది) ఈ నవలా రచన పారద్రోలింది. ఇంకా-ఇంకా లోతుకు వెళ్ళి ఈ ఆర్థిక సంబంధమైన విషయాలనీ, వాటికీ రాజకీయాలకి వున్న లోలోపలి బాంధ వ్యాల్నీ వివరిస్తూ వ్రాయండి అని పాఠకుల నుంచి ప్రోత్సాహం లభించింది. పాఠకుల రిసెప్టివిటీ నాకు బాగా ఆనందాన్ని కలగచేసింది. తెలుగులో నాకు తెలిసినంతవరకూ వాణిజ్య సంబంధమైన మొట్టమొదటి నవల, ఎక్కడా కాంప్ర మైజు కాకుండా నేను నా సంతృప్తి కోసం వ్రాసున్న నవలల్లో కూడా ఇదే మొట్టమొదటిది.

ఈనాటి నిరుద్యోగులు నిరాశా నిస్పృహలతో కర్మ సిద్ధాంతాన్ని తలుచు కుంటూ కృంగిపోకుండా ఉన్నంతలో స్వయం ప్రతిభని ఉపయోగించుకోవటానికి కావలసిన మానసిక స్థైర్యాన్ని ఇవ్వటమే నా లక్ష్యం. సామాజిక స్పృహ అంటే అదేనేమో నాకు తెలీదు.

దీనిమీద మీ నిర్మొహమాటమైన అభిప్రాయాల్ని విశ్లేషిస్తే సంతోషిస్తాను.

332, పి యస్ నగర్
మాసాబ్‌టాంక్
హైద్రాబాద్.

యండమూరి వీరేంద్రనాథ్

.... జ్యోతిర్మయం ....

ఈ సంచికతో శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ సీరియల్ ధారావాహికం పూర్తవడంతో మీతోబాటు మాకూ అనిర్వచనీయమైన స్థితి ఏర్పడింది. "డబ్బు టు ది పవర్ ఆఫ్ డబ్బు" ఆద్యంతం మిమ్మల్నీ, మీ ఆలోచనాపథాన్నీ పూర్తిగా ఆవరించిన కారణం అయినందుకు రచయితని ఎంతగానో అభినందించాల్సి వుంది.

సీరియల్ జరుగుతున్నంతకాలం వుత్తరాల రసవద్ఘట్టం వర్ణనాతీతం..... సీరియల్ రచనలో గల కొన్ని యాదృచ్ఛిక సన్నివేశాలు నిజంగా జరగటం మరీ చిత్రం....స్కూటర్ల అమ్మకంపై వేలాది అప్లికేషన్లు, ఫీజు వసూలు ఒకానొక కంపెనీ పొందటం, అది పేపర్లో రావటం; స్టాక్ మార్కెట్లో షార్కుల ప్రతిభ.... ఇత్యాదులు ఎన్నో నిజంగా రుజువయ్యాయి.

అసలు మొదట శ్రీ వీరేంద్రనాథ్‌ని సీరియల్ రాయమని జ్యోతి అడిగినప్పుడు, ఆయన అన్‌కాంప్రమైజ్డ్‌గా రాయదలచిన ఈ సబ్జెక్ట్ మాకు చెప్పారు....పంచెవన్నెల ప్రేమకథల హోరులో డబ్బు, స్టాక్ ఎక్స్ఛేంజ్, అమ్మకపు విలువల గొడవల దూడావుడి పాఠకులకి అందించడం కొంత సాహసమే రచయితకీ, జ్యోతికీ. ఐనా సాహసించిన ఫలితం అత్యద్భుతం + విజ్ఞానదాయకం అయింది.

శ్రీ వీరేంద్రనాథ్ నిరంతరం ఇలాగే ఉత్తమరచనలు చేయాలని కోరుతూ అభినందిస్తున్నది జ్యోతి. పాఠకుల అభిరుచి మేరకు ఎప్పటిలాగే సత్సాహిత్యాన్ని అందించగలదని విశ్వసిస్తున్నది జ్యోతి.

(మినీకథ)

ముందుకు మూడడుగులు

శక సంవత్సరం 1900, ఆశ్వయుజ మాస పాడ్యమి ఉదయం 10ఘడియల 20 విఘడియలు,

అవంతీపుర చక్రవర్తి ఆస్థానం, ప్రదీప చక్రవర్తి సభ తీర్చాడు.

"ముఖ్య అమాత్యా మన ప్రజలను పట్టి పీడించుతున్న నిరుద్యోగ సమస్యను ఈనాటి సభలో పరిష్కరించవలెనని మా ఆన, వెంటనే పరిష్కారము కనుగొనుడు"

ముఖ్య అమాత్యుడు అవాక్కయ్యాడు ఎన్నో దశాబ్దాలుగా కొరకరాని కొయ్యలా ఉన్న ఈ జటిల సమస్యను ఈనాటి సభలో త్రుటి కాలంలో పరిష్కరించడం ఎలా ఆలోచనతో తల గోక్కున్నాడు ముఖ్య అమాత్యుడు.

"వెంటనే సమస్యను పరిష్కరించు మార్గము చెప్పవలె లేనిచో నీ తల తీయించి .."

ఠక్కున లేచాడు అమాత్యుడు తల ఎగిరిపోతుందనిపించగానే పరిష్కారం పరిగెత్తుకుంటూ వచ్చింది

"ఏమి ఈ సమస్యకు పరిష్కార మార్గమే లేదా" గర్జించాడు ప్రదీప చక్రవర్తి

"ఉన్నది ప్రభూ. మన ఆస్థానములో వయోవృద్ధులు చాలా మంది ఉన్నారు వారిచే త్వరగా పదవీ విరమణ చేయించిన కొందరు యువతీ యువకులకు ఉద్యోగముల నీయవచ్చును"

"భళా, భలే పరిష్కారము . "
ప్రదీప చక్రవర్తి మీసాలు దువ్వాడు

"అయిన పదవీ విరమణ వయసు నెంతవరకు తగ్గించెదము" అడిగాడు

"ప్రస్తుతము అరువది సంవత్సరము లున్నది దానిని యాభై అయిదు చేసిన నాలుగు వేల ఉద్యోగములు ఖాళీ యగును"

"మన సామ్రాజ్యములో నిరుద్యోగు లెందరు?"


"నాలుగు లక్షలు ప్రభూ"

"అయ్యారే! అంతమంది ఉన్నారా"

"ఉన్నారు ప్రభూ"

"పోనీ పదవీ విరమణ వయసును యాభైకి తగ్గించిన ఎన్ని ఉద్యోగ

వి. మోహన్ కుమార్


శ్రీలలితా మూవీస్
ఆలయశిఖరం
కలర్
కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:
నిర్మాత:
కోడి రామకృష్ణ
జి.జగదీష్‌చంద్రప్రసాద్ బి.ఎ.

ములు ఖాళీ యగును?"

"ఇరువదివేల ఉద్యోగములు ఖాళీ యగును"

"వహ్వా దీనిని నలభై కితగ్గించిన?"

"నలబదివేల అయిదు వందలు ఖాళీ యగును"

"కట కటా, దీనిని ముప్పదికి తగ్గించిన?"

"లక్ష ఇరవై వేల ఉద్యోగములు ఖాళీ యగును".

"భళారేభళా ...సమస్యకు పరిష్కారము దగ్గరగుచున్నది. పదవీ విరమణ వయసు ఇరవై కి తగ్గించిన? . ." చక్రవర్తి చంకలెగరేసాడు.

"మొత్తం అన్ని ఉద్యోగములు ఖాళీ యగును"

"అమాత్యా నాకు సంఖ్య లో చెప్పుము"

"రెండులక్షల ఇరవై వేలు ప్రభూ"

చక్రవర్తి భృకుటి ముడిపడింది

"అన్ని ఉద్యోగములు ఖాళీచేయించినను ఈ సమస్య పరిష్కారము కాదా" ఓ క్షణం ఆలోచిచాడు.

"సరె అమాత్యా ముందు చర్యగా పదవీ విరమణ వయసు ఇరవై కి తగ్గించుడు. రెండులక్షల అరవై వేల మందికి ముందు ఉపాధి కల్పించుడు. మిగిలిన వారి సంగతి తర్వాత చూచెదము ఇది నా శాసనము."

అమాత్యుడు తాళపత్రం మీద చక్రవర్తి ఆజ్ఞను రాసుకున్నాడు. అలా రాస్తూండగా చటుక్కున ఓ అనుమానం వచ్చింది.

"ప్రభూ మన రాజ్యంలో పదవి నధిష్టించటానికి కావలసిన కనీస వయసు ఇరవై ఒక్క సంవత్సరాలు ఈ శాసనము అమలు పరచిన ప్రభుత్వోద్యోగము లన్నియు ఖాళీ యగును. కాని మరి యువతీయువకులు పదవీ స్వీకారము కావించక మునుపే పదవీ విరమణ చేయవలసియుండును. కావున నిరుద్యోగులు. నిరుద్యోగుల్గానే ఉందురు".

"ఓహ్, జగజ్జననీ, ఏమి విపత్కర పరిస్థితి వచ్చినది. దీనికి పరిష్కారమే లేదా, ఆచార్యవర్యా శలవిండు" చక్రవర్తి

కులగురువు శుక్రాచార్యుల పైపు తిరిగారు

"పరిష్కారము ఉన్నది నాయనా కాని ఇది కాదు" అన్నారు ఆచార్యుల వారు

"అమాత్యులారా, సభికులారా వేగిరమే మరో పరిష్కారము కనుగొనుడు ఈ సభకు ఈ రోజుకు చాలించెదను" చక్రవర్తి సభలోంచి బయటకి వెళ్ళిపోయాడు ★

హ్యూమరాలజీ - 3



అని అన్నారెవరో. ఎవరా అని చాలాసేపు ఆలోచించాను గానీ ఎంత ఆలోచించినా గుర్తురాలేదు.

ఇంతకూ అసలీటాపిక్ ఎందుకొచ్చిందంటే నాకీ మధ్య మతిమరపు ఎక్కువయి పోతోందని మా భవానీశంకరం వార్నింగిచ్చాడీమధ్య

యెర్రంశెట్టి శాయి

ఏ విషయంలో వాడికా అభిప్రాయం ఏర్పడిందో గాని మొత్తానికి వాడు నా మతిమరుపుకి విక్టిమ్ అయి ఉంటాడని మాత్రం ఊహించాను. ఆరోజునుంచి ప్రతి విషయం చాలా జాగ్రత్తగా అబ్జర్వ్ చేయటం ప్రారంభించాను. ఈ అబ్జర్వేషన్‌లోనే మతి మరుపనేది ఒక్కో మనిషికి ఒక్కో సబ్జెక్ట్‌లోనే ఏర్పడుతుందని అనుమానం కలిగింది. అంటే ఫలానా మనిషి ఫలానా విషయంలో మహా మతిమరుపుగా ఉంటాడు సుమా అనే కామెంట్ చేయాలిగాని, "ఫలానావాడు వట్టి మతిమరుపు వెధవాయ్" అని ఎప్పుడూ జనరల్ స్టేట్‌మెంటియ్యగూడదు.

నేనిలాంటి నిర్ధారణకు రావడానికి పరిశోధించిన మా ఫ్రెండ్స్‌లో మొదటివాడు అప్పలాచారి.

పరిశోధన ఫేకప్ చేశాక ఆ మర్నాడే సికింద్రాబాద్ రైల్వేస్టేషనులో అప్పలాచారి కనిపించాడు. వాడు జనగామలో అసిస్టెంట్ స్టేషన్ మాస్టరుగా చేస్తున్నాడు. చాలారోజుల తర్వాత కలుసుకోవడంచేత ఇద్దరం హాస్యాలజీలో మునిగిపోయాం.

"ఉద్యోగం ఎలావుంది ?" అడిగాను మధ్యలో.

"మొన్న భలే తమాషా జరిగిందిలే" అన్నాడు వాడు ఉత్సాహంగా.

"ఏమిటది ?"

"నేను మామూలుగా నైట్ డ్యూటీలో మా స్టేషన్ బయట ప్లాట్‌ఫారం మీదున్న సిమెంట్ బెంచీమీద దుప్పటి ముసుగుపెట్టి నిద్రపోతున్నాను. రాత్రి రెండింటికి సేఫ్టీ ఆఫీసర్ జీప్‌లో ఇన్‌స్పెక్షన్‌కొచ్చి-స్టేషను వెతికి - చివరకు నన్ను నిద్రలేపాడు. ఆయనను చూడగానే నాకు పరిస్థితి అర్ధమయిపోయింది. వెంటనే ఓ ఉపాయం ఆలోచించాను.

"డ్యూటీ స్టేషన్ మాస్టర్ నువ్వేనా ?" అనడిగాడు కోపంగా ఆయన.

"స్టేషన్ మాస్టరా ?" అర్ధంకానట్లు అడిగాను.


"నువ్వుకాదా ?"

"అహ్హహ్హ-" అని నవ్వాను.

"ఏమిటలా నవ్వుతావ్"

"లేకపోతే ఏమిటయ్యా ! నేను పాసెంజర్ని. సికింద్రాబాద్ బండికోసం వెయిట్ చేస్తున్నాను." అనేసి మళ్ళీ ముసుగెట్టేశాను వాళ్ళు మళ్ళీ స్టేషన్‌లోకెళ్లారు. అదే ఛాన్సనుకుని ఛటుక్కున లేచి పక్క బట్టలన్నీ కింద పడేసి, తల దువ్వుకొని, ఇన్‌షర్ట్ సరిజేసుకుని, సిగరెట్ వెలిగించాను, అప్పుడు రెండు జేబుల్లో చేతులుంచుకుని "సరిగమలూ - పదనిసలూ" అని పాడుకుంటూ తిన్నగా ఆఫీసులోకొచ్చి వాళ్ళను చూసి ఆశ్చర్యపోయినట్లు ఓవరాక్షన్ చేసి "గుడ్‌నైట్‌సార్" అంటూ విష్ చేశాను, "ఇప్పుడే అలా సిగరెట్ వెలిగించుకుందామని ప్లాట్ ఫారం మీద కెళ్ళాన్సార్" అని చెప్పేసరికి నమ్మేశారు.

నేనూ అప్పలాచారీ ఇద్దరం చాలాసేపు నవ్వుకున్నాం ఆ సంఘటన తల్చుకుని. నెల రోజుల తర్వాత మళ్ళీ సికింద్రాబాదులోనే బస్‌స్టాప్‌లో కనిపించాడు. మళ్ళీ కుశల ప్రశ్నలయ్యాయ్!



"రేపు రెస్టు కదా-అందుకని వచ్చేశాను" అన్నాడు.

"అలాగా!" అన్నాను

"అది సరేగాని మొన్నామధ్య భలే తమాషా జరిగింది"-అన్నాడు ఉత్సాహంగా.

"ఏమిటది?" ఆశ్చర్యంగా అడిగాను.

"నేను నైట్ డ్యూటీలో స్టేషన్ ఆఫీసు బయట బెంచీ మీద పడుకుని ముసుగుపెట్టి నిద్రపోతూంటే రాత్రి రెండింటికి డి.యస్.వో. ఇన్‌స్పెక్షన్ కొచ్చాడు జీపులో ఎస్. ఎమ్ ఆఫీసులో నేను కనిపించక పోయేసరికి బయటికొచ్చి నన్నులేపాడు..." అదే కథ మళ్ళీ చెప్తున్నాడని అర్థమయి పోయింది నాకు. అయినా వాడు అంత ఉత్సాహంగా చెప్తోంటే అడ్డుపడడం బావుండదని ఓపిగ్గా అంతా విన్నాను.

ఆ తరువాత వారం రోజులకు కాచిగూడలో కనిపించాడు మళ్ళీ.

"సేఫ్టీ కాంప్ కొచ్చాన్లే' ఇంకో రెండు రోజులుంటాయి క్లాసులు..." అన్నాడు తనక్కడ ఎలా కనిపించిందీ చెప్తూ.

"అన్నట్టు మొన్న భలే తమాషా జరిగిందిలే డ్యూటీలో" - అన్నాడు మళ్ళీ. నాకు కొంచెం భయంవేసింది మళ్ళీ అదే కథ చెప్తాడేమోనని.

"ఏమిటది? ' అని అడిగాను అనుమానంగా. ఒకవేళ ఇప్పుడు చెప్పబోయేది మరో కొత్త సంఘటనేమో అన్న ఆశ అలా అడిగించింది నన్ను.

"నేను ఒకరోజు నైట్ షిఫ్ట్‌లో ఉండగా మా స్టేషన్ ఆఫీస్ బయట బెంచీమీద ముసుగుపెట్టి నిద్రపోతున్నాను. సడెన్‌గా రాత్రి రెండింటికి జీప్‌లో డి.యస్.వో. నైట్ ఇన్‌స్పెక్షన్‌కొచ్చి ఆఫీసులో ఎవరూ లేకపోయేసరికి అనుమానంవచ్చి నన్ను నిద్రలేపాడు "

ఆతరువాత వినడానికి మనస్కరించలేదు నాకు. ఎంత రసవత్తరమయిన కథనైనా చదివినకొద్దీ నీరసం పెరిగిపోతుంది కదా! అంచేత వెంటనే వాడి వాక్ ప్రవాహానికి అడ్డువడిపోయాను.

"ఇదా! ఇది మొన్న కనబడినప్పుడు చెప్పావ్ కదురా" అన్నాను. వాడు ఆశ్చర్యపోయాడు.

"చెప్పానా?" అన్నాడు నమ్మలేక పోతున్నట్లు.

"అవును!"

"ఎప్పుడు?"

"నాకున్న క్రితం రెస్ట్‌లో వచ్చినప్పుడు- అప్పుడు చెప్పావ్"


"ఓహో-చెప్పేశానన్నమాట!

"అవును!"

"భలే తమాషాగా జరిగింది కదూ?"

"చాలా ప్రెజెన్స్ ఆఫ్ మైండ్ ఉపయోగించేవ్!" అన్నాను మెచ్చుకుంటూ. ఇద్దరం టూరిస్ట్ హోటల్లో 'టీ' తాగాం. వాడు చాలా సేపు రైల్వే యూనియన్ల గురించి మాట్లాడాడు.

మా యూనియన్‌లు భలే తమాషా యూనియన్‌లురా! రైల్వే కార్మికులందరూ జీతాలు పెరగాలని సమ్మె జేస్తూంటే యూనియన్‌లు అక్కర్లేదని సమ్మెను చెడగొట్టేశాయ్- నేను ఆశ్చర్యపోయాను.



అదేమిటి? అసలు జీతాల పెరుగుదల కోసం యూనియన్‌లే సమ్మె చేయించాలి కదా? అడిగాను.

'అదేమరి రైల్వేలో ఫార్స్' ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి వింత ఉంటుందేమో చూడు.'

'ఒకవేళ ఇప్పటికే జీతాలు చాలా ఎక్కువున్నాయని మీ యూనియన్‌లు అలా చేశాయేమో?'

వాడు పగలబడి నవ్వాడు.

"జీతాలు ఎక్కువా? నీకు తెలీదేమో మా గుమాస్తా బేసిక్ ఎంతో తెలుసా? రెండు వందల అరవై - మరి స్టేట్ గవర్నమెంట్‌లో ప్యూన్ బేసిక్ రెండు వందలతొంభై -"


ఇద్దరం చాలా రోజుల్తరువాత మనసారా నవ్వుకున్నాం.

"అది సరేగాని మొన్న భలే ఫార్స్ జరిగింది తెలుసా?" అనడిగాడు వాడు. నాకు భయం ముంచుకొచ్చింది.

"ఏమిటది?" రిస్క్ తీసుకునే అడిగాను. ఎందుకంటే ఆ పాత కధ నాకు అంతకుముందే చెప్పబోవటం-నేను తెలుసునని వారించటం వాడప్పుడే ఎలా మర్చిపోతాడా అని ఓమూల మిణుకు మిణుకుమనే ఆశ.

"ఓరోజు నేను నైట్ డ్యూటీలో ఉండగా ఏమయిందంటే - బయట ఉన్న సిమెంట్ బెంచీ మీద..."

"ఇది చెప్పావ్ కదురా!" అన్నాను హడావుడిగా అడ్డుపడి.



చెప్పానా! ఆశ్చర్యంగా అడిగాడు.

అవున్రా'

ఎప్పుడు?

క్రిందటి వారం సువ్ రెస్ట్‌లో వచ్చినప్పుడు

ఏదీ-మా డి.వో.యస్ నైట్ ఇన్‌స్పెక్షన్‌కి రావడం - నేను పాసింజెర్ లాగా నటించడం-'

అవున్రా - ఇదే చెప్పావ్' మీడి.యస్.వో నీ మాటలు నమ్మి వెళ్ళిపోవడం-అంతా చెప్పావ్.

అప్పటికిగానీ వాడికి సంతృప్తి కలుగలేదు. వాడు వెళ్ళిపోయాకగానీ నాకు గుర్తు రాలేదు. అది వాడి తాలూకు మతిమరుపు సబ్జెక్ట్ అన్నమాట. మిగతా విషయాలేమీ మర్చిపోవడం లేదువాడు. మిగతా విషయాలేమీ చెప్పినవే చెప్పడం జరగటంలేదు. కేవలం వాడి డ్యూటీలకు సంబంధించిన సంఘటనలే - చెప్పిందే చెప్పడం జరుగుతోంది.

ఆ తరువాత చాలాసార్లు కనిపించాడు అప్పలాచారి. కనిపించినప్పుడల్లా ఆ సంఘటనే చెప్పడానికి ప్రయత్నించడం, నేను కెవ్వన కేకవేసి వాడికి అడ్డుపడడం జరుగుతూనేవుంది. ఆతరువాత నేను స్టడీ చేసిన మరో కేస్ మా శాయిరామ్.

అతనికి లక్ష వ్యవహారాలు. రైల్వేలో టి.టి.ఇ. ఉద్యోగం అవడంచేత రిజర్వేషన్‌ల కోసం అనుక్షణం ఇంటిచుట్టూతిరిగే బంధుమిత్రులూ, అతను స్టేజి ఆర్టిస్ట్ అవడంచేత తరచుగా కలుసుకోడానికొచ్చే నటీనటులు డైరక్టర్లు, సమాజాలు, డ్రామాల రిహార్సల్స్, రేడియో ప్రోగ్రాములు, ఇన్ని వ్యవహారాల్లో ఇరుక్కోవడంచేత, ఓ కొత్తరకం మతిమరుపు వచ్చేసింది. ఓరోజు ఏదోపని మీద అతనింటికి వెళ్ళాను.

అబ్బబ్బబ్బ! నీకోసంవారం రోజుల్నించి ట్రై చేస్తున్నాను అన్నాడతను.

ఏమిటి సంగతి?

రేడియోలో మాకల్చరల్ అసోసియేషన్ నాటిక రికార్డింగ్ ఉంది ఇవాళ! దాని కోసం అర్జంటుగా పావుగంట స్క్రిప్ట్ కావాలి.

రికార్డింగ్ ఇవాళా? ఆశ్చర్యంగా అడిగాను.

అవును!

ఇవాళెలా కుదుర్తుంది? స్క్రిప్టు ఎప్పుడు రాస్తాం-ప్రాక్టీస్ ఎప్పుడు చేస్తాం-

"ఏదోకటి - ఇప్పుడే లాగించెయ్ బాబ్బాబు-"

"మరి నేను నాలుగురోజుల క్రితం కనిపించినప్పుడయినా చెప్పలేదేం ఈ విషయం?"

"నాలుగు రోజుల క్రితం కనిపించావా నువ్వు?" ఆశ్చర్యంగా అడిగాడు.

"అవును! సంగీత్ థియేటర్ దగ్గర కనిపించలేదూ?"

"సంగీత్ థియేటర్ దగ్గరా? నేనక్కడికెళ్ళిన గుర్తులేదే?" గుర్తు తెచ్చుకోడానికి



ప్రయత్నిస్తూ అన్నాడు.

పావుగంట టైమ్ గడిచిపోయిందిగానీ గుర్తుకురాలేదు.

సరే ఆ సంగతి వదిలేయ్. ఇప్పుడేం చేయమంటావ్?

రేపొద్దున్నకల్లా స్క్రిప్ట్ రాసివ్వాలి. నేను రేడియో స్టేషన్‌కి ఫోన్‌చేసి మన ప్రోగ్రామ్ రికార్డింగ్ ఎల్లుండి పెట్టమని రిక్వెస్టు చేస్తాను—

'సరే' ఒప్పుకున్నాను. ఆ రాత్రి చాలా సేపు తంటాలుపడి స్క్రిప్టురాసి మర్నాడు-ఉదయం తీసుకెళ్ళి సాయిరామ్ కిచ్చాను.

ఏమిటిది? అడిగాడు స్క్రిప్టు తీసుకుని

'నాటిక'

'నాటికా?'

అవును!

'ఎందుకిది?'

నాకు అర్థమయిపోయింది-ముందురోజు చెప్పినదంతా మర్చిపోయాడని.

'అదేనయ్యా! రేడియో రికార్డింగ్‌కి కావా లన్నావ్ కదా?'

'మైగాడ్!' అంటూ అదిరిపడి లేచి నుంచున్నాడు.

'ఏమయింది?' ఆశ్చర్యంగా అడిగాను-

'రికార్డింగ్ రేపటికి పోస్టుపోన్ చేయమని రేడియో స్టేషన్‌కి ఫోన్‌చేయడం మర్చిపోయాను నిన్న!'

నేను అదిరిపడ్డాను.

అయితే నిన్నవాళ్ళు ఎదుర్చూసి ఉంటారు పాపం-



అవును ఓ పని చేద్దాం! సాయంత్రం నాలుగుసార్లు రిహార్సల్స్ వేసుకుని రేపు ఉదయం రేడియో స్టేషన్‌కి డైరెక్ట్‌గా వెళ్ళి రెక్వెస్టుచేస్తే రికార్డ్ చేసేస్తారు- అన్నాడు.

"అయిడియా బాగానేఉంది" అన్నాను.

"బాబ్బాబు-ఏమీ అనుకోకుండా సాయంత్రం బోయిగూడా ఇనిస్టిట్యూట్ కొచ్చేయ్. నువ్వో ఓకారెక్టర్ వేద్దుగానీ-ఇప్పటికిప్పుడు ఆరుగురు ఆర్టిస్టులను వెతికి పట్టుకోవాలంటే కష్టం! మిగతా వాళ్ళను ఎలాగోలా ఆటోలో తిరిగి లాక్కొస్తాను-" అన్నాడు.

సరేనని నేను సాయంత్రం అయిదింటికల్లా బోయిగూడా ఇన్‌స్టిట్యూట్ దగ్గరకు చేరుకున్నాను.

అక్కడ రెడ్డి దిగాలుపడి కూర్చుని కనిపించాడు

"రిహార్సల్స్‌కేనా?" అడిగాను.

"అవును గురూ! మధ్యాహ్నం రెండింటికి రిహార్సల్స్ అని చెప్పాడు - అప్పటినుంచీ కూర్చున్నాను-"

"నాకు అయిందింటికని చెప్పాడే!" అన్నాను నేను.

ఇద్దరం కలిసి ఆరున్నరవరకూ చూసి నడుచుకుంటూ శాయిరామ్ ఇంటికి చేరుకున్నాం! ఇంట్లోలేడతను. ఎక్కడికో పొద్దునగా వెళ్ళాడట! ఆ తరువాత ఎవరికీ కనిపించలేదు. మేము చాలాసేపు అక్కడే తచ్చట్లాడి ఎనిమిది గంటలకు ఇళ్ళకు బయలుదేరాం!

దార్లో స్వామి, కుమార్ ఎదురయ్యారు.

'రిహార్సల్స్‌కు రాలేదేమిటి?' అడిగారు వాళ్ళు.

'రిహార్సల్‌కు రాకపోవడమా?' ఆశ్చర్యంగా అడిగాడు రెడ్డి.

'అవును మీరులేరు-శాయిరామ్ లేడు-'

'అదేమిటి? మేమిప్పటి వరకూ ఇన్‌స్టిట్యూట్‌లోనే ఎదుర్చూసి ఇంతకు ముందే తిరిగి వచ్చాం—' అన్నాను.

'ఇన్‌స్టిట్యూట్ కెందుకెళ్ళారు? రిహార్సల్ ఎకౌంట్స్ ఆఫీస్ కాంటీన్‌లో గదా?' అడిగారు వాళ్ళు.

'అంటే-మీతో రిహార్సల్స్ ఎకౌంట్స్ ఆఫీస్ కాంటీన్‌లో అని చెప్పావా?'

'అవును! మీ కలా చెప్పలేదా?'

'లేదే-'

అందరం పావుగంటసేపు నిశ్శబ్దంగా నిలబడి ఎవరిళ్ళకు వాళ్ళు చేరుకున్నాం. మర్నాడు అందరం కలిసి శాయిరామ్ ఇంటికెళ్ళాం!

'ఇవాళేదో పెద్ద విశేషం ఉన్నట్లుంది- అందరూ కలిసివచ్చారు!' అన్నాడు శాయిరామ్ నవ్వుతూ!

'నిన్న రిహార్సల్ సంగతేమిటి?' అడిగాను చాలా శాంతంగా.

'రిహార్సలా? ఏ రిహార్సలు?' తనూ అంతకంటె శాంతంగా అడిగాడు.

'నిన్న మా ఇద్దరినీ ఇనిస్టిట్యూట్‌కి, వాళ్ళిద్దరినీ ఎకౌంట్స్ ఆఫీస్ క్యాంటీన్‌కీ రమ్మన్నావ్ కదా-ఆ రిహార్సలు.'

ఆదెదెదెదెదె అంటూ నాలిక్కొరుచుకున్నాడతను.

ఆ ఎక్స్‌ప్రెషన్‌కి అర్థం ఏమిటి?

'ఆ సంగతే మర్చిపోయాను-అయామ్ సారీ!'

'మరి నిన్న సాయంత్రం ఎక్కడికెళ్ళావ్?'

వేరే అసోసియేషన్‌వాళ్ళు ఓనాటకంలో చిన్న కారెక్టర్ వేయమని బ్రతిమాలి తీసుకెళ్ళారు.

'మరి రేడియో నాటిక సంగతేమిటి?'

'దానిదేముంది? అందరం ఇప్పుడే రేడియో స్టేషన్‌కెళ్ళి రెక్వెస్టుచేస్తే రికార్డింగ్ జరిగిపోతుంది అంతగాకావాలంటే అక్కడే ఓ రిహార్సల్ వేసుకోవచ్చు.'

అందరం రేడియో స్టేషన్ చేరుకున్నాం

ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ దగ్గర కెళ్ళి సారీ చెప్పి జరిగినదంతా వివరించాడు శాయిరామ్

అంతా విని ఆయన కంట్రాక్ట్ ఓసారి చూపించండి! అన్నాడు

కంట్రాక్ట్ తీసిచూపించాడు శాయిరామ్.

ఇది కిందటి నెల తాలూకూ కంట్రాక్ట్ నాయినా! మీరు అంతులేకపోవడం వల్ల ఇంకెవరిదో ప్రోగ్రాం చేసేశాము.

శాయిరామ్ ఆత్రుతగా కంట్రాక్ట్ లొక్కొని చూశాడు నిజమే! రికార్డింగ్, బ్రాడ్‌కాస్టింగ్ రెండు తారీఖులూ క్రిందటి నెలవే!

అందరం మరోసారి సారీచెప్పి ఇంటికి తిరిగివచ్చాం.


ఇంటిదగ్గర శాయిరామ్‌వాళ్ళ తమ్ముడు ఆత్రుతగా ఎదుర్చూస్తున్నాడు

'అదేమిటన్నయ్యా - ఇంత లేటుగా వచ్చావ్ మద్రాస్ ఎక్స్‌ప్రెస్ డ్యూటి కదానీది-

శాయిరామ్ అదిరిపడి టైమ్ చూసుకున్నాడు

'కొంప మునిగింది ఆసంగతే మర్చిపోయాను బండి ఎప్పుడో వెళ్ళిపోయుంటుంది ఇప్పుడెలా? అంటూ కుర్చీలో కూలబడ్డాడు'

"ఇంకేముంది త్వరగా రైల్వే హాస్పిటల్‌కు వెళ్ళి సిక్‌చేసేయ్?" సలహా ఇచ్చాడు సుబ్బారెడ్డి. అప్పటికప్పుడు హాస్పిటల్‌కు



బయల్దేరి వెళ్ళాడు శాయిరామ్ మరో రెండు రోజుల తర్వాత కనిపించినప్పుడు ఎవరితోనో మళ్ళీ ఏదో నాటిక గురించి మాట్లాడుతున్నాడు. 'లేదు గురూ' నన్ను నువ్వు రిహార్సల్‌కి ఆరింటికి రమ్మన్నావ్! లేపోతే ఎనిమిదింటికెందుకొస్తాను? అంటున్నాడతను

"కాదయ్యా బాబూ! నేను ఆరింటికే రమ్మన్నాను-నీమూలాన రిహార్సల్ కాన్సిలయి పోయింది .." అంటున్నాడు శాయిరామ్.

ఆ తరువాత నేను స్టడీచేసిన కేసు ఓ రచయిత ఫ్రెండ్‌ది ఆయనకు సర్వస్వం తారీఖులతో సహా గుర్తుంటాయిగాని, కథా రచయితగా అభిమానులు, నాటక రచయితగా సమాజాలసభ్యులు, ఎక్కువసంఖ్యలో ఉండడం మూలాన తక్కువ పరిచయంఉన్న వాళ్ళను ఇట్టే మరచిపోతుంటాడు.

ఒసారి నేనూ ఆరచయిత వెళ్తోంటే ఓ పెద్దమనిషి స్కూటర్‌మీద ఎదురయి హలో అంటూ పలకరించి స్కూటర్ ఆపాడు.

హలో-హలో అన్నాడు రచయిత.

అతను స్కూటర్ రోడ్డు పక్కకులాగి స్టాండ్ వేస్తోంటే ఇతనెవరో ఎంత తన్నుకున్నా గుర్తుకురావటంలేదే? అన్నాడు నాతో.

దాన్దేముంది? అతనినే అడిగిస్తే సరి-

అబ్బే హర్టవోతాడు. అలా బాగుండదు!

'మరేం చేస్తావ్?'

"మాటల్లో పెట్టేసి వివరాలు లాగేస్తే దొరికిపోతాడులే-" అన్నాడు ధైర్యంగా.

'బాగున్నారా?' అన్నాడతను దగ్గరకొచ్చి.

ఓ! ఆల్ ఓకే! అన్నాడు మావాడు.

ఇంకా అదే ఆఫీసులోనే ఉన్నారా? అడిగాడతను.

అవునండీ! అక్కడే! అక్కడే!

మనం కలిసి చాలాకాలంఅయిపోయింది-నవ్వుతూ అన్నాడతను.

అవును! చాలా రోజులయింది! నిజమే! మీరు అదే ఆఫీసా, లేక మరెక్కడికయినా మారారా? అడిగాడు ఆచూకి ప్రారంభిస్తూ.

మా ఆఫీసు ఒక్కటే కదండీ సిటీలో- ఇంకెక్కడికి మార్తాము?

హ్హ హ్హ హ్హ! అవునవును నిజమే నను కోండి-ఒకోసారి ప్రమోషనుఅవీరావచ్చుకదా

మీకా భయమేమీ అక్కర్లేదు. నేనీపోస్టు లోనే రిటైరయిపోతాను!

మీకధలు పత్రికల్లో కనిపించినప్పుడల్లా - నేనూ మామిసెస్ - మిమ్మల్ని గుర్తుచేసు కుంటూంటాం! అన్నాడతను.

'ఓ! అలాగా - అహహ -'

ఇంకోసారి మా ఇంటికి డిన్నర్ కి తీసుకు రమ్మని మా తమ్ముడు కూడా గొడవ చేస్తున్నాడు.

ఓ - తప్పకుండా వస్తాను - తప్పకుండా వద్దాం!

మా ఇల్లు మీకు గుర్తుండే ఉంటుంది. రెండుమూడుసార్లు వచ్చారు కదా!

ఆఆ! బాగా గుర్తుంది అప్పటికే మా వాడి మాటలు తడబడుతున్నాయి.

అదీగాకుండా ఇంటిముందు మీ నేమ్ ప్లేట్ ఎలాగూఉంటుందికదా? ఆఖరుసారి అతని పేరు తెలుసుకోవడంకోసం ఓప్రశ్న వదిలాడు.

భలేవారే! కొట్టొచ్చినట్లు కనబడు తూంటుంది

మీ అసలు పేరు-అంటే పూర్తి ఇంటి పేరుతో ఉంటుందా - లేక షార్ట్ ఫారమ్ ఉంటుందా?

పూర్తిపేరే ఉంటుందిలెండి! ఒక్క నిమి షం! అంటూ పక్కనేఉన్న దుకాణంలో అగ్గిపెట్టెకొని సిగిరెట్ వెలిగించు కోసాగాడు.

ఏం గురూ! ఇతనెవరో ఎంత ప్రయ త్నించినా తెలియటంలేదే! అన్నాడుమావాడు.

ఇంక అడిగెయ్యటమే మంచిది- సలహా ఇచ్చాన్నేను.

ఇంతసేపు మాట్లాడాక ఇప్పుడా అడగడం ఇంకేమయినా ఉందా? కోపద్దాడు వాడు. అతను మళ్ళీదగ్గరకొచ్చాడు.

అయితే ఓపనిచేయండి గురూజీ! ఎల్లుండిం ఆదివారం మాఇంటికిభోజనానికివచ్చేయండి.

ఆ! ఎల్లుండా? గతుక్కుమన్నాడు మా వాడు.

అవును-ఏం?

ఆ! మరేంలేదు. కానీ ఎల్లుండి కొంచెం పనుంది.

అలాగా! అయితే సరే మీ ఇష్టం! మీ కెప్పుడు వీలుంటే అప్పుడు.

ఓ.యస్! నేనే మీకు ఫోన్‌చేసి చెప్ తానులెండి-మీ ఫోన్ నెంబరేమిటి?

అతను ఫోన్ నంబర్ ఓ కాగితం మీద రాసి ఇచ్చాడు.

ఈ నెంబర్‌కి ఫోన్‌చేసి నా పేరు చెప్తే పిలుస్తారు! నో ప్రాబ్లమ్ - మరి నేను వెళ్ళిరానా?

ఆ! అలాగే థేంక్యూ.

అతను వెళ్ళిపోయాక మా రచయిత వెధవనవ్వు నవ్వాడు.

దెబ్బతినేశాను గురూ! ఫోన్ నంబర్ అడిగినప్పుడయినా పేరు కూడా రాస్తాడను కున్నాను.



ఇలాంటి సంఘటనలు మా రచయితతో పాటు చాలా అనుభవంలోకొచ్చాయి నాకు. ఇక మిగిలింది రెడ్డి.

రంగారెడ్డి ఫార్మాసిస్టు. డిస్పెన్సరీలో మందులూ వగైరా ఖచ్చితంగా గుర్తెట్టుకునే ఇస్తాడు అందరికీ! అందులో ఏ ఢోకాలేదు అక్కడే మతిమరుపులేదు. ఎటోచ్చిఆయన మతిమరుపేమిటంటే ఎవరిదగ్గరయినా తీసు కొన్న వస్తువుగురించి మర్చిపోవడం!

ఓ పేషెంటు దగ్గర తీసుకొన్న బాల్ పెన్ను మరో పేషెంటుకి బలవంతంగా ఇచ్చిపంపించేసిన సంఘటనలు కోకొల్లలు. తనెప్పుడయినా పెన్‌గానీ, బాల్‌పెన్‌గానీ కొంటే - కేవలం కొద్దిగంటలు మాత్రమే అతని దగ్గరుంటాయ్! తరువాత ఇక వెతక డమే పని! ఒకోసారి అతని దగ్గర పది పదిహేను బాల్‌పెన్నులు చేరిపోతాయ్. ఏది ఎవరి దగ్గర తీసుకొన్నాడో గుర్తుండదు. ఏది ఎవరికి రిటర్న్‌చేయాలో తెలీదు.

ఓసారి నాకో ఖరీదయిన బాల్‌పెన్ను తెచ్చి ఇచ్చాడు.

చాలా బాగుంది! అన్నానేను - నాకు చూపించడానికి తెచ్చాడనుకొని.

అవునుఎక్కడ కొన్నావ్? అనడిగాడు.

నేను కొనడమేమిటి? అన్నాను ఆశ్చ ర్యంగా.

నువ్వు కొనలేదాఇది? ఇంకాఆశ్చర్యంగా అడిగాడు.

అబ్బే ఇదసలు నాదికాదు-

నీదికాదా?

నేను నీకెప్పుడూబాల్‌పెన్నే ఇవ్వలేదు.

అదేమిటి నిన్న ఉదయం మీఇంటికొచ్చి నప్పుడు రాసుకోవడానికని ఇచ్చావ్ కదా? అడిగాడు అయోమయంగా.

నేనివ్వలేదు గురూ! నేనుకొత్తగా రికార్డ్ చేసిన పాటల కేసెట్ అడిగి తీసు కెళ్ళారు. అంతే! ఇంకేం తీసుకోలేదు-

ఏమిటి? పాటల కేసెట్ మీది తీసు కెళ్ళానా?ఇంకాఆశ్చర్యపోతూ అడిగాడతను

నిన్న తీసుకెళ్ళావ్ అప్పుడే మర్చి పోయావేమిటి?

కాసెట్ నేను యోగిబాబు నడిగి తీసు కెళ్ళాను కదా!

కాదు గురూ! నా దగ్గరే తీసుకెళ్ళావ్!

మరి నేనివాళ ప్రొద్దున అది యోగిబాబు ఇస్తే అబ్బ ఎన్నాళ్ళకు తిరిగి తెచ్చావురా అని తీసుకున్నాడే?

అయ్యో కొంపముంచావ్ గురూ! అది నాది! పద-వెళ్ళి యోగిబాబుని కనుక్కుందాం! లేకపోతే గోవిందా అయిపోతుంది.

ఇద్దరం యోగిబాబు ఇంటికెళ్ళాం.

ఒరేయ్-ఇవాళ నీకిచ్చిన కాసెట్ తాయి దంట్రా! నీదికాదు. అన్నాడు రెడ్డి.

నాకు కాసెట్ ఇచ్చావా? ఆశ్చర్యంగా అడిగాడు యోగిబాబు.

అదేమిట్రా ప్రొద్దున వచ్చినప్పుడు నీకు కాసెట్ ఇవ్వలేదూ! అబ్బ ఎన్ని రోజులకు తిరిగిచ్చావ్‌రా అని తీసుకున్నావ్! రెట్టిస్తూ అడిగాడు రెడ్డి.

నీ తలకాయ్!

అంటే?

పొద్దున్న ఇక్కడకొచ్చినప్పుడు నువ్ నాకిచ్చింది గొడుగు.

గొడుగా!

అవును!

గొడుగేమిటి?

అదే నాకూ అర్థం కాలేదు! ఒకవేళ నా గొడుగు ఎప్పుడయినా పట్టుకెళ్ళి ఇన్ని రోజులకు తెచ్చి ఇచ్చావేమోనని తీసుకున్నాను. తీరా నువ్వు వెళ్ళాకచూస్తే మా గొడుగు మా ఇంట్లోనేఉంది. దీని మీద ఇంకెవరిదో ఇనీషియల్స్ ఉన్నాయ్ చూడు. అంటూ గొడుగు తెచ్చి రెడ్డి కిచ్చాడతను. అందరం కలిసి ఆ అక్షరాలు చదివాం.

పి.యన్.యల్. అని ఉంది.

అంటే ఎవరయి ఉంటారు? అన్నాడు రెడ్డి ఆలోచనలోపడుతూ.

నా కాసెట్ ఏమయినట్లు? అన్నాన్నేను భయంగా.

క్రికెట్ స్కోర్‌విని ఇస్తానన్నావ్ కదా నా ట్రాన్సిస్టరేమయింది? అనడిగాడు యోగిబాబు.

నీ దగ్గర ట్రాన్సిస్టర్ తీసుకున్నానా? ఆశ్చర్యంగా అన్నాడు రెడ్డి.

నిన్న మధ్యాహ్నం తీసుకున్నావ్‌కదరా?

అవును! మళ్ళీ సాయంత్రం తిరిగి ఇచ్చేశాగా?

నాకెక్కడిచ్చావ్‌రా? అదిరిపడుతూ అన్నాడు యోగిబాబు.

రెడ్డి కాసేపు ఆలోచించి ఇదిలా తేలదు గానీ-పదండి హాస్పిటల్‌కెళ్దాం అన్నాడు. అందరంకలసి డిస్పెన్సరీకెళ్ళాం.

అప్పటికే ఇద్దరు నర్సులు రెడ్డికోసం ఎదురుచూస్తున్నారక్కడ.

నా గొడుగుకోసంవచ్చాను అంది ఒకామె

చంపావ్ తల్లీ! ఈ గొడుగు నీదా- ఇదిగో తీసుకో అంటూ తన చేతిలోని గొడుగు ఆమెకిచ్చాడతను.

ఆమె కెవ్వున అరచింది.

ఈ గొడుగు నాదికాదు.

అందరం మళ్ళీ ఆశ్చర్యపోయాం.

మీదికాదా?

కాదండీ! నా ఇనీషియల్స్ ఎమ్.ఎస్.డి. అని ఉండాలి.

మరి పి.యన్.ఎల్. అంటే ఎవరు?

అడిగాడు రెడ్డి అయోమయంగా.

ఏమో! నాకు తెలీదు.

చూడమ్మా! ఓ సహాయం చేస్తావా?

నవ్వుతడిగాడు రెడ్డి ప్రాధేయపడుతూ.

ఏం చేయమంటారు?

ప్రస్తుతానికి ఈ గొడుగు తీసుకెళ్ళిపోండి ఎప్పటికయినా అడ్రస్ దొరుకుతే మీ గొడుగు మీకు అప్పజెపుతాను.

సరే-అయిష్టంగా తీసుకుని వెళ్ళిపోయిందామె.

మరి నా పెన్ సంగతేమిటి? అంది రెండోనర్స్.

మీ పెన్నేమిటి? మళ్ళీ ఆశ్చర్యంగా అడిగాడు రెడ్డి.

"అదేనండి! నాది నూట అరవై రూపాయల పెన్ను! ఇప్పుడే రాసిస్తానని విన తీసుకుని సాయింత్రం ఈ డొక్కు పెన్ను ఇప్పించారు-"

"ఆ! ఇది మీది కాదా?"

కాదు!

ఈ పరిస్థితిలో మా మధ్యలో ఓ లావుపాటాయనవచ్చి రెడ్డిగారికి ఓకాసెట్ ఇచ్చాడు.

ఇదినాది కాదండీ గురూజీ! ఇంకెవరిదో!

నేను ఆత్రుతగా ఆ కాసెట్ తీసుకుని చూశాను.

అది నీదే గురూ! సందేహం అక్కర్లేదు! తీసుకెళ్ళు! అన్నాడు రెడ్డి నాతో.



కంపెనీ పేరు కరెక్టేగాని ఇంత మాసిపోయినట్లుందేమిటి? అడిగాను అనుమానంగా.

ఆ-మరేంలేదు. ఇక్కడ దస్తు అదీ పడి అలా అయిందిలే!


ఎందుకయినా మంచిదని ఇంటి కెళ్ళగానే కాసెట్ టేప్ రికార్డర్‌లో ఉంచి ప్లే చేశాను.

అంతకుముందెప్పుడూ వినని శబ్దాలు వినిపించడం ప్రారంభించే సరికి మతిపోయింది.

కనుక ఈ స్టడీవల్ల నేను తేల్చుకున్న దేమిటంటే మనిషికొకే ఒక్క విషయంలో మతిమరుపుండు మహిలో సుమతి అన్న నగ్న సత్యం.

★

ఆ అనుభవం కావాలి!



వి. మోహన్ కుమార్

జరిగిన కథ

స్వప్న త్వరగా పెళ్ళి చేసుకుంటే బాగుంటుందని కోరుకుంటాడు ఆనంద రావు. ఆ విషయంలో సహాయంచెయ్యమని స్నేహితుడు పరబ్రహ్మాన్ని అడుగుతాడు స్నేహితురాలు మాలతిని చూడ్డానికి వెళ్ళిన స్వప్నకి వింత పరిస్థితుల్లో ప్రశాంత్‌ని ఆకర్షిస్తుంది. స్వప్నని ఆకర్షించడాని ప్రయత్నించి విఫల మౌతాడు ప్రశాంత్. స్వప్న మనసు తెలుసుకుంటాడు పరబ్రహ్మం.

— ఇక జరిగే కథ —

బ్రేక్‌ఫాస్ట్‌చేసి ఆనందరావుతోపాటు బయల్దేరాడు పరబ్రహ్మం.

"స్వప్నతో మాట్లాడాను" అన్నాడు దార్లో.

దాని గురించి తనే మాట్లాడదామనుకున్నాడు ఆనందరావు.

"ఏమటోంది."

"స్వప్న మనసు ఈ సంచీలో ఉంది" హాండ్‌బాగ్ చూపించాడు. స్వప్న పూర్తి చేసి ఇచ్చిన ప్రశ్నావళి దాంట్లోఉంది

"జోక్ చెయ్యకు. స్వప్న మనసులో ఎవరేనా ఉన్నారా"

"ఇంతవరకు లేరు."

"అయితే నువ్వుకూడా కాస్త ఈ సంగతిచూడు. స్వప్నకుతగ్గ కుర్రాడెవరైనా కనిపిస్తే నాకు చెప్పు"

"నీకా? నీకు చెప్తే ఏం ప్రయోజనం. ప్రేమించేది నువ్వా?"

ఆనందరావు పరబ్రహ్మంవైపు కోపంగా చూసాడు.

'సారీ బ్రదర్. నువ్వు, నేను కనవడ్డవాణ్ణిల్లా చూడక్కరలేదు. మన యువతీ యువకులకు ఇలాంటి సమస్య ఉందని తెలిసే నేను ఒక శాస్త్రీయమైన పద్ధతి కనిపెట్టాను "స్వప్నకి తగ్గ వ్యక్తి ఎవరు?" అన్న మనందరి ప్రశ్నలకి సమాధానం నా దగ్గర కంప్యూటర్‌లో ఉంది. దాన్నడిగి చెపుతాను.'

'నేను నిన్నడిగింది నీ చచ్చు జోక్‌లు వినడానికికాదు. స్నేహితుడివి కదా సలహా చెపుతావని ఆశపడి అడిగాను.'

థాంక్స్. నేను జోక్ చెయ్యటంలేదు. సైన్స్ అందరికీ మొదట్లో విడ్డూరంగా జోక్‌గా కనిపిస్తుంది. ఈ రోజుల్లో పరీక్షకు రిజల్ట్సు చెప్పడానికి, కంపెనీలలో బ్యాంక్‌ల్లో

ఉద్యోగాలకి, ఆ అభ్యర్థుల్ని సెలక్టుచెయ్యడానికి కంప్యూటర్ నే వాడుతున్నారు.అలాగే నేను దీనికి వాడుతున్నాను. కొన్ని వేలమంది యువతీయువకుల ఒడ్డు, పొడుగు, రంగు, శరీర దార్ఢ్యం, ఆరోగ్యం, విద్య, ఉద్యోగం, ఐశ్వర్యం, సంపాదన, అభిరుచులు, హాబీలు, ఇష్టాయిష్టాలు, జాతకాలతో సహా అన్ని వివరాలు నా కంప్యూటర్ మెమొరీలో ఉన్నాయి. ఒక అమ్మాయికిగాని అబ్బాయికిగాని తగిన వరుణ్ణి సెలక్టు చెయ్యడానికి కావలసిన ప్రోగ్రాం నాదగ్గరుంది. స్వప్నకి తగ్గవాళ్ళ వివరాలు క్షణంలో ఇస్తుంది వాళ్ళల్లోంచి నీకు నచ్చిన వ్యక్తి నువ్వు సెలక్టు చేసుకోవచ్చు. అన్ని వేలమందిని చూడ్డానికి నీకు టైం సరిపోదు, ఒకవేళ చూసినా ఎవర్ని సెలక్టు చెయ్యాలో తెలియక పిచ్చెక్కిపోతుంది. కాని కంప్యూటర్ కి ఆ బాధలేదు. దీని మూలంగా ఇప్పటికే కొన్ని వందలమంది ప్రయోజనం పొందారు. ఇది కాస్త అందుకుంటే వెళ్ళిళ్ళ పేరయ్యలందరు వేరే వృత్తులు చూసుకోవాల్సి వస్తుంది." ఆనందరావు పరబ్రహ్మంతోపాటు ఇంటిలోకెళ్ళాడు అతని రికార్డుల్ని అతను అనుసరించే పద్ధతుల్ని చూసాడు. అదంతా శాస్త్రీయంగా అనిపించింది అతను చెప్పే దానిమీద నమ్మకం కలిగింది.

"సరె నాకు సమాధానం ఎప్పుడు చెప్తావు"

"ఓ గంట ఆగగలవా"

"నువ్వు చెప్తానంటే గంటేమిటి రోజంతా ఆగగలను"

"సరే ఆ కుర్చీలో కూర్చో"

ఆనందరావు అక్కడ కూర్చుని పేపర్ చదువుకుంటూన్నాడు.

"ఇదిగో రిజల్టు" పరబ్రహ్మం పరుగెత్తుకుంటూ వచ్చాడు.

"ఏదీ''


కంప్యూటర్ ప్రింటవుట్ చూపించాడు పరబ్రహ్మం.

నెం 002123. ప్రకాష్ 26. ఎం.ఎ. రచయిత, చిత్రకారుడు, మేనేజర్, లక్ష్మి కెమికల్స్, హైదరాబాద్. 1-1-337/82 జయప్రకాష్ నగర్ హైదరాబాద్-4. దగ్గర కలవచ్చు, ఫోటోఫైల్ 086 పేజీ 63లో ఉంది.

నెం. 043151. ప్రవీణ్ 26. ఎం.బి.ఎ. హార్వర్డ్ యూనివర్శిటి యు.ఎస్.ఏ. రిసెర్చి స్కాలర్. కాలేజి లేక హాస్టల్లో కలవచ్చు. ఫోటో ఫైల్ 283 పేజీ 71లో ఉంది.

స్వప్న కేసుని కాల్ ఫర్ చేసినందుకు "ఒస్టమ్ 5" కంప్యూటర్ కృతజ్ఞతలు తెలియచేసుకుంటోంది. బెస్టాఫ్ లక్ ఇలాగే స్వప్న అబ్బాయికి లేదా అమ్మాయిక్కూడా చక్కని జోడీనిచూసే అవకాశం కోసం ఈ కంప్యూటర్ ఎదురుచూస్తూ ఉంటుంది. మరోసారి కృతజ్ఞతలు.

అది చదివిన ఆనందరావు మీసాలమధ్య చిరునవ్వు మెరిసింది.



స్వప్న కొడుకు లేక కూతురి సంబంధం కోసం తను ఇలా కంప్యూటర్ దగ్గరికి వచ్చే సన్నివేశం తలుచుకుంటే హృదయం పరవళ్ళు తొక్కుతోంది. తన పిచ్చిగాని ఈ కాలం పిల్లలు తాతగారు పెళ్ళి సంబంధం చూసే వరకూ ఆగుతారా. ఎవర్నో ఒకర్ని తీసుకొచ్చి "మా పెళ్ళి అయిపోయింది మిమ్మల్ని కలవటానికి కుదరలేదు సారీ" అని చెప్పరూ

ఆనందరావు లేచాడు "నీ కంప్యూటర్ కి మర్యాద కూడా తెలుసే" అన్నాడు ఉబ్బిపోతూ.

"అవును. అరక్షణం పనిచేసి అయిదువందలు తీసుకున్నప్పుడు కష్టమర్లని ఆమాత్రం మర్యాద చేయకపోతే ఎలా"

"ఏమిటి నీ ఫీజు అయిదువందలా" ఆనందరావు ఆశ్చర్యంగా అడిగాడు

"నీకయితే యింకా ఎక్కువే కాని స్వప్న విషయంకదా ఫీజు లేకుండా పనిచేస్తుంది నా కంప్యూటర్.

"ఒరేయి. నువ్వు చెప్పిన ఈ కుర్రాళ్ళలో ఎవరేనా స్వప్నకి నచ్చి పెళ్ళి జరిగితే వెధవ అయిదువందలేంటి. నీ కాలేజ్ ఆఫ్ ప్రేమిస్ట్రికి లక్ష రూపాయలు డొనేషన్ ఇస్తాను"

"డొనేషనా! బాబోయి గవర్నమెంటు చంపేస్తుంది"

"పర్వాలేదు. డొనేషన్ నా సీటుకోసం కాదుకదా. సీటుకోసం దానంత

వరకు పర్వాలేదు. పరబ్రహ్మం ఫైల్స్ పట్టుకొచ్చాడు వాళ్ళ ఫోటోలు చూపిం చాడు. అది చూసిన ఆనందరావు ఎగిరి గంతేసాడు

"నీ కంప్యూటర్ చాకులాంటి కుర్రాళ్ళని చూపించింది. నేను వెంటనే వాళ్ళని కలుసుకుంటాను నచ్చితే స్వప్నకి చూపించి సెటిల్ చేసేస్తాను"

'ఓ ఆడపిల్ల తండ్రీ తొందరపడకు అది అందరు తండ్రులు చేసేపని కానీ కూతురంటే ప్రాణం పెట్టి, కూతురు ఇష్టప్రకారం చెయ్యాలని కోరుకునే ఆనందరావు చెయ్యవలసిన పని అదికాదు ఆ కుర్రాళ్ళు స్వప్నని కలుసుకునేలా చెయ్యాలి. స్వప్న వాళ్ళలోఎవరేనా ప్రేమించగలుగుతుందో లేదో గమనించాలి "నేను ఫలానా అబ్బాయిని ప్రేమించాను నీకు నచ్చితే మాకు పెళ్ళిచెయ్యిడాడీ" అని స్వప్న అడిగినప్పుడు లేదా అలా అడగటానికి ప్రయత్నించినప్పుడు ఏమీ ఎరగనట్టుగా 'అలాగా అమ్మా చూస్తాను' అని చూసినట్టు నటించి పెళ్ళి చెయ్యాలి. ఇదీ నీలాంటి తండ్రి చెయ్యవలసిన పని ఈ వ్యవహారంలో నీ పాత్ర ఉన్నా అది ఎవరికీ తెలియకూడదు స్వప్న తనంతట తనే ప్రేమలో పడ్డ అనుభూతి చెందాలి తన ప్రేమను తనే సాధించుకున్నానని గర్వపడాలి కెమిస్ట్రీలో 'కెటలిస్ట్' అని ఉంటుంది అది రసాయినిక చర్యలో పాల్గొనదు. కానీ దాన్ని త్వరితం చేస్తుంది నీపాత్ర అలాఉండాలి అర్థమయిందా" అన్నాడు పరబ్రహ్మం

ఆనందరావు క్షణం ఆలోచించాడు

"థాంక్స్ వస్తా"

"నా సహాయం అవసరమైనప్పుడు అడగటానికి మొహమాటపడకు" పరబ్రహ్మం వీడ్కోలు చెప్పాడు.

o o o

స్వప్నా కాస్మెటిక్స్ బ్రాంచ్‌లో ఫోను ట్రింగ్‌న మ్రోగింది

తన యెత్తున్న ఫైల్స్, పార్శెల్స్ మధ్యలో గిలగిల కొట్టుకుంటున్న బ్రాంచ్ మేనేజర్ సుదర్శన్ చిరాగ్గా ఫోన్ తీసి 'ఎవరూ' అన్నాడు

'ఆనందరావు స్పీకింగ్'

"ఏ ఆనందరావు"

"నేనే ఛైర్మన్ మాట్లాడుతున్నాను"

సుదర్శన్‌కి ఒక్క క్షణం నోట్లోంచి మాటరాలేదు. ఛైర్మన్ గారు తనతో మాట్లాడుతున్నారా? నమ్మలేకపోయాడు ఆ కాల్‌ని కలలో కూడా ఊహించలేదు

అతను.

"నమస్కారం సార్ క్షమించండి. ఆనందరావు అంటే ఎవరో అను కున్నాను"

"ఫర్వాలేదు, నీతో చిన్నపనుంది"

సుదర్శన్ చేతులో ఫోన్ కింద పడిపోబోయింది. ఆయనకి తనతో పనా? దానికోసం తనకి ఆయన స్వయంగా ఫోన్ చెయ్యడమా? "చెప్పండి సార్" తడబడుతూ అన్నాడతను.

"నేను ఓ అడ్రస్ ఇస్తాను. నువ్వు ఆ అబ్బాయిని కలుసుకుని అతనిపూర్తి వివరాలు నాకు తెలియచెయ్యాలి. అతను యెలాంటివాడో అతని గుణగణాలు యెలాంటివో వాకబు చెయ్యి మనం అతని గురించి ఇంకొకళ్ళ దగ్గర యెంక్వయిరీ చేస్తున్నామని అతనికి తెలిస్తే బాగుండదు ఒకటి రెండు రోజుల్లో నాకు చెబితే నేను వస్తాను. అర్థమైందా"

అతను చాలా ఏకాగ్రతతో వింటున్నాడు

"అర్థమైంది సార్"

"ఎడ్రస్ నోట్ చేసుకో"

"ప్రకాశ్. 1 1-397/82 జయప్రకాశ్‌నగర్ "

అతను నోట్ చేసుకున్నాడు

"నేను తిరిగి ఫోన్ చేస్తాను సార్" ఈ వివరాలు ఎందుకూ అనిఅడుగు దామనుకున్నాడు కాని మళ్ళా సంశయించాడు చివరికి ధైర్యంతెచ్చుకుని 'సార్, ఆమ్మాయికి సంబంధమా " ఏదో చనువున్నట్టుగా అడగబోయాడు

ఈలోగా లైన్ కట్ అయిపోయింది

"వెంకట్రావ్" అరిచాడు సుదర్శన్.

"సార్"

"ఈ రోజు మనకి ముఖ్యమైన పని తగిలింది ఆఫీసు మూసేసి బయ ల్దేర్దాం"

ఆ ఆఫీసు ఆరోజు అయిదన్నరికే మూతబడింది

(సశేషం)

ఆ ఊరిరు గుప్పు వుంది.

అది పల్లెటూరు కాదు. అలాగని పెద్ద పట్టణమూ కాదు.

కాని పట్నం అని చెప్పుకోడానికి అక్కడ మున్సిపాల్టీ ఉంది. అంచేత దోమలున్నాయి. కాలేజీ ఉంది,



ఓ(ప్రేమి)కుల కథ


అంచేత స్ట్రయికులున్నాయి. రైల్వే స్టేషనుంది అంచేత రాక్షసిబొగ్గు చవగ్గా దొరుకుతుంది. రోగాలున్నాయి అంచేత డాక్టర్లున్నారు. కోర్టుంది అంచేత ప్లీడర్లున్నారు.

ఆ ఊళ్ళో ధనవంతులు, భాగ్యవంతులు, పని లేని వాళ్ళు అట్బో చాలామందున్నారు అందుచేత రాజకీయాలు, పార్టీలు, గ్రూపులు, కొట్టుకోడాలు, కోర్టులచుట్టూ తిరగడాలు ఉన్నాయి

అసలు విషయం మరిచేపోయాం ...

ఆ ఊళ్లో శాంతి- భద్రతలు భద్రంగా కాపాడ్డానికి పోలీసు స్టేషనుంది.

ఆ ఊర్ని, అక్కడి జనాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే మనకి తెలిసే విషయమేమిటంటే— ఆ ఊళ్లో ప్రతి వృత్తీ వ్యాపారంలాంటిది డాక్టర్లు వైద్యమనే వ్యాపారం చేస్తారు. లాయర్లు ప్రాక్టీసనే వ్యాపారం చేస్తారు. లెక్చ



వీరభద్రరావ్ పమ్మి

రర్లు ట్యూషన్లనే వ్యాపారం చేస్తారు ఏ పనీ లేని వాళ్ళు రాజకీయమనే వ్యాపారం చేస్తారు వ్యాపారమన్నాక పోటీ తప్పదు.

ధనస్వామ్య వ్యవస్థలో ఏ వ్యాపారమైనా పోటీతో కూడుకుని ఉంటుందని ఎకనామిక్స్ చదవకుండానే అందరికీ అర్థం అవుతుంది.

అలాంటి పోటీ విపణిలో (కాంపిటేటివ్ మార్కెట్) వైద్య వ్యాపారం చేస్తున్న ఒక డాక్టరుగారున్నారు.

ఆయన పేరు ఫణీంద్రరావు . .

నాగుల చవితినాడు పుట్టాడని తలిదండ్రు లాయనకా పేరెట్టారు. అయినా ఆయన సార్థక నామధేయుడు. ఆయన సంపాదనకి గాని, ఆయన వ్యాపారానికి గాని. ఆయన ప్రిస్టేజ్‌కి గాని ఎవరేనా అపకారం తలపెట్టారా?

ఆయన నాగు పామైపోతాడు !

పాముల నర్సయ్య కూడా ఆయన్ని ఆపలేదని ఆ ఊళ్ళో అందరికీ తెల్సిన విషయమే !


ఫణీంద్రరావు ఆ ఊళ్ళో చాలా ఏళ్లుగా వైద్యం చేస్తున్నాడు. రెండు చేతులా డబ్బు, అంతకుమించి పలుకుబడి, అంతకుమించి గర్వం సంపాయించాడు ముఖ్యంగా ఆయన చిన్న పిల్లల వైద్యంలో నిపుణుడు. ఇన్నాళ్లు ఆ ఊళ్ళో మరో చిల్డ్రన్ స్పెషలిస్ట్ లేని కారణంగా ఆయన వైద్య వ్యాపారానికి పోటీ లేకుండా పోయింది. రాను రాను అతనికి పెద్ద పేరు వచ్చింది. అతను పూర్తిగా డబ్బు మనిషని, బీద బిక్కలను చూడదని ప్రజలకి తెల్సింది.

"అవునండీ.... నేను వేలు లక్షలు పోసి చదువుకున్న దెందుకు? ఊరికే వైద్యం చెయ్యడానికా? నా దేవన్నా ధర్మాసుపత్రి అనుకున్నారా? బీదబిక్కలను కూడా చూస్తాను కాని నా రేటు మారదు అదిచ్చెయ్యాల్సిందే. సెకండ్ క్లాసు టికెట్ కొనుక్కుని రైల్లో ఫస్ట్ క్లాసు ప్రయాణం చేస్తానంటే రైల్వే వాళ్ళూరుకుంటారా? గవర్నమెంటూరుకుంటుందా?— ఊరుకోదు. అలాంటిదే నా వైద్యం కూడా." అని ఆయన చాలాసార్లు పబ్లిగ్గానే అన్నాడు.

ఫణీంద్రరావుకి అలా అనడానికి సరిపడ డబ్బుంది తన కులపు మద్దతు ఉంది. మున్సిపాల్టీలో ఓ వర్గం వారి అండదండలున్నాయి. ఇవన్నీ ఆయన కున్న ప్లస్ పాయింట్లని ఆయన నమ్మకం . ...

"అవును అయ్యే ఆడీమైనస్ పాయింట్లు...." అంటాడు వెంకటస్వామి,

వెంకటస్వామికి ఫణీంద్రరావుని వ్యతిరేకించేంత డబ్బుంది. ఆ డబ్బు



సంపాయించడానికి సారాపాటలున్నాయి మున్సిపాల్టీ మీద కన్నుంది. పోటీ చెయ్యడానికి సరిపడ కులపు మద్దతు ఉంది. ఆ మద్దతు సంపాయించాలంటే ఫణీంద్రరావుని, ఆయన కులాన్ని వ్యతిరేకించాలి

ఈ ఆలోచన రాగానే తన కులం వాడైన సుగుణరావనే డాక్టర్ని పిలిపించి ఆ ఊళ్ళో ప్రాక్టీసు పెట్టించాడు. ఆతనికీ చాలా డిగ్రీలున్నాయి. అతనూ చిల్డ్రిన్ స్పెషలిస్ట్

ఆ ఊళ్ళో వైద్యమనే వ్యాపారం కుల ప్రాతిపదికమీద పోటీలో పడింది. ఎల్.ఎమ్.పిలు, ఆరెంపీలు, సంచి కట్టు డాక్టర్లూ ఈ పరిధిలోకి రారు.

ఇలా ఉండగా . .

వీణ ఫణీంద్రరావుగారి పెద్దకూతురు ఆమెకి ఇద్దరు తమ్ముళ్లు, ఇద్దరు చెల్లెళ్ళు ఉన్నారు

వీణ మెరుపు తీగలా అందంగా, ఆకర్షణీయంగా ఉంటుంది. వయసు తెచ్చిన అందం మరింత తోడైంది. పైగా ఆ అమ్మాయి పలికితే వీణ మీటినట్టుగా ఉంటుంది. అంతేకాదు ఆమె లలిత సంగీతం చక్కగా, హాయిగా పాడగలదు.

ఇన్ని ఆకర్షణలున్న వీణ పాపారావును ప్రేమించింది- చిత్రం . అతన్ని పెళ్ళి చేసుకుంటానంది· ఇంకా విచిత్రం .

అసలదంతా ఎలా జరిగిందంటే.

వీణ ఫణీంద్రరావుగారి కూతురన్న మాటే గాని ఆమెకాయన లక్షణాల్లో ఏది రాలేదు. ఆమెకు తండ్రి ప్రాక్టీసు

గురించి అక్కర్లేదు. ఆయన సంపాదన గురించిగాని, సంపద గురించిగాని అక్కర్లేదు ఆయన రాజకీయాల గురించి అక్కర్లేదు. అసలాయన మిత్రవర్గం ఎవరో, శత్రు వర్గం ఎవరో ఆమెకి తెలియదు.

ఆమెకెంతసేపు చదూకోడం, విరిసిన గులాబీ పువ్వుల్లో అందాలుచూడ్డం, అస్తమిస్తున్న ఎర్రరంగు సూర్యుణ్ని చూసి మురిసిపోడం, మేడమీదగదిలో కూర్చుని కమ్మని పాటలు పాడుకోడం తప్ప— ఆమెకింకేమీ అక్కర్లేదు.

ఆమె బి ఎ మొదటి సంవత్సరం చదూతుండగా— కళాశాల దినోత్సవానికి పాటలు పాడాలనీ, తయారవ్వమని లెక్చరర్ చెప్పారు

"నాకొచ్చిన పాటలన్నీ ఇంటర్‌లో ఉండగా పాడేశాను. మళ్ళీ అవ్వే అంటే జనానికి బోర్‌గా ఉంటుంది. కొత్తపాట ఏదైనా వుంటే ప్రాక్టీసు చేస్తాను." అని వీణ అన్నప్పుడే పాపారావు గురించి చెప్పారా లెక్చరర్ గారు

పాపారావు అందగాడు కాదు. ఆకర్షణీయంగానూ ఉండడు. అతను ధనవంతుడు కాడు, అంచేత డబ్బువల్ల వచ్చే అందంగాని, ఆకర్షణకాని అతనిలో లేవు. మనిషి సాదా, సీదాగా ఉంటాడు. ఎప్పుడు చిరునవ్వులో, శుభ్రంగా - మాలిన్యం లేని మల్లె పువ్వులా ఉంటాడు

అతనా వూరి రైల్వే స్టేషన్లో బుకింగ్ క్లర్కుగా పని చేస్తున్నాడు పెళ్ళి కాని వాడు బరువు బాధ్యతలు లేనివాడు

పాపారావులో ఉన్నది ఒకే ఒక ఆకర్షణ— అతను కవి, భావకుడు, కదిలే మేఘాల్లోను చంటి పిల్లాడి లేతబుగ్గలోను, మెరిసే పువ్వుల్లోను, ఉదయించే సూర్యుడిలోను సృష్టి చాతుర్యం, చమత్కారం చూడగలడతను, స్పందించగలడు. పలవరించగలడు, పాటలు, కవితలు కూర్చగలడు

అతను రాసిన కవితలు కొన్ని పత్రికల్లో రావడం, అతన్ని సన్నిహితులు, స్నేహితులు కవిగారూ ' అని పిలవడం జరుగుతూ ఉంటుంది

పాపారావు గురించి ప్పిన లెక్చరర్ గారు

"అతను చాలా మంచి పాటలు రాశాడు నువ్ సాయంత్రం మా ఇంటికిరా— అతన్ని కూడా ామ్మంటాను అతను పాటలకి వరుసలు కూడా కట్టగలడు. ఏవైనా రెండు మూడు పాటలు సెలక్ట్ చేద్దాం." అన్నారు

వీణ సరే నంది

ఆరకంగా వీణ పాపారావుని మొదటిసారి కల్సుకుంది. మొదటి చూపులోనే అతని మీద గౌరవం భావం కలిగింది.

అలనాటి చరిత్రలు - ఈనాటి మేటి నవలలు



శ్రీ ప్రసాద్ రచనలు
(విజయ సీరియల్స్)



విజయనగర పతనం-1	13.00
విజయ నగర పతనం-2	12.00
షాజహాన్	13.00
సామ్రాట్ శ్రీరంగరాయ	10.00
లకుమాదేవి (ఆంధ్రభూమి రచన ఆంధ్రభూమి సీరియల్)	15.00
ఆర్య చాణక్య	13.50
అప్పాజీ	12.00
యుగంధర్	13.50
రోషనార	10.00

* అన్ని బుక్ షాపుల్లోనూ దొరుకుతాయి దొరక్కపోతే కోరిన పుస్తకాల విలువలో ఒక రూపాయి తగ్గించి M.O పంపితే మిగిలిన మొత్తానికి VP లో పంపుతాము!

నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్,
విజయవాడ-520002.

పాపారావు తను రాసిన పాటలు కొన్ని విన్పించాడు "రాలేదు నా చంద్రికా" అన్న పాట పాడి విన్పించినపుడు వీణకి తనకి తెలియకుండానే అతని మీద ఇష్టం కలిగింది ప్రతి పాటలోను ప్రకృతిని వర్ణించే అతని హృదయం ఆమెకు నచ్చింది

తర్వాత వాళ్ళు చాలాసార్లు కలుసుకున్నారు అతని పాటలు ఆమె పాడింది

తమ ఇద్దరి భావాలు. ఆలోచనలు. ఇష్టాలు ఎక్కడో [illegible]కి వెలిగిన ఓ మెరుపు అంచుదగ్గర కలుసుకుంటున్నట్టుగా ఆమెకు అనిపించింది

ఆనాటినుంచి వీణ పాపారావుకి అభిమాని అయ్యింది స్నేహితురాలయ్యింది సన్నిహితురాలైంది

ఇన్నాళ్ళకి తన పాటలకి జీవం పోసే ఓ కమ్మని కంఠం దొరికిందని పాపారావు ఆనందపడ్డాడు. తను కాయితల మీద రాసిన అక్షరాలు, పదాలు, పాటలు ప్రాణం పోసుకుని గాలిలో విహరిస్తుంటే అతను తన జన్మ ధన్యమైనట్టు ఫీలయ్యాడు అతనిలో వీణ పట్ల ఆరాధన పెరిగింది

అక్షరాలకి, స్వరానికి మధ్య — సంగీతానికి, సాహిత్యానికి మధ్య అనాదిగా ప్రేమ ఉంది.

వీణ, పాపారావు ఒకరి పట్ల ఒకరు అభిమానం, ఆరాధన, ఇష్టం. ప్రేమ పెంచుకున్నారు.


రాలేదనుకున్న చంద్రిక వచ్చినట్టు, విరియదనుకున్న హృదిమాలిక విరిసినట్టు అనిపించడం మొదలైంది.

ఊరికి చివరున్న పంపుల చెరువు దగ్గర తరచు వాళ్ళిద్దరు కల్సుకునేవారు రాను రాను వీణ పాపారావు గదికి ధైర్యంగా వెళ్ళడం మొదలెట్టింది

ఆ ఊరు అంటుకోడానికి, గుప్పుమనడానికి ఇవి చాలు కొందరు చెవులు కొరుక్కున్నారు మరికొందరు పబ్లిగ్గానే చెప్పుకున్నారు కాలేజీ గోడల్నిండా వాళ్ళిద్దరి పేర్లు అసహ్యంగా రాయబడ్డాయి

వీళ్ళ ప్రేమకథ ఎక్కువ ప్రాచుర్యం పొందడానికి ప్రజల కలాంటి విషయాల పట్ల వుండే ఉత్సుకత కొంత కారణం అయితే వీణ వివాదాస్పదమైన వ్యక్తి డాక్టర్ ఫణీంద్రరావు కూతురు కావడం మరో కారణం. అంతే కాదు పాపారావు ఫణీంద్రరావుకి వ్యతిరేకుడైన వెంకటస్వామి కులానికి చెందిన వాడు కావడం అన్నిటి కన్నా పెద్ద కారణం

ఫణీంద్రరావు వర్గంవాళ్లు దీన్ని అవమానంగా భావించారు. వాళ్ళంతా కల్సి ఓ మీటింగెట్టుకుని ఈ అవమానాన్ని భరించడం కష్టమని ఫణీంద్రరావు ఈ విషయంలో వెంటనే ఏదో ఒకటి చెయ్యాలని ఆయనకు తమ మద్దతు ప్రకటించారు.



ఫణీంద్రరావు వ్యతిరేక వర్గంవాళ్ళు మర్నాడో మీటింగెట్టారు తమ కులస్థుడైన పాపారావు ఫణీంద్రరావు పుత్రికను ప్రేమించినందుకు (అవ్విధంబుగా ఫణీంగ్రరావుని బజారుకు లాగినందుకు) హర్షాన్ని వ్యక్తపరుస్తూ ఓ తీర్మానం చేశారు. పాపారావు వీణతో తన ప్రేమ వ్యవహారం కొనసాగించేందుకు, ఆమెను పెళ్ళాడేందుకు కావల్సిన హార్ధిక, ఆర్థిక సహాయం చెయ్యాలని నిర్ణయించారు. ఈ విషయమై పాపారావు ఎప్పటి కప్పుడు మాట్లాడి అతనిక్కావాల్సిన సలహా, సహాయం డబ్బు అందజేసేందుకు వెంకటస్వామికి అధికారం ఇచ్చారు.

ఇదంతాతెల్సిన పాపారావు ఆశ్చర్యపోయాడు.

ఈ మీటింగు విషయం తెల్సిన ఫణీంద్రరావు వర్గంవాళ్లు రెచ్చిపోయారు ఫణీంద్రరావు మీద వత్తిడి తెచ్చారు

ఫణీంద్రరావు పగబట్టాడు బుస కొట్టాడు కాని వివాదంలో ఇరుక్కున్న వ్యక్తి సొంత కూతురు కాబట్టి కాటెయ్యలేదు ఆమెను కట్టడిలో పెట్టారు.

వీణ ఆరోజు నుంచి కాలేజీ మానెయ్యాలి ఇంటి గడపదాటి బైటకి వెళ్ళక్కర్లేదు. ఆమె బైటకి వెళ్ళకుండా తల్లి, తమ్ముడు కాంపౌండర్ రాము ఎల్లవేళలా కాపలా ఉంటారు

ఈ పరిణామానికి వీణ బాధపడింది. ఏడ్చింది మొత్తుకుంది కాని ఎవరూ ఆమె మొర ఆలకించలేదు

వెంకటస్వామి తన దగ్గరకు రావడం, అతని మాటలు, రాజకీయాలు పాపారావుకి ఆశ్చర్యం కలిగించాయి. వీణ, తను ప్రేమించుకున్న మాట వాస్తవం. పెళ్ళి చేసుకోవాలనుకున్న మాట వాస్తవం. కాని అది తామిద్దరి వ్యక్తిగత సమస్య. తమ వ్యక్తిగత సమస్యలో వాళ్ళంతా ఎందుకు తల దూరుస్తున్నారో అతనికి అర్థ కాలేదు. కొంచెం చిరాకు కూడా వేసింది.

ఇద్దరు వ్యక్తులు ప్రేమించుకోడం నిజంగానే వాళ్ళ వ్యక్తిగత సమస్య. కాని మన సమాజంలో దాన్నలా వది లెయ్యకుండా ఆ వ్యక్తుల కుటుంబాలు దాన్ని కుటుంబ సమస్యగా పరిగణిస్తారు. ఇది సాధారణంగా అన్ని ప్రేమ కథల్లోను జరిగే విషయం.

కాని పాపారావు, వీణల ప్రేమకథ సామాజిక సమస్యగా, ఆ ఊరి సమస్యగా, రాజకీయ సమస్యగా పరిణమించింది. దీన్ని అడ్డం పెట్టుకుని బలాబలాలు తేల్చుకోవాలని ఇరువర్గాలవాళ్లు నిర్ణయించుకున్నారు.

ఈ పరిణామాలకి పాపారావు, వీణ ఇద్దరూ బాధపడ్డారు. ఓసారి కల్సుకుని ముఖాముఖీ మాట్లాడుకుని ఈ సమస్యకి పరిష్కారం వెతుక్కుంటే మంచిదని అనిపించింది. వీణ ఇంట్లోంచి బైటికి రావడానికి వీల్లేదు. తెగించి వాళ్ళింటి కెళ్లే ధైర్యం పాపారావుకి లేదు.

ఊరంతా ప్రేమ గొడవలో అట్టుడికి పోతోంది. రకరకాల రూమర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఆ రాత్రి ఫణీంద్రరావు వర్గంవాళ్ళు పాపారావు రూంమీద దాడి చేస్తారని, పాపారావుని కొడతారని ఓ వార్త దావానలంలా వ్యాపించింది. పాపారావు వెంకటస్వామి వర్గంవారి సహాయం తీసుకోక తప్పలేదు.


"నీకేం ఫరవాలేదు. మేమున్నాం" అని పాపారావుకి వాళ్లు ధైర్యం చెప్పారు. సాయుధులై అతని రూం దగ్గర కాపలా నిలబడ్డారు.

ఆరోజు ఏదో కొట్లాట జరగబోతోందని తెల్సిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హుటాహుటిన పోలీసు బలగాన్ని ఆ ప్రాంతానికి తరలించి, ముందు జాగ్రత్త చర్యగా 144వ సెక్షన్ విధించి- ఏమాత్రం గొడవ జరిగి, శాంతి భద్రతలకు భంగం వాటిల్లినా తగు చర్య తీసుకుంటానని ఇరువర్గాల్ని హెచ్చరించాడు.

ఊళ్ళో ఏమూల విన్నా ఇదేగొడవ. ఊరంతా టెన్షన్‌తో నిండిపోయింది.

ఇక్కడే కథ ఓ కొత్త మలుపు తిరిగింది.

రాము చాలా ఏళ్లుగా ఫణీంద్రరావు దగ్గర కంపౌండర్‌గా పనిచేస్తున్నాడు. వాళ్ళిద్దరూ ఒకే కులం వాళ్లు. అలాగని ఫణీంద్రరావుకి అతని మీద


అమాయక
లక్ష్మీ ఫిలింస్
LAKSHMI PUBS

ప్రత్యేకమైన ఆకర్షణ లాంటిదేదీ లేదు. కేవలం తన దగ్గర నౌకరీ చేసుకొని బతికే మనిషిలా చూస్తాడంతే! డాక్టరు వేలు, లక్షలు సంపాదించినా తన కష్టానికి తగ్గజీతం ఇవ్వడంలేదని రాముకి బాధవుంది, కోపం ఉంది, అసూయ ఉంది. అయినా వేరే దారిలేక అక్కడే పనిచేస్తున్నాడు.

ఈ విషయం తెల్సిన వ్యతిరేకవర్గం వాళ్లు రాముని కల్సి అతనిపట్ల తమకున్న సానుభూతిని వ్యక్తపరిచారు. డాక్టర్ పట్ల అతనికున్న వ్యతిరేకత సమంజసమైనదే నన్నారు. తమకు సహాయం చెయ్యమని కోరారు. ఓ జంట ప్రేమకు తోడ్పడమన్నారు.

చివరికి అతన్ని కొన్నారు.

ఆనాటి నుంచి రాము- పాపారావుకి వీణకి మధ్య వార్తాహరుడిలా, వెంకటస్వామి వర్గానికి ఏజంటుగా వ్యవహరించటం మొదలెట్టాడు. ఎప్పటికప్పుడు ఫణీంద్రరావు ఇంట్లో విషయాలు వెంకటస్వామికి చెప్తున్నాడు.

నాలుగురోజులు వాతావరణ ప్రశాంతంగా ఉంది. కాని అది ప్రళయం రాబోయేముందు నెలకొన్న నిశ్శబ్దం లాంటిది....

ఓ రాత్రి....

ఓ వర్గంవాళ్లు జరగకూడదనుకున్నది, మరో వర్గం ఆశించినది జరిగిపోయింది.

రాము సాయంతో వీణ ఇంట్లోంచి తప్పించుకుని పాపారావుని చేరుకుంది. ఇద్దరూ కల్సి వెంకటస్వామి ఏర్పాటు చేసిన టాక్సీలో మరో ఊరు ఉడాయించారు. తెల్లారకగానే ఫణీంద్రరావుకి, అతని వర్గం వారికి ఈవిషయం తెలియలేదు. తెలియగానే చుట్టుపక్కల ఊళ్ళోకి మనుషుల్ని పంపించారు. ఆ రోజు సాయంత్రానికి తిరిగొచ్చిన వేగుల వాళ్లు పాపారావు, వీణ- అతని చుట్టాల ఊళ్లో పెళ్ళి చేసుకున్నారని తెలియజేసారు.

వెంకటస్వామి వర్గంవాళ్లు ఆవేళ పండగ చేసుకున్నారు. టౌట్లు పేల్చారు. జండాలు కట్టారు. ఆవేళ రాత్రి రికార్డ్ డాన్స్ పెట్టారు.

'కింకర్తవ్యం' అనుకున్నారు ఫణీంద్రరావు వర్గంవాళ్లు. కూతురంత సాహసం చేస్తుందని ఊహించని డాక్టర్‌గారు- ఆమె అంత సాహసం చేసేసరికి షాక్ తిన్నాడు. ఏం చెయ్యాలో తోచలేదు. అవమానం, బాధ రెండూ పీడించడం మొదలెట్టాయి.

ఇటువంటి విషయాల్లో అలసత్వం, ఆలశ్యం కాకూడదని ఊరుకుంటే అవతలివాళ్ళు లోకువ కట్టి ఇంకేమైనా చెయ్యగలరని అతని అనుయాయులు సలహా ఇచ్చారు.

అన్ని రకాలుగా ఆలోచించిన మీదట వీణని పాపారావు బలవంతంగా


ఆదిశక్తి చిత్ర
దర్శకత్వం: ఎమ్. పార్థసారథి
నిర్మాత: కె. అమర్‌నాథ్
మాటలు: డి.వి. నరసరాజు
సంగీతం: కె.వి. మహాదేవన్
లక్ష్మీఫిలింస్
రిలీజ్: వి.యమ్.సి.
LAKSHMI PUBS

లేవదీసుక పోయినట్టు పోలీస్ కంప్ల యింటుఇచ్చారు అ(ప్రాం(గవు డీ (యస్పీ తమ కులంవాగే ...
చేత సర్కిల్ ఇనస్పెక్టర్ కి చెప్పించి వెంటనే చర్య తీసుకునేటట్టు చేసారు

రెండు రోజుల తిరక్కుండా పోలీసులు ...ణని, పాపారావుని పట్టుకోడం, అతన్ని లాకప్పుకి, ఆ వెను తలిదండ్రు ...కి అప్పజెప్పెయ్యడం జరిగిపోయింది

పంతాలు పెరిగాయి

వెంకటస్వామి వర్గంవాళ్లు పాపారావుకి బెయిల్ ... పైటికి తీసుకొచ్చారు

ఇరువర్గాల వాళ్లు కోర్టులో ...లా బలాలు తేల్చుకోడానికి సిద్ధయిం... కున్నారు

డాక్టర్ ...దేం(దరావుగారి కూతురు. మైనరు అయిన ...ణని పాపారావు మాయ మాటలు చెప్పి ... ...మేగాక బలవంతంగా పెళ్ళి చేసుకున్నాడని పాపారావు మీదఅ...గం

...ణ తన ఇష్టానుసారమే ...నతో వచ్చిందని, ఆమె అంగీకారంలోనే ఆమెను ...ను వివాహ మాడానని ఇందులో ...ను చేసిన నేరమేమీ లేదని, ...కను సిద్ధాషినని పాపారావు ...పెన్స్ పెట్టాడు

లాయర్లకి పని తగిలింది. బార్ అసోసియేషన్ ...ండగా చీలిపోయింది

కేసు విచారణ ప్రారంభమైంది

... రోజు కోర్టు జనంతో కిటకిటలాడి పోయింది

...ణ మైనర్ అని ఋజువు చెయ్యడానికి ఆమె ఎస్ ఎస్ సి సర్టిఫికెట్లోని ... ...ప్రా...ర్

సాక్షుల విచారణ ప్రారంభమైంది.

తనని మాయమాటలు చెప్పి బలవంతంగా తీసుకుపోయాడని, తన ఇష్టానికి వ్యతిరేకంగా పెళ్ళి చేసుకున్నాడని ...ణ సాక్ష్యం చెప్పింది


జనం ఆశ్చర్యపోయారు

పాపారావు ...న్నులైపోయాడు.

...తనికి ప్రపంచమంతా మయసభలా కనిపించింది ప్రకృతంతా ...ప్పి పోయి ...యి, ...న పాట గాలి బూడిదై పోయినట్టు అని...ంచింది ఉదయించే సూర్యుడు కొన్ని గంటలు వెలుగిచ్చి, తనని నమ్మినవారిని చీకట్లోకి నెట్టేసే మోసగాడిలా అనిపించాడు.

...- మనుషులు అనుకున్నాడు పాపారావు

అతనికి చేతులకి బేడీలు పడినట్టు, జైల్లో కూర్చుని తను తత్వాలు రాసి పాడుకుంటున్నట్టు కలలొచ్చాయి. మెలకువచ్చినా అవే ఆలోచనలు తనకి జైలు ... పడకం ఖాయం-అనుకున్నాడు



మర్నాడు కాంపౌండర్ రాము తెచ్చిన వార్త పాపారావుకి అతని వర్గానికి, అతని లాయరుకి కొత్త ఊపిరి పోసింది

వీణ మరో ఊళ్ళో తాతగారింటో పుట్టింది. ఆ ఊరి పంచాయతీ ఆఫీసులో ఆమె పుట్టినప్పుడు ఆ విషయాన్ని రాయించాడు. అదిసంపాదించ గలిగితే?

ఊ. సంపాయించగలిగితే'

దాని ప్రకారం ఆమె మైనరు కాదు మేజర్

ఆమెను స్కూల్లో ఆలశ్యంగా చేర్చారు అప్పుడు అయిదు నెలలు తక్కువవయసు వేసి చేర్చారు.

చిన్న మెరుపులాంటి ఆశ .

మర్నాడే టాక్సీ వేసుకుని కొందరు ఆ ఊరెళ్ళారు. అక్కడే పంచాయతీ ఆఫీసర్ని పట్టుకుని సర్టిఫికెట్ కాపీ సంపాయించారు

వాద ప్రతివాదనలు పూర్తయ్యాయి.

జనమంతా ఆత్రంగా ఉన్నారు.

ఇదో వింత కేసు

ఈ కేసులో ముఖ్యమైనవి వీణ సాక్ష్యం, ఆమె జన్మ తేదీ రెండు పక్షాలవారు చెరో జన్మ తేదీ చెప్తున్నారు ఓ తేదీ ప్రకారం ఆమె మైనర్. మరో తేదీ ప్రకారం ఆమెకు మైనారిటీ తీరింది ఆమె మేజరు అయ్యింది

వీణ మాతామహుడి ఊళ్లోపుట్టింది. చట్ట ప్రకారం ఆమె జన్మ వివరాన్ని ఆయన - ఊరి పంచాయతీ ఆఫీసులో నమోదు చేయించాడు. డాక్టర్ ఫణీంద్ర

రావు గారు వీణను స్కూల్లో చేర్పించి నప్పుడు తన సంతకంతో ఇచ్చిన జన్మతేదీ వేరుగా ఉంది. ఆమెను అల శ్యంగా స్కూల్లో చేర్పించినందువల్ల కొన్నినెలలు తక్కువగావేసి -తక్కువ వయసున్నట్టు చూపించారని డిఫెన్స వారి వాదం

ఇది సమంజసంగానే అనిపిస్తోంది.

వీణ తాతగారు ఆమె పుట్టిన వూరు పంచాయతీ వారికి తప్పు జన్మ తేదీ ఇచ్చి - ఎక్కువ వయసు వెయ్యాల్సిన అవసరం కనబడదు. మనవడో, మన వరాలో -ఎవరో తెలియకుండా జన్మకు పూర్వమే జనన రిజిష్టర్ లో రాయించ లేరు కదా ?

కాబట్టి వీణ మేజరని ఈ కోర్టు నమ్ముతోంది

పోతే ఇక వీణ సాక్ష్యం - ఆమె ఇష్టం లేకుండా పాపారావు తనని తీసి కెళ్ళాడని, బలవంతంగా పెళ్ళి చేసు కున్నాడని ఆమె చెప్పింది. ఆమె మేజ రయినా పాపారావు అలా చేసి ఉంటే అది నేరమౌతుంది అతను శిక్షార్హుడు అవుతాడు

కాని . పెళ్ళి జరుగుతున్నపుడు ఆ తర్వాత తీయించిన ఫోటోలు డిఫెన్స్వారు కోర్టుకి సమర్పించారు. అవి చూస్తే ఆమె ఇష్టానికి వ్యతిరే కంగా పెళ్ళి జరిగి వుంటుందని నమ్మ డానికి శక్యంగాలేదు దండలు మార్చు కుంటున్నప్పుడు పాపారావుకి స్వీటు తినిపిస్తున్నపుడు ఆమెమొఖంలో ఆనం దం చూస్తే ఎవ రయినా ఈ నిర్ణయానికి రాగలరు పాపారావు బలవంతంగా పెళ్ళి చేసుకోగలదేమో కాని - బల వంతంగా ఆమె ముఖంలో ఆనందం, అతిశయం, నవ్వు తెప్పించలేడు కదా?

మరయితే ఆమె అలా సాక్ష్యం ఎందుకు చెప్పినట్టు? బహుశా తల్లిదం డ్రుల బలవంతం వల్లనా? తను ఎవర బలవంతంవల్లా అలా చెప్పడం లేదని కోర్టు ముందు ప్రమాణం చేసి మరీ చెప్పింది

ఈ కేసులో ముద్దాయి పాపారావు నిర్దోషి అని ఈ కోర్టు తీర్పునిస్తోంది. కాని వారి వివాహం హిందూ వైవా హిక చట్టానికి లోబడి జరగలేదు కనుక - ఆ వివాహం చెల్లనేరదని ఈ కోర్టు తీర్పునిస్తోంది"

ఇంత జరిగాక పాపారావుకి ఆ ఊళ్లో ఉండబుద్ధి కాలేదు మరో ఊరికి ట్రాన్స్ఫర్ చేయించుకుని వెళ్ళిపో యాడు

o o o

కొన్ని నెలల తర్వాత సూట్ కేసు తో తన గదికొచ్చిన వీణని చూసిన పాపారావుకి ఆనందం, ఆశ్చర్యం, కోపం ఒకేసారి కలిగాయి.



"మళ్ళీ ఎందుకొచ్చావ్?" అన్నాడు ఉడుకుమోత్తనంగా.

"నిన్ను పెళ్ళి చేసుకోడానికి!"

"బలవంతంగానా?"

"అప్పుడలా చెప్పకపోతే అమ్మ నూతిలో దిగి చచ్చిపోతానంది"

"ఇప్పుడు మళ్ళీ అంటుంది."

"అనడానికి అమ్మలేదు"

పాపారావు వీణ కళ్ళల్లోకిచూశాడు.

"నిజంగా - అమ్మపోయి రెండు నెలలయ్యింది. నువ్ లేకుండా బతకలేను"

"వద్దు వీణా! ఈ కోర్టులు గొడవలు నే పళ్ళేను"

"నేనిప్పుడు స్కూల్ రికార్డు ప్రకారం, పంచాయితీ రికార్డు ప్రకారం, కోర్టు రికార్డు ప్రకారం ... అన్నివిధాలా మేజర్నే!"

వాళ్ళకి సూర్యుడు, చంద్రుడు చెరో పక్కనించి ఉదయిస్తున్నట్టు అనిపించింది. ★

ఇక నుంచీ రెండు సంచికలకోసారి వీరభద్రరావు పమ్మి స్వీటూ హాటూ, ఉప్పు పులుపుల రసజీవిత కోణాల కథల వరస మీ కోసం సరఫరా అవుతాయి.

క్రొత్త సీరియల్ ప్రారంభం

ప్రణయ పిచికలు

మూలం
బార్బరా కార్ట్‌లాండ్
స్వేచ్ఛానువాదం
వాసిరెడ్డి సీతాదేవి



అది 1883.

సమయం రాత్రి 2 గంటలు.

సూయజ్ కెనాల్‌లో బయలుదేరిన ఓడ ఎర్ర సముద్రంలో ప్రవేశించింది.

వాతావరణం స్థంభించినట్టుగా ఉంది. ఉక్కపోస్తున్నది. ప్రయాణీకులు కొందరు తమ తమ క్యాబిన్స్‌ను వదిలి పై డెక్ మీద నిద్రపోతున్నారు

ఓడలోని ఇంజన్ దగ్గిర పనిచేసే సిబ్బందిమాత్రం మెలకువగా ఉన్నారు. ప్రయాణీకులందరూ గాఢనిద్రలో ఉన్నారు

ముసుగులో ఉన్న ఒక ఆకారం ముందుకు, అతిజాగ్రత్తగా నిద్రపోతున్న వాళ్ళను తప్పుకొంటూ కదిలింది శబ్దం కాకుండా పిల్లిలా వచ్చి ఓడ రైలింగ్‌ను పట్టుకొని వెనకభాగంలో నిల్చుంది.

ఓడ సముద్ర కెరటాలను చీల్చుకొంటూ ముందుకు పోతున్నది. అలా చీలి ఓడ వెనకభాగంవైపు మళ్ళీ కలుసుకొంటున్న కెరటాల మీద లేస్తున్న నురగలు, నక్షత్రకాంతిలో వింత అందాలను వెదజల్లుతున్నాయి

ఓడ జండాకర్రకు కట్టిఉన్న బ్రిటిష్ పతాకం వాలి ఉన్నది గాలి లేనందువల్ల.

ముసుగు ఆకారం చువ్వల్ని పట్టుకొని నిటారుగా నిల్చుని ఉన్నది.

ఉన్నట్టుండి, ఏదో నిర్ణయానికి వచ్చినట్టు చువ్వల మీదగా ముందుకు వంగింది దాదాపు సముద్రంలోకి దూకడానికి సిద్ధంగా ఉన్నట్టుగా ఉన్నది.

ముందుకు పడబోతున్న ఆ ముసుగు ఆకారాన్ని అకస్మాత్తుగా రెండు చేతులు బలంగా పట్టుకొని వెనక్కు లాగాయి. ఆ చేతుల్ని తప్పించుకొని కొంచెం దూరం జరిగింది ఆ ఆకారం. కాని ఆ ఆకారం మీది ముసుగుమాత్రం అతని చేతుల్లో ఉండిపోయింది.

కళ్ళప్పగించి ఓ క్షణం ఆమెను చూశాడు.

"ఏమిటీపని?" అన్నాడు ఆ యువతిని మందలిస్తున్నట్టు.

ఆమె అతనికేసి బెదురు చూపులు చూపింది.

అతను ఆమె భయాన్ని గమనించాడు. భయంతో వణుకుతున్న ఆమె అందమైన పెదవులను చూశాడు.

తలపాగాతో సాధారణమైన దుస్తుల్లో ఉన్న అతన్ని భారతీయుడిగా భావించింది.

"జీవితం విలువైనది. నువ్వు చాలా తెలివితక్కువపని చెయ్యబోయావు" అన్నాడు అతను

"కాని నా జీవితం మాత్రం విలువైంది కాదు. అయినా ఇవన్నీ నీకనవసరం. నువ్వెవరు నన్ను ఆపడానికి?" అన్నది ఆ అందమైన యువతి.

"నువ్వు ఆ పని చెయ్యడానికి వీల్లేదు."

"ప్లీజ్ నన్ను వదిలెయ్".

"నిన్ను వదలను. ఎందుకంటావా? వదిలేస్తే నువ్వు సముద్రంలోకి దూకేస్తావ్. ఆతర్వాత నేను నీవెనక దూకి, నిన్ను రక్షించి, హీరో కావాలనే కోరిక నాకు ఏమాత్రం లేదు."

"నువ్వు నన్ను రక్షించాలనే కోరిక నాకూలేదు."

"నీకు లేకపోవచ్చును. కాని నేను ఆ పనిచెయ్యక తప్పదు. నువ్వు సముద్రంలోకి దూకితే నావలో పెద్ద అలజడి రేగుతుంది. అలా జరగడం నాకిష్టంలేదు."

ఆమె గిర్రున తలతిప్పుకొన్నది. ఉసిగా ముందుకునడిచింది, రైలింగ్‌ను పట్టుకొని "ఇది నా జీవితం, నా ఇష్టం" అన్నది తనకు తనే చెప్పుకొంటున్నట్టుగా.

"జీవితం అమూల్యమైనది. దాన్ని ఇలా చిన్న చిన్న విషయాల అంతమొందించుకోవడం అవివేకం!"

హూఁ చిన్న విషయమా!" అంటూ ఒక్కసారిగా బావురుమన్నది.

కాళ్ళల్లో శక్తి లేనిదానిలా తూలిపోతున్న ఆమెను అతను పట్టుకున్నాడు. రెండు చేతులతో యెత్తుకొని, నిద్రపోతున్న వాళ్ళను దాటుకుంటూ వెళ్ళసాగాడు. మొదట ఆమె అతని పట్టునుంచి వదిలించుకొనే ప్రయత్నంలో పెనుగులాడింది చివరకు జారిపోయినట్టు, తోటకూరకాడలా అతని చేతుల్లో వేలబడిపోయింది.

సన్నగా, తేలిగ్గా ఉన్న ఆమెను అతను కారిడార్ నుంచి గదిలోకి అవలీలగా మోసుకెళ్లాడు అతి సున్నితంగా ఆమెను కుర్చీలో కూర్చోబెట్టాడు స్విచ్ ఆన్ చేశాడు. లైటు వెలిగింది. ఆమెను పరిశీలనగా చూశాడు తను ఊహించిన దానికన్నా అందంగా ఉన్నదనుకొన్నాడు ఆమె ఎదురుగా కుర్చీలోకూర్చున్నాడు.

ఇంత చిన్న వయసులోనే ఈమె ఇలాంటి అఘాయిత్యానికి ఎందుకు పాల్పడిందో



"నా విషయంలో నువ్వు అనవసరంగా కల్పించుకొన్నావ్ " ఆమె అతన్ని చూస్తూ విసుగ్గా అన్నది అంతకంటే కటువుగా అనలేకపోయింది.

"ఇంత దారుణమైన నిర్ణయానికి ఎందుకొచ్చావ్?"

ఆమె ఓక్షణం అతని ముఖంలోకి చూస్తూ మౌనంగా ఉండిపోయింది.

"నాకు చచ్చిపోవాలని ఉంది"

"ఇంత నాటకీయంగానా? ఎందుకో తెలుసుకోవచ్చునా?"

"ఇంతకంటె నేను చెయ్యగలిగిందేమీ లేదు కనక" అని చంపల మీదుగా కారుతున్న కన్నీరు తుడుచుకొన్నది

"నేను బాగా ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చాను అంతకంటే సులువైన మరో మార్గం నాకు కన్పించడం లేదు అన్నది మళ్ళీ.

"చావడమే సమస్యలకు పరిష్కారం కాదు. మరో మార్గం తప్పక ఉంటుంది కళ్ళముందు కటిక చీకటి ఉండవచ్చును. కాని అదే శాశ్వతంగా ఉండదు చీకటి తర్వాత వెలుగు రేఖలు తప్పక వస్తాయి రాత్రి గడిచాక ఉదయం ఉంటుందనే విషయాన్ని మర్చిపోకు".

"నా జీవితానికి వెలుగు లేదు, అంతా చీకటే!"

"ఎలా చెప్పగలవు? ఎవరూ భవిష్యత్తును గురించి ముందుగానే ఖచ్చిత మైన అంచనా వెయ్యలేరు. భవిష్యత్తే లేదనుకొనే మీలాంటివారి కోసం ఎంతో అందమైన జీవితం యెదురుచూస్తూ ఉండవచ్చు. భవిష్యత్తు ఊహించనంతటి గొప్పగా, థ్రిల్లింగ్‌గా ఉండవచ్చును" అన్నాడు.

కొంచెం ఆగి "నీ సమస్య ఏమిటో నాకెందుకు చెప్పకూడదు? మనిద్దరం కలిసి ఆ సమస్యను పరిష్కరించవచ్చును గదా?" అన్నాడు.

ఆమె తలెత్తి అతని ముఖంలోకి చూసింది.

అతని నల్లని కనుపాపల్ని, తిన్నగా ఉన్న కనుబొమ్మలనూ, అందంగా ఉన్న పెదవుల్నీ, సూది గడ్డాన్ని చూస్తుంటే అతన్ని అంతకుముందే చూసినట్టు లీలగా అన్పించి,

"నిన్ను యెక్కడో చూశాను" అన్నది.

"యెక్కడ?" ఖంగుతిన్నట్టు అన్నాడు.


"సౌత్‌యామ్టన్!" అని ఆలోచనలో పడింది

ఓడ బయలుదేరటానికి సిద్ధంగా ఉంది. సామాన్లు యెక్కిస్తున్నారు. వెళ్ళి పోతున్న వారికి, కొందరు చిరునవ్వుల్తోనూ, మరి కొందరు కన్నీటితోనూ వీడ్కోలు చెబుతున్నారు. ఆ ప్రదేశం అంతా కూడా జనంతో కిటకిటలాడుతోంది. ఆ జనంలో బిచ్చగాళ్ళ నుంచి, తూర్పుకు వెళ్తున్న సైనికులు కూడా ఉన్నారు. అప్పుడే తను అతన్ని చూసింది. అతడు భారతీయుడిగా కన్పించాడు. అతను శాంతిగా నిల్చుని ఉన్నాడు. ఇతరులలో కన్పించని ఆత్మవిశ్వాసం ఏదో అతనిలో తన ప్రత్యేకంగా కన్పించింది. ఓడ బయలుదేరుతుండగా అతను చివరివాడుగా క్రింది డెక్‌లోకి యెక్కాడు, అతను ఓడ మిస్ అవుతాడేమోనని తను భావించింది. కాని అతడు తనకు కావాల్సిన దానిని సాధించగల సమర్థత అతనిలో తనకు కన్పించింది.

ఆమె మళ్ళీ అతనికేసి చూసింది.

అతని కనుబొమ్మలు ముడిపడి ఉన్నాయి. భారతీయుడిలా కన్పిస్తున్న అతను అంత మంచి ఇంగ్లీషు మాట్లాడటం ఆమెకు ఆశ్చర్యాన్ని కలిగించింది. అతను మాట్లాడే ఇంగ్లీషులో కూడా భారతీయత ఉట్టిపడుతుంది.

ఆమె ఆలోచనలు పసికట్టినట్టుగా చిరునవ్వు నవ్వి అన్నాడు—" మనిద్ద



మురళీమోహన్ సమర్పించు
జయభేరి ఆర్ట్ మూవీస్
తప్పక చూడండి!
పిచ్చిపంతులు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: రాజచంద్ర
నిర్మాత: మాగంటి వెంకటేశ్వరరావు
సంగీతం: చక్రవర్తి
రిలీజ్: వి.యం.సి

రం ఒక ఒప్పందానికి వద్దాం!"

"ఏమిటది?"

"నువ్వు ఈ రాత్రి ఆత్మహత్యకు ప్రయత్నించిన విషయం నేను మర్చి పోతాను. అలాగే నువ్వు నన్ను సౌత్‌యామ్‌ప్టన్‌లో చూసినట్టు మర్చిపోవాలి!"

"యెందుకూ?"

"నువ్వు ఆత్మహత్యకు పూనుకోవడం మా వాళ్ళకు తెలియకూడదని నువ్వు కోరుకుంటున్నావు కనుక!"

"నో! నో! మా బాబాయికి తెలియకూడదు. తెలిస్తే మండి పడ్తాడు. ఇంకా...." అంటూ మధ్యలోనే ఆగిపోయిన ఆమె ముఖంలో భయం స్పష్టంగా కన్పించింది.

అతను ఆమె ముఖంలోకి పరిశీలనగా చూశాడు. బుగ్గ యెర్రగా కంది ఉండటం కన్పించింది.

"నిన్నెవరు కొట్టారు?" ఆశ్చర్యంగా అడిగాడు.

యాంత్రికంగా ఆమె చెయ్యికందిన చంపను కప్పివేసింది. చూపులు కిందకు వాలాయి.

ఒక్క నిముషం ఆమె మౌనంగా ఉండిపోయింది

"నా పరిస్థితిని అర్థం చేసుకోలేవా? మా బాబాయి అంటే నాకు భయం. రాత్రి బెత్తంతో కొట్టాడు" అన్నది అమాయకంగా.

ఆమె కళ్ళలో నీరు తిరిగింది.

"అసలు ఏంజరిగిందో చెప్పు. నీ పేరేమిటి?" కొంచెం ముందుకువంగి అనునయిస్తూ అడిగాడు.


ఆమె సమాధానం ఇవ్వలేదు.

"నువ్వు చెప్పకపోతే నేనే తెలుసుకోవాల్సి వస్తుంది"

"నో! నో! ఆ పని మాత్రం చెయ్యొద్దు. ఆ సంగతి మా బాబాయి హార్వేకి తెలిస్తే. . . "

"హార్వే ఆరాన్ మీ బాబాయా?" మధ్యలోనే అందుకొని ఆశ్చర్యంగా అడిగాడు.

"మా బాబాయి మీకు తెలుసా? ప్లీజ్! ఈ విషయం ఆయనకు చెప్ప



కండి".

"నిన్ను అతను కొడతాడా ?" ఆశ్చర్యంగా అడిగాడు.

"బాబాయికి ముక్కుమీదే కోపం ఉంటుంది. బహుశా ఇండియాలో... చాలాకాలం ఉండటం వల్ల ఆయన లివర్ దెబ్బ తిన్నదనుకొంటాను.. ఏమైనా... నన్ను ఆయన మొదటినుంచీ అసహ్యించుకొంటూనే ఉన్నాడు".

"అసహ్యించుకొంటాడా ? ఎందుకూ?"

"మా అమ్మ నాన్న చనిపోయారు అతనికి ఒక గుదిబండగా తయారయ్యాను".

" బాబాయితప్ప నీ బాధ్యత తీసుకొనే వాళ్ళెంకెవరూ లేరా?"

"నాన్నకు దూరపు బంధువులు ఉండి ఉండొచ్చును కాని ఇప్పుడు బాబాయికి నా సహాయం అవసరమయింది"

"ఏమిటో సహాయం నువ్వు చేసేది మీ బాబాయికి?"

"ఆయన రాస్తున్న పుస్తకం నేను ఫెయిర్ కాపీ చేస్తున్నాను. అందుకే ఆయనకు నామీద తరచుగా కోపం వస్తోంది".

"అదేమిటి? ఫెయిర్ కాపీ చేస్తుంటే కోపం ఎందుకూ?" అతని కంఠంలో తన ప్రశ్నలకు సమాధానం ఇచ్చి తీరాలన్న ఆజ్ఞ ధ్వనించింది.

"అతని రాత గజిబిజిగా ఉంటుంది. హైగా పిండీ, ఉర్దూ మాటలు మధ్య, మధ్యలో ఉంటాయి. అందుకే మధ్య మధ్య ఫెయిర్‌లో తప్పులొస్తుంటాయి. ఆ తప్పులు చూడగానే బాబాయికి కోపం వస్తుంది".

అతని దవడలు బిగుసుకున్నాయి.

"అర్థం అయింది" అన్నాడు అతను.

"ఏమిటి?"

"నువ్వు ఆయన పనికి ఉపయోగపడుతున్నావు. అందుకే నిన్ను ఇండియాకు తీసుకెళ్తున్నాడు".

"అవును! అసలు నాకు ఈ ప్రయాణం ఇష్టంలేదు. ఇదేకాదు. మా బాబాయితో ఎక్కడికీ వెళ్ళాని ఉండదు అందుకే నేను ఎంతో ప్రాధేయపడ్డాను. అయినా వదల్లేదు "

అతను ఓ క్షణం మౌనంగా ఉన్నాడు.

"నీ క్రిస్టియన్ పేరు ఏమిటి?"

"సీత!"

అతను ఉలిక్కిపడ్డట్టుగా చివ్వున తల ఎత్తి ఆశ్చర్యంగా చూశాడు అతని కనుబొమ్మలు కొద్దిగా కదిలి ఆగాయి.

"హిందువుల పేరు! అంతేకాదు సీత భారతీయులకు ఆరాధ్య దేవత స్త్రీలకు ఆమె ఆదర్శమూర్తి. పతివ్రతల పేర్లు చెబుతున్నప్పుడు ఇండియన్స్ ముందు సీత పేరును చెబుతారు. ఆమె చరిత్ర హిందూజాతి గర్వించతగింది"

"నిజంగా? అయితే నేను ఆ పేరుకు తగను." తనకు తనే చెప్పుకొంటున్నట్టుగా అన్నది సీత

"నీ పేరును సార్థకం చేసుకోవడానికి ప్రయత్నించు. అది సరే! నీకు ఈ పేరు ఎందుకు పెట్టారు?"

"నేను భారతదేశంలో పుట్టాను మానాన్న బెంగాల్ లైట్ బ్రిగేడ్‌గా పనిచేస్తూ ఉండేవాడు "

"నువ్వు అక్కడకు చేరాక నీకు నీ స్వంతదేశం వచ్చినట్టు అనిపిస్తుంది"

"ఏమో! నాకు తెలియదు. నువ్వంటున్నావు కనక కరక్టే కావచ్చు"

"అవును! అక్కడ దిగగానే నేను చెప్పింది కరెక్ట్ అని నీకు తప్పక అనిపిస్తుంది. మీ బాబాయి హైదరాబాద్ వెళ్తున్నాడు. అవునా?"

"నీకెలా తెలుసు?"

అతను సమాధానం ఇవ్వలేదు.

"నువ్వు నేను అడిగిన మాటకు సమాధానం ఇవ్వలేదు".

"ఏమిటి?"

"అదే నన్ను సౌత్‌యామ్‌ప్టన్‌లో చూచినట్టు ... ఇక్కడ డెక్ మీద కలుసుకొన్నట్టు... . మర్చిపోవాలి.. "

ఆమె ఆశ్చర్యంగా అతని ముఖంలోకి చూసింది

"మనం మళ్ళీ కలుస్తామా?" సీత అడిగింది, ఆశ్చర్యం నుంచి పూర్తిగా బయటపడకుండానే.

"తప్పక కలుస్తామనే ఆశిస్తున్నాను ఈసారి నేను నిన్ను సంతోషంగా నవ్వుతూ చూడాలి ధైర్యంగా ఉండాలి. నీ పేరును సార్థకం చేసుకోవాలి. సీత

పిరికిది కాదు."

"అది అసాధ్యం!"

"కొన్నిరోజులు పోతే నీ అభిప్రాయం సరైంది కాదని నువ్వే తెలుసు కొంటావ్. సరే! నాకు ఒక మాట ఇవ్వాలి ... అదే ప్రామిస్ చెయ్యాలి"

"ఏమిటా ప్రామిస్?"

"ఏ పరిస్థితిల్లో కూడా నువ్వు ఇంతకుముందు చెయ్యబోయిన తెలివి తక్కువ పని మళ్ళీ చెయ్యకూడదు."

"ఎందుకు చెయ్యకూడదు? ఈ జీవితం నేను కోరుకుంటే రాలేదు. నా జీవితం నా ఇష్టం. నాకు జీవించాలని లేనప్పుడు "

"మీనాన్న నీకు సీత అని పేరు పెట్టినప్పుడు నువ్వింత పిరికిదానివిగా తయారవుతావని అనుకొని ఉండడు " ఆమె మాట పూర్తి కాకుండానే మధ్యలో అందుకొని అన్నాడు "నీ కర్మ నుంచి నువ్వు పిరికితనంతో పారిపో ప్రయత్నించడాన్ని మీ తల్లిదండ్రులు కూడా తప్పక నిరసించేవారని నా నమ్మకం!" అన్నాడు మళ్లీ.

"మా బాబాయి వల్ల నాకు కష్టాలు రావడం, నా కర్మ అని ఎందుకను కొంటున్నావ్? మా అమ్మ నాన్న బ్రతికిఉంటే నాకీ కష్టాలు వచ్చేవి కావు. అందుకే చచ్చిపోయి వాళ్ళ దగ్గరకు..."

"వెళ్ళాలనుకొంటున్నావ్!"

"అవును!"

"అది జరగకపోవచ్చు నువ్వు ఆత్మహత్య చేసుకొంటే మళ్లీ జన్మించాల్సి ఉంటుంది. ఆ జన్మలో ఇంతకంటే ఎక్కువ కష్టాలు అనుభవించాల్సి రావచ్చు "

"మీరు పునర్జన్మ గురించి మాట్లాడుతున్నారా?" సీత అడిగింది.

"అవును? పునర్జన్మ సిద్ధాంతాన్ని భారతీయు లందరూ నమ్ముతారు. కర్మ సిద్ధాంతం గురించి తెలుసుకున్న తర్వాత నీకూ ఆ నమ్మకం కలుగుతుంది."

"నేను నీ మాటలు నమ్మను".

"కొంతకాలం తర్వాత నేను చెప్పింది నిజం అని నువ్వే అంటావు. షర్తు పెడ్తావా?"



"షర్తు పెట్టడానికి నాదగ్గిర ఏమీలేదు. మా బాబాయి నాకు డబ్బు ఇవ్వడు"

తను ఇండియాకు బయలుదేరేముందు, బాబాయిని కొత్తగాను కొనుక్కోవడానికి డబ్బు అడిగి తిట్లు తిన్నది ఆ డబ్బు కూడా తనదే అయినా ఇవ్వడు.

"బాబాయ్! ఇండియా వేడి దేశం. నాకున్న దుస్తులు ఆదేశంలో పనికి రావు" తను నసుగుతూ అన్నది.

"మీ నాన్న చచ్చిపోయేముందు సంపాదించిన ఆ కొద్ది డబ్బు నీ పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో వేశాను నీ భవత్తును దృష్టిలో పెట్టుకొనే అందులో నుంచి ఒక్క దమ్మిడీ కూడా తియ్యను. నేను శాశ్వతంగా ఉండను. ఇకపోతే నేను కష్టపడి సంపాదిస్తున్న డబ్బును అనవసరమైన వస్తువుల కోసం ఖర్చు చెయ్యలేను" సమాధానం ఇచ్చాడు తనకు హార్వే

కొంచం ఆగి బాబాయి తన ముఖంలోకి చూశాడు. తనకు ఏంచెప్పాలో తోచలేదు.

"నీకు పెళ్లి అయేంతవరకు ఎవరో ఒకరిమీద నువ్వు ఆధారపడక తప్పదు. నీ పెళ్లి కాకముందే నేను చస్తే, నీపేర బ్యాంకులో ఆమాత్రం డబ్బు అయినా లేకపోతే ఆకలితో మాడి చస్తావు."

తనకు బాబాయి ఎప్పుడు డబ్బు అడిగినా ఇదే లెక్చర్ ఇస్తాడు. అతని మాటల్లో తన తండ్రిమీద అతనికి ఏమాత్రం గౌరవం లేదని తనకు అన్పిస్తుంది. కారణం తన తండ్రి డబ్బు బాగా సంపాదించలేదనే అని తనకు అన్పిస్తుంది

అతని మాటలు వింటుంటే.

తన తండ్రి ఇండియా ఉద్యోగంలో సంతృప్తి లేకనే తిరిగి ఇంగ్లాడు వచ్చాడు. తనకున్న పొలంలో వ్యవసాయం చెయ్యాలనుకొన్నాడు. ఆ పనిలో పరిజ్ఞానం లేనందువల్ల అదీ సరిగ్గా చెయ్యలేకపోయాడు.

ఆ చిన్న ఊళ్లో తన తండ్రికి ఎంతో గౌరవం ఉండేది. పెద్దగా డబ్బు లేకపోయినా రోజులు సంతోషంగా గడిచిపోయాయి. ఆయనకు భార్య అంటే అమితమైన ప్రేమ ఆమెకు ఇండియా వదిలెయ్యడం ఇష్ట పడలేదు. ఆ విషయాన్ని తల్చుకొని బాధపడుతూ ఉండేవాడు. ఎప్పుడూ ఇండియాలోని తన స్నేహితుల్ని తల్చుకొంటూ ఉండేవాడు

ఆయన గుర్రాల్ని పెంచేవాడు. శీతాకాలంలో భార్యాభర్తలు ఇద్దరూ గుర్రాలమీద వేటకు వెళ్లేవారు

అప్పుడప్పుడు ఇంగ్లండు వెళ్ళేవారు ఖర్చుకు వెనకాడేవాడు కాడు తన తండ్రి డబ్బంటే అతనికి వ్యామోహం లేదు తన ఇల్లు ఎప్పుడూ నవ్వులతో ప్రతిధ్వనిస్తూ ఉండేది తను తల్లిదండ్రులుపోయి, బాబాయి దగ్గరకు వచ్చినప్పుడు గాని తన పోగొట్టుకొన్న దేమిటో, అది ఎంత విలువైనదో అర్థం కాలేదు

తన బాబాయి ఇండియాలో జడ్జిగా పనిచేశాడు. అందువల్లనేనేమో అతను అందర్నీ క్రిమినల్సుని (అపరాధుల్ని) చూసినట్టు చూస్తాడు తనను కూడా అలాగే ట్రీట్ చేస్తాడు

బాబాయికి ఆడవాళ్లంటే గిట్టదు తన ఇంట్లో ఆడవాళ్లకు ప్రవేశంలేదు, అందుకే అతను పెళ్లికూడా చేసుకోలేదు, తప్పని పరిస్థితుల్లో తనకు ఆశ్రయం ఇవ్వాల్సి వచ్చింది.

తను తెలివైనదనీ, తన పనికి ఉపయోగిస్తుందనీ భావించడం వల్ల ఈ మాత్రంగానైనా తనను చూస్తున్నాడు.

తను తప్పులు చేస్తున్నప్పుడల్లా తిట్టేవాడు. ఇప్పుడు కొట్టడం కూడా ప్రారంభించాడు.

తన తల్లిదండ్రులు ఏనాడూ తనమీద చెయ్యి ఎత్తలేదు.

ఒకటి రెండుసార్లు ఎదురుతిరిగింది. ఫలితంగా ఎక్కువ దెబ్బలు తిన్నది. తను ఏడుస్తుంటే చిరాకుపడేవాడు. తన టైం వేస్టుచేస్తుందని తిట్టేవాడు. ఆతర్వాత నుంచి అతనితిట్లనూ, దెబ్బల్నీ మౌనంగా మూగపశువులా భరించసాగింది.

(ఇంకావుంది)



ప్రేమించడం ఓ ఆర్ట్!

ఓ అందమైన అమ్మాయిని ఓ అబ్బాయి ప్రేమించగలిగాడూ అంటే ఈ ఆర్ట్‌లో బ్యాచ్‌లర్ డిగ్రీ వచ్చిందన్నమాటే!

ఆ అమ్మాయి కూడా ఆ అబ్బాయిని ప్రేమించే స్థితికి ప్రణయ రథాన్ని ముందుకు లాక్కొచ్చాడూ అంటే ఈ ఆర్ట్‌లో అతగాడు మాస్టర్ డిగ్రీ సంపాదించినట్టు లెక్క!

ప్రేమ ఇచ్చి - పుచ్చుకోవడమే కాక ఆ ప్రేమ పెళ్ళికి దారితీయడం, ఆ పెళ్ళికి పెద్దలు వ్యతిరేకిస్తే "బ్రతికితే కలిసే బ్రతుకుతాం చస్తే కలిసే చస్తాం ఒంటరి బ్రతుకు బ్రతికే సమస్యే లేదు" అని చూయింగ్‌గమ్ డైలాగులు స్థాయికి వారు ఎదిగారంటే ఈ వారు డాక్టరేట్ సంపాదించినట్టే

ఇంతకూ ప్రేమించడ ప్రేమింపబడుట యెలా. ప్రేమ హారాన్ని పెళ్లి వరకు తీసుక మెలా? అన్నది ఏ కళాశాల బోధించరు. పెద్దబాలశిక్షలోను చె అయినా ప్రేమ పాఠశాలలో మాస్టరు గిరి వెలగబెట్టిన అప్పా వారు కొన్ని చిట్కాలు సెలవి ఎవరికి? అన్న సందేహం రా గోపి, కృష్ణ, మోహన్, మూ నలుగురు కాలేజీ విద్యార్థులకు. ఆ ప్రేమ పాఠాలు ఇవి :

1) ఆడపిల్ల ఎప్పుడూ ఏది



"వరకట్న సమస్య పరిష్కారమవ్వాలంటే ప్రేమ వివాహాలు పెరగివలసిందే".

—ఓ "ప్రేమపూజారి" ఉవాచ

వాణ్ని ప్రేమించదు. ఆడదాని మనసు దోచుకోవాలంటే వెంట బడగూడదు. ఎదట బడాలి నువ్వులేనిదే బతకలేనని తెలియజేయాలి.

2) రోడ్డుమీద ఓ ఆడపిల్లని చూసి పళ్ళికిలిచ్చి తప్పుకుంటే ఎప్పుడోప్పుడు పళ్లు రాల్తాయి గాని ప్రేమ పండదు.

అందువల్ల ఉంటున్నది అద్దె ఇల్లయితే ప్రక్క వాటాలో ఓ అందమైన ఆడపిల్ల దిగేటట్లు చూడండి కాదూ సొంత ఇల్లయితే ఇంటి వాళ్ళబ్బాయిగా కొన్ని ప్రత్యేక సదుపాయాలుంటాయి గనుక మీ ఇంట్లోనే ఓ వాటా అద్దెకివ్వండి

3) మీ ఇంట్లో పోర్షను ఖాళీగా లేదనుకోండి అదొక పెద్ద ప్రొబ్లమ్‌గా మీకు కనిపించవచ్చు కాని అది అసలు సమస్యేకాదు ఎందుకంటే ఓ అమాయక చక్రవర్తి ఆ ఇంట్లో అద్దెకుంటూ వుండవచ్చు ఆ ఇంట్లోకి వచ్చిన తర్వాత అతడికి జలుబు చేయవచ్చు

"కళాదృష్టి వుంటే కాలేజీల్లోనే గాదు కిటికీల దగ్గరా కనపడతారు కన్నెపిల్లలు"

--ఓ ప్రేమ కుమారుని సమాధానం!



లేదా కాలి చెప్పయినా పదే పదే తెగి పోతూ వుండవచ్చు అదొక కకునంగా చూపెట్టి అతడిచేత ఇల్లు ఖాళీ చేయించ డానికి కృషి చేయండి అదే కాదు అతడి దృష్టిలో ఓ రౌడీ వెధవలా పోజులు పెట్టండి. పెళ్ళయిన వాడెవడూ ఈ పోరు భరించలేడు కాని ఒకటి మాత్రం గుర్తుంచుకోండి- ఇరుగు పొరుగు వారికి డిస్టర్బెన్స్ క్రియేట్ చేసినా, వారిదృష్టిలో జులాయి వెధవగా ముద్రపడినా పుట్టగతులుండవు,

"ప్రేమించుకోవడానికే 'పిల్ల' దొరక లేదుగాని 'పెళ్ళి' వరకెళ్ళాడు పోటు గాడు"

—ఓ బ్యాచులర్ వాపు





"నన్ను ప్రేమించమని ఆడపిల్లలు నడిపిల్లో నిల్చోరురా ప్రక్క ఇళ్ళలో. ముందు ఇంట్లో, వెనకఇంట్లో వెదకండ్రా!"

—ఓ "ప్రేమ పిపాసి" సలహా!

4) ఎలాగయితే నేం కష్టపడి పక్క వాటా ఖాళీ చేయించారు గదా- ఇహ ఇప్పుడు ప్రారంభమవుతాయి అసలైన మీ కష్టాలు, ఆ వాటాలో దిగడానికి రకరకాల వారు పోటీ పడుతుంటారు,

వాళ్లో పెళ్ళికాని అందమైన అమ్మాయిలు ఏ కుటుంబంలో వున్నారో గుర్తించి వారే ఆ వాటాలో దిగేలా చూడటం. మిగతావారు దిగకుండా చూడటం మీబాధ్యత, అందుకు మీరేం చేయాలో తర్వాత చెప్తాను,

5) ఎలాగైతేనేం ఓ అందమైన అమ్మాయి మీ ప్రక్కవాటాలో అద్దెకు దిగింది. ఆమె ప్రేమను సంపాదించడమెలా? అని బుర్ర బద్దలు చేసుకుం

"కాలేజీ కుర్రాళ్ళకి ఇల్లు అద్దెకిస్తే ఇహ మన కాపురాలు చెప్పుకోనక్కర్లా"

ఓ అప్పారావు గోడు...





టున్నారా? దోంట్ వర్రీ-ఆమె దృష్టిలో ఓ హీరోలా కనపడండి,

6) అంతకన్నా షార్ట్‌రూటు చెప్పమన్నారా—ముందుగా ఆ అమ్మాయి తల్లి అభిమానాన్ని సంపాదించండి అంటే ఆ అమ్మగార్ని "కాకా" పట్టండి లేదా ఆ అమ్మాయి తండ్రి "కాళ్లు" పట్టండి.

7) మరో విషయం- ఈ ధ్యాసలో పడి ఆ అమ్మాయి కుటుంబం ఏమైనా

ఇబ్బంది పెడుతున్నారేమోనని గమనించడం మరవకండి. ఒకవేళ అటువంటి ఇబ్బందులే ఎదురవుతుంటే ఆ అమ్మాయి హృదయంలో పాగా వేయడానికి అంతకన్నా గొప్ప అవకాశం మరొకటుండదు. "మీ సేవే మాకర్తవ్యం" అన్నట్టు సేవ చేసి తరించండి.

8) అసలు విషయం మర్చిపోయాను. ఈ అమ్మాయి విషయంలో మీకు పోటీదార్లు ఎక్కువుంటారు- ప్రత్యేకించి





"రోమియోలు ఆడపిల్లలకి బాడీగార్డుల్లా వుంటారు- బాగానే వుంటుంది కానీ పెళ్ళిలోకూడా ప్రత్యక్షం కావడం ఇబ్బందిగా వుంటుంది."

— ఓ "సీత" ఆవేదన।

మీ స్నేహితుల్లో, వారు ఆ అమ్మాయి కోసం మిమ్మల్ని చూడాలనే వంకతో పదే పదే వస్తుంటారు, బివేర్!

9) క్షమించాలి- నేనెవర్నా? అప్పలకొండని, అంటే మంగల్ని!

అప్పలకొండ సలహాలు విన్న నలుగురు కాలేజీ ఆ కతాయి అబ్బాయిలు ఓ

అమ్మాయితో సాగించిన ప్రేమా యణమే శ్రీ భ్రమరాంబిక ఫిలింస్‌వారి "రెండు జెళ్ళ సీత" చిత్రం.

ఇంతకీ ఆ అబ్బాయిలు తమ ప్రేమకో సక్సెస్ అయ్యారా? చెప్పు దెబ్బలు తిన్నారా? అన్న ప్రశ్నలకు సమాధానమే "రెండు జెళ్ళ సీత" తమ ప్రేమను పండించుకోవడానికి వారు చేసిన చిత్రవిచిత్రమైన పనులకు రస మయ రూపకల్పనే "రెండు జెళ్ళ సీత"

నలుగురు రోమియోలు- ఓ అమ్మాయి మధ్య నడచిన ప్రేమకథ "రెండు జెళ్ళ సీత"

కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు విధిగా చూడవలసిన చిత్రం "రెండు జెళ్ళ సీత"

పిల్లలున్న తల్లిదండ్రులు- ప్రత్యే కించి ఆడపిల్లలున్న తల్లిదండ్రులు విధిగా చూడవలసిన చిత్రం "రెండు జెళ్ల సీత"

అద్దె ఇళ్ళలో వుంటున్నవారు పడే అగచాట్లకు మనోహర రూపకల్పన-

'రెండు జెళ్ల సీత'

తెర వెనుక

నిర్మాత · కె. కేశవరావు

రచన-దర్శకత్వం · జంధ్యాల


కెమెరా · గోపాలరెడ్డి.

సంగీతం రమేష్‌నాయుడు.


పాటలు : వేటూరి.

తెరపై

★ అల్లురామలింగయ్య
★ సాక్షిరంగారావు
★ పుష్పలత
★ సుత్తివీరభద్రరావు
★ సుత్తివేలు మరియు నరేష్
★ సుధాకర్
★ ప్రదీప్
★ రాజేష్
★ శుభాకర్
★ మహాలక్ష్మి



శ్రీ శ్రీ పదబంధ ప్రహేళిక-3



ఆధారాలు...అడ్డము

1 ఈ కేబినేట్ మేకర్‌ని వడ్రంగి అనకూడదు 3 ఒకానొక కాలం
రిసిన దిరిసెనలో వెనుకటి భాగ్యం 7 నడిచేది నాలుగోవంతు. 8. తార
ుద కాదు) 10 వెన్నెలతో పోలుస్తారు (తలకిందులు) 11 రీతికి మారు
12. సరస భూపాలీయంలో నలిగిన అభిరుచి 14 విలాసం చిరునామా
16. పరమ భాగవతోత్తముడు 18 పడితే కడతేరినట్లే 20 తోకతెగిన
ంత సంఖ్య. 21 వంచనాశిల్పి 22 బంధించు (తలకిందులు) 24.కొండకి
,? 25 దూరపు కొలత 27 ఒక పండుగ 28 ఇంకొక పండుగ

నిలువు

1. ఊపిరి లేని రూపు 2 సగటు మనిసిలో చీకటేనా? 3. వింటే
వవదే వినాలి. 4 చెవికి పని చెప్పరు 6 వడిగా 7. కష్టం ఇతనిది,
ం కామందుది 9. తీక్షణమైన సంవత్సరము 11 గంగకద్దరి 13 పొలి
ున్న ఊతపదం 15 నోటి దురుసుతనం అందామా? 16. యుద్ధానికి
ం. 17. అభినయ విశేషం. 18. —తనం హర్షించదగనిది. 19.రహస్యం
అయోమయం. 23. ఉన్నారా అనే జబ్బు. 24 రామదాసు 26. పై.

మార్చి నెల పజిల్‌కి సొల్యూషన్

అడ్డము

2. కస్తూర్‌బా 5. మరునాడు 7 కాపాడుట 9 నది 11 పద 12 పువ్వు 13 మీనాక్షి 15. లత 17. హమాం 18. తిట్టు 19 డిపో 21. సమాజం 23 వారం 24 రంకు 26 నాట 27. కాటోలును 29. అవకాయ 30 తిక్కన

నిలువు

1 చిరునవ్వు 2 కడు 3. బావా 4 విడుదల 6. నాడి 8 పాప 10 లూనా 12. పుత్తడి 13 మీమాంస 14 క్షితిజం 16 తగరం 20. పోరంబోకు 22. మాసం 23 వాడుకాలు 25 కులు 26 నావ 28. నుతి 29 అన.

విజేతలు

తనికెళ్ళ కృష్ణవేణి, కాకినాడ, ఆర్ శ్రీమన్నారాయణ, నల్లగొండ; ఎ. నరశింహారావు, నెల్లూరు, పి. లక్ష్మి, హైదరాబాదు-28, పి. బాలసుబ్రమణ్యం కొపిగి; కె. యస్. రామారావు, విజయవాడ-12, టి. వేణుగోపాల్, బెంగుళూరు ఎమ్. సునందలక్ష్మి, ఇబ్రహీంపట్నం, కె జి. జయరామరెడ్డి, కర్నూలు, ఎస్ కె రామారావు, నల్లగొండ, వి. ధర్మాంబ, భీమవరం, అంగం వెంకటసుబ్రమణ్యం హైదరాబాదు; టి. వెంకట అప్పారావు, పాల్వంచ, ఆర్ వెంకటేశ్వర్లు, హైదరాబాదు, ఎన్. ప్రసాద్, హైదరాబాదు, పి. పద్మజ, హైదరాబాదు, టి.వి. శేషగిరి రావు, బొంబాయి; సి. వెంకటేశ్వరరావు, న్యూ పాల్వంచ, బి బి.ఆర్. కృష్ణమూర్తి, పెక్కులి, నరేంద్ర వుదయలక్ష్మి, గుంతకల్

గమనిక : 1. ప్రతినెలా మాకు పజిల్ 25వ తారీఖులోగా చేరాలి

2. విడి కాగితంపై గళ్ళు గీసి నింపవద్దు- సంచికలోని పజిల్‌నే వాడాలి. కొట్టివేతలు వుండరాదు

- నూతన శీర్షిక ప్రారంభం -

ఇదీ మన ప్రపంచమే

........సిస్సో......

ప్రశాంత వాతావరణం... విశాలమైన పచ్చిక బైలు... ఆ వూరి పేరు సిస్సో. .

నగరపు హడావిడికి, గోలకి కొన్ని మైళ్ళ దూరంలో వున్న గ్రామం అది. రోజూలాగే ఆ సాయంత్రంకూడా ఆ వూరి పిల్లలు ఆ పచ్చికలో ఆనందంగా ఆడుకుంటున్నారు

ఆట, ఆనందం నవ్వులు . కేరింతలు కాలుష్యంలేని మనోస్థితి యివన్నీ జీవన సౌందర్యపు ప్రతీకలు సంతోషసాగర కెరటాల్లా ఆ పచ్చికలో ఆడుకుంటున్న ఆ పసివాళ్ళకి రాబోయే ప్రమాదం చూచాయగానేనా తెలియదు. అందరూ యించుమించు ఏడేళ్ళలోపు వాళ్లే ఆట, జీవితం వొకటేనని భావించే పసివయసు వాళ్లే

అస్తమిస్తున్న సూర్యకాంతి ఆ పచ్చికతో దాగుడుమూత లాడుతోంది మబ్బు అడ్డొచ్చినప్పుడు నీడ, మబ్బు తొలగ్గానే వెలుగు . ఆ మబ్బు అలాంటిదే అనుకున్నారు ఆపిల్లలు కానీ యీ మబ్బు దట్టమైన చీకటిని కమ్మటంవల్ల వో క్షణం ఆట ఆపి తలెత్తి పైకి చూశారు. కొంచం విచిత్రంగా కనిపించిన మబ్బుని మరో అరక్షణం చూశారు ...అంతే ఆతర్వాత ఏంజరిగిందో వాళ్ళకి తెలియదు

అంత వరకూ గాలిలో పయనించిన ఆ అణుమేఘం ఆ పచ్చికని దాటివెళ్లే సాంద్రతలేక విడిపోయి ఆ పిల్లలున్న పరిసరమంతా, సిస్సో గ్రామంమీద వర్షంలా కురిసింది అరక్షణం క్రితంవరకూ అల్లిబిల్లిగా అమాయకంగా ఆడుకుంటున్న ఆ పసివాళ్ళలో చాలామంది అక్కడికక్కడే మరణించారు. కొందరు ఆ తర్వాత చాలా రోజులకి హాస్పిటల్‌లో ఎన్నో అవకరాలతో కోలుకున్నారు.

లలిత్

అంతవరకూ అంతగా గుర్తింపులేని సిస్వా గ్రామానికి యీ ప్రమాదంతో ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యం లభించింది. అన్ని పత్రికలూ సిస్వా గురించి వ్రాశాయి యీ ప్రమాదం గురించి రాశాయి. ఎన్నో రంగాలకి చెందిన ఎందరో నిపుణులు సిస్వాకి పరిగెత్తుకొచ్చారు. పరిశోధనలు అంచనాల తర్వాత చాలా దారుణమైన విషయాలు, వాటితోపాటు కొన్ని పచ్చినిజాలు వెలుగులోకి వచ్చాయి.

జరిగిన ప్రమాదంవల్ల సిస్వా గ్రామ ప్రజలకి ఏర్పడిన నష్టంలో కొన్ని మాత్రమే యీ కిందివి సిస్వా గ్రామంలోని సగంపైగా భూమి కొన్ని దశాబ్దాల వరకూ వ్యవసాయానికి పనికిరానంతగా కలుషితమై పోయింది. ఇంతుమించు ఆ గ్రామంలోని పిల్లలందరి ముఖాలమీద జీవితాంతం చెరగని, మాసిపోని మచ్చల్లాంటి మచ్చలు ఏర్పడ్డాయి చనిపోయిన వారు చనిపోగా కొందరికి అంగ వైకల్యం, గుడ్డితనం వచ్చాయి ఇంక ఆడవారిలో గర్భిణి స్త్రీలకి ఎటువంటి పిల్లలు పుడతారో చెప్పలేం అన్నారు పరిశోధకులు. ఒకవేళ పుట్టిన శిశువు ఆరోగ్యంగా ఆ క్షణాన వున్నా, వుత్తరోత్రా ఆ శిశువుకి భయంకర వ్యాధులు వ ప్రమాదం లేకపోలేదు అన్నారు యీ ప్రమాదంవల్ల కొన్ని దశాబ్దాల అనంతర మేనా ఆ గ్రామవాసులు కేన్సర్ లాంటి దారుణమైన రోగాల వాతపడే ముప్పువుంది. కొది క్షణాల్లో జరిగిన ఆ ప్రమాదం యీ రకంగా సిస్వా గ్రామానిక తటికీ జీవితాంతం మిగిలే భయాన్ని మిగిల్చింది. మానవజాతి అంతా భయ భ్రాంతమైన యీ ఆధునిక ప్రమాదం ఎలా జరిగింది? ఎందుకు జరిగింది? అన్నది వేరే కథ

మానవ జీవితంలోని ప్రతి అదనపు సౌకర్యానికి అదనపు శక్తి కావాలి శక్తికి యింధనం కావాలి. నేటి అధునాతన జీవన వ్యాపారంలో అణుశక్తి అన్నింటికన్నా బలమైన పాత్ర వహిస్తోంది సిస్వాకి కొన్ని మైళ్ళదూరంలో వో నగర శివార్లలో యిలాంటి అణుయింధన కేంద్రం వుంది ఆ కేంద్రంలోని అవ కతావకతవల్ల ప్రమాదవశాత్తు యీ అణుమేఘం వాతావరణంలోకి ప్రవేశించింది. సాంద్రత వున్నంత దూరం ప్రయాణించింది సిస్వా మీదకి వచ్చేటప్పటికి గాలిలో నిలిచే శక్తి నశించి ఆ గ్రామంమీదకి దూకింది సిస్వా గ్రామం మీద కాకుండా, జనంలేని ఏ యడారిమీదో, అడివిలోనో యీ అణుయింధనం ప వుంటే యీ ప్రమాదం పదిమంది దృష్టికి వచ్చివుండేది కాదు. అటువంటి ఆశతోటే అణుయింధన కేంద్రపు అధికారులు జరిగిన పొరపాటుని, ప్రమాదాన్ని

స్వా ప్రమాదం వలెనూ దాచిపెట్టారు. అలా దాచకుండా వుంటే సిస్వా గ్రామ
జలు యీ ప్రమాదం నుంచి తప్పించుకునే వారేమోనన్న అభిప్రాయం కొంద
| యిప్పటికే వుంది. చాలా అనర్థాలకి పాత్స్ ప్రిస్టేట్ కూడా కారణమే.

యీ భయంకర ప్రమాదం కాలంలో కరిగిపోయినా దాని గుర్తు యిప్పటికీ
రిగిపోలేదు. ఇప్పటికీ కొన్ని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్స్‌లో ముఖంమీద
తమైన మచ్చల్తో పిల్లలు కనబడుతూనే వున్నారు. కుతూహలంతో తోటి
యాత్రికులు ఆ పిల్లల్ని.... "ముఖంమీద ఆ మచ్చలేమిటి?" అని అడుగుతూనే
న్నారు. దానికి బదులుగా ఆ పిల్లలు జరిగిన ప్రమాదాన్నిగానీ, అణుధూళి విష
ల్నిగానీ చెప్పరు.... ఒక్కటేమాట, అదీ అమాయకంగా, వో రకమైన
స్వంగా.... "మేం సిస్వా పిల్లలం...." అంటారు. అర్థంకనక అయితే ఆ
టవెనక హృదయ విదారకమైన బాధవుంది. ★



కళ్యాణి ఆర్ట్ ఫిలింస్ వారి 'ఆనందభైరవిలో' గిరీష్‌కర్నాడ్

సీరియల్

సౌభాగ్యలత

ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి రామశాస్త్రి

-జరిగిన కథ-

(ముప్పయివేలు తీర్చితీరాలి శారద భవిష్యత్తుకోసం- అందుకోసం జరిగిన వ్యధలో శ్రీమంత్‌కి తన నగలు ఇచ్చింది వకుళ- కోటయ్యకి మహదానందం కలిగింది వకుళ మనస్సుకిశ్రీమంత్ ధైర్యం చెప్పింది శ్రీమంత్ స్నేహితుడు సత్యంకి ఆక్సిడెంట్ జరిగింది శ్రీమంత్ బయలుదేరాడు)

-ఇక చదవండి-

" మిటా ఖంగా ? ఇది లోకం, ఇటువంటివి జరుగుతూనే వుంటా‹

అన్నాడు శ్రీమంత్ వకుళను స్వాంతనపరచాలని

"అయితే అతడికలా ఎవరైనా చేయించారంటావా ?"

"అనే అంతా అనుకుంటున్నారు ఆఫీసులో. పాప పుణ్య విచక్షణ నరరూప రాక్షసులందరికీ శతృవులే ఔతారు మంచివాళ్లు. లోకానికి చూపటా యాక్సిడెంట్ లేక హార్ట్ అటాక్. అసలు జరిగేదేమో"

వకుళ నిశ్చేష్టత నుండి తేరుకొనే సరికే శ్రీమం జీప్ కనుమరుగైం‹

"మంచిగా వుండాలని శాస్త్రాలు ఆదేశిస్తాయి, మాన్యులు ఉపదేశిస్తా మరి ఆ మంచి తనమే మనిషికి శతృవు అవుతున్నదేమి? శ్రీమంత్ యొ

బుద్ధిమంతనాన్నీ, మంచితనాన్నీ అర్థం చేసుకొని అతడికి సహకరించిన మంచి మనిషి సత్యం మరి అతడే ప్రమాదానికి గురై చావు బ్రతుకుల మధ్య ఊగుతున్నాడంటే దైవం ఎక్కడున్నాడని అనుకోవాలి.

మరి . మరి శ్రీమంత్ కూడ ముక్కుకు సూటిగా పోయే రకమే. ఇటీవల ఎందరికో అయిష్టుడయ్యాడు తన సత్ప్రవర్తనా, నిజాయితీల వల్ల అలాడిని కూడా అతడిని కూడా అలాగే ఎవరైనా కక్ష తీర్చుకుంటారా?

"భగవాన్! నా శ్రీమంత్ కే ఆపదా రానీయకు అతడి క్షేమంక టే నేనునిన్ను కోరేకోరిక ఏమీలేదు. అతి అమాయకుడైన అతడిని ఆయుష్మంతునిగా దీవించు"

అస్తవ్యస్తమైన ఆ ఆలోచలనలో కాల గమనం కూడ గమనించని వకుళ వీధి ద్వారంమీద విపరీతంగా వినవస్తున్న శబ్దానికి చకితురాలై లేచింది

"అరె! శ్రీమంత్ భోజనానికి వచ్చేశాడు నేను వంటే చేయలేదు ఇంత మందకొడి తనమేమ. పరిహాసిస్తాడేమో."

చిన్నగా నవ్వుకొంటూ తలుపువైపు నడచింది.

నాలుగైదు కంఠాలు గందరగోళంగా వినవస్తున్నాయి

ఏమిటబ్బా?

తలుపు తెరుస్తూనే నివ్వెరపాటు చెందింది

శ్రీమంత్ రాలేదు అతడి సహోద్యోగులూ, జీపూ, అతడి డ్రైవరూ వకుళను చూస్తూనే అందరూ తలలు వాల్చుకు నిలబడ్డారు

"ఏ . ఏమిటి."

" "

"శ్రీమంత్ ఏరి? మీరు వచ్చారేం? ఆయనెక్కడ?"

"రండి, ఆయనను చూద్దురుగాని. జీప్ తెచ్చాం"

"ఏమిటి? ఏమైంది? ఆయనను చూడడమేమిటి?"

తల తిరిగిపోతూండగా, గుండెలు బ్రద్దలౌతూండగా అరచినట్లే అడిగింది

"యాక్సిడెంట్! బరువులు ఎత్తుతూన్న క్రేన్ క్రిందికి వెళ్ళారు చూచుకోక. పనివాళ్ళంతా కొత్త వాళ్లు క్రేన్ ఆపరేటర్ కు పని సరిగా రాదు "


వకుళకు ఏమీ వినిపించలేదు ఏమీ అర్థంకాలేదు లోకాలే గిర్రున తిరగసాగాయి.

ఎలా జీప్ ఎక్కి ఆస్పత్రిలో చేరిందో ఆమెకే తెలియలేదు

"దారిద్యాన్ని తొలగించేందుకు
ఒకటే తారక మంత్రం—
శ్రమ శిక్షణ, లక్ష్య శుద్ధితో
కష్టించి పని చేయటమే."

—ఇందిరా గాంధీ

సత్యమేవ జయతే — శ్రమయేవ జయతే



ఆమె కోరికే నిరీక్షిస్తోంది శ్రీమంత్ ప్రాణం

"వచ్చావా వకుళా!"

"వచ్చాను.. బాబోయ్, ఏమిటది? ఏం జరిగింది?"

"హాఁ, అమాయకురాలివి! నేను లేనిదే ఎలా బ్రతుకు . . "

మాటలు పూర్తి కానేలేదు

డాక్టర్లు విచారాన్ని తెలుపుతూ నిష్క్రమించారు వకుళను నలుగురు పట్టి బయటకు తీసుకొచ్చారు

సానుభూతి వచనాలూ, సంతాప వాక్యాలూ తెగ వర్షిస్తున్నాయి.

"దేవుడిలాటి వాడు, దేవుడికి కావలసి వచ్చాడు!"

"అతి నిజాయితీ తనమే అతడిని అర్ధంతరంగా ఎత్తుకుపోయింది"

"పాపం! చిన్నపిల్ల, వయసంతా ఎదరేవున్నది "

"ఏనాడు చేసుకున్న పాపమో! ఈనాడు పారాణైనా ఆరకముందే పతిని పోగొట్టుకున్నది".

ఏమాటా వకుళ చెవిని జేరడంలేదు

ఆమె కనులు రెప్పవేయడం కూడ విస్మరించగా, మతి భ్రమించినదాని వలె శూన్యంలోనికి చూస్తూండి పోయింది.

"అది ప్రమాదమా లేక హత్యా?"

"అంత మంచివాడిని హత్యచేసే వాళ్ళుంటారా?"

వ్యాఖ్యానాలు కూడ బయలుదేరాయి

నిమిషాల మీద కావలసిన వారందరకి కబుర్లు ఎగిరి వెళ్ళాయి.

రఘురామయ్యా, విశ్వేశ్వరి గుండెలు బాదుకుంటూ వచ్చారు.


"నీకెంత కష్టం వచ్చిందే తల్లీ?" అంటూ పొగిలి పొగిలి ఏడ్చింది విశ్వేశ్వరి.

గాజుగుడ్లవంటి కనులతో చూచింది వకుళ నిర్లిప్తంగా

"అమ్మ తనకోసం ఏడుస్తోందా? ఎంతాశ్చర్యం! శ్రీమంత్ కోసం ఆమె కన్నీటిని ప్రవహింపజేయగలుగుతోందా? ఔను, కన్నీటకి ఖర్చులేదుగా?"

శారదా కోటయ్యల కోసం మర్నాడు వరకూ ఎదురుచూశారు.

వారు రాలేకపోతూన్న సంగతిని తెలియజేస్తూ, మూడవనాడు ఫోన్‌లో మాటలాడటానికి కొన్ని నిముషాలు కేటాయించగలిగింది శారద.



తెల్లారకట్ట మాయింటికి చేరి నీళ్లోసి ముస్తాబు చేశారు_
ఆమరిక్షణంలో అర్జంటుని రథమెక్కి చెక్కేశాడు

"నాన్నగారు ఎలా రాగలరు? తుప్పకూలి పోయారు. ఒక్కరినీ పంపలేను, నేను రాలేను. ఎల్లుండే స్టేట్స్‌కు మా ప్రయాణం. అయినా వచ్చి అక్కడ ఎవర్ని చూడాలిక మా మనిషి మాసిపోయాక? 'ఆడదానిని బట్టే మగడి జీవితం' అంటారు. నిన్ను కట్టుకున్నాక ఏనాడు మా అన్న సుఖపడ్డాడు గనుక?"

వకుళ ఏమీ అనలేదు. అన్ని నిందలూ శాంతంగా ఓర్పుగా విని నిస్సహాయంగా నిట్టూర్చింది. ఇటువంటి సోదరీమణులు కూడా వుంటారన్నమాట!

పచ్చగా వున్ననాడు అందరూ మెచ్చేవారే। అనేక అవసరాలతో ఈగలు ముసిరినట్లు అందరూ వచ్చేవారే. 'దేహి' అని దేవిరించిన చేతులతోనే ఈనాడు కుళ్ళుపోట్లు పొడుస్తున్నారు. బాధ్యతల నుండి పారిపోతున్నారు ఖర్మానికి వదలి!

"శారదకు బుద్ధి లేకపోతే ఆ భర్తకైనా లేదా?" అని ఛీత్కరించారు నలుగురూ.

"ఆ కోడయ్య కన్నతండ్రా లేక పాషాణమా?" అని ఉమిశారు.

"వకుళ ఇన్ని అనుకోని తాకిడులను తట్టుకోగలదా? పిచ్చిదై పోతుందా" అని అనుమానపడ్డారు అంతా.

అయితే ఎవరూ ఏమీ కాలేదు. ఎవరి కోసమూ ఆగని కాలం శ్రీమంత్

(సచిత్ర మాసపత్రిక)


యాజమాన్యం, తదితర వివరాలు

ఫారం 4 (8వ నిబంధన ప్రకారం)

ప్రచురణ స్థలం	హైదరాబాదు
ఎంత కాలాని కొకసారి	నెలకొకసారి
ముద్రాపకుని పేరు	? రామకృష్ణ
జాతి	భారతీయుడు
విలాసం	1-8-4/1/1 చిక్కడపల్లి హైదరాబాదు-500 020
ప్రకాశకురాలి పేరు	శ్రీమతి వి లీలావతి
జాతి	భారతీయురాలు
విలాసం	3-5-1039/1 నారాయణగూడ హైదరాబాదు-500 029
సంపాదకురాలి పేరు	శ్రీమతి వి లీలావతి
జాతి	భారతీయురాలు
విలాసం	3-5-1039/1, నారాయణగూడ హైదరాబాదు-500 029
పత్రిక యజమానురాలు	శ్రీమతి వి లీలావతి

పై విషయాలు నాకు తెలిసినంతవరకు వాస్తవమైనవని తెలియజేస్తున్నాను

1-3-'83, హైదరాబాదు (సం) వి లీలావతి



కొలకు కూడా ఆగలేదు

దివారాత్ర భ్రమణం యథాతథంగా జరిగిపోతూనే వున్నది

కర్మకాండల నిమిత్తం పదవరోజు చాలామంది వచ్చారు

శ్రీమంత్ సహోద్యోగులు అతడి గుణగణాలను శ్లాఘించి, అతడి చిత్ర పటాన్ని పూజించారు

బంధు బలగం కన్నీటితో వకుళను అభిషేకించుతున్నారు.

స్తబ్దుగా చలనరహితంగా కూర్చున్న వకుళ ఆలోచనలు మాత్రం అక్కడ లేవు. జనన మరణ చక్రాన్ని గురించిన ఆలోచనలతో ఆమె తల వేడెక్కిపోతోంది

"శ్రీమంత్‌ను అంతగా ప్రేమించిన నేను అతడు లేనిదే ఎలా జీవించి వున్నాను? ఎక్కడికి వెళ్ళాడు శ్రీమంత్· నేనూ వెళ్ళకపోతే· ఆత్మహత్య పాపమా? మరి వుండి నేనేం చేయాలి?

మనసులో ఎడ తెగని ప్రశ్నలు, ఘనీభవించిన దుఃఖం, అయితే ఆ స్థితిని అనుభవజ్ఞులు మాత్రమే అర్థం చేసుకోగలరు

అధిక సంఖ్యాకులు మాత్రం అవహేళనగానే ఆలోచించారు

"ఎంత నిబ్బరంగా కూర్చుంది· దానికసలు భర్తపోయిన దుఃఖం

పుణ్యం?"

"ఇదేం చోద్యమమ్మా? కట్టుకున్నవాడు పోతేనే కన్నీటి చుక్క రాల్చని కర్కశత్వం!"

"రోజులలా వున్నాయి. ఆడవాళ్ళు కూడ మళ్లీ పెళ్ళిళ్లు చేసుకుంటూన్న మాయదారి రోజులు కదా! ఇక ఏడుపెందుకూ?"

ఈ శూలపు పోటులన్నీ వకుళ చెవినిపడినా ఆమె చెక్కుచెదరలేదు. భర్త భౌతిక కాయపు అంతిమ యాత్రాదృశ్యమే ఆమె కనులలో ఆలోచనలలో నిలచి పోయింది.

"అయ్యో! ఇలాగైపోయిందేమిటి? నిన్నే అన్యాయం చేయాలనుకున్నాదేం దేవుడు? ఎవరి గొడవా అక్కరలేని దానివే వకుళా నువ్వు "

ఈ శోకాలు విని నిర్లిప్తంగా తలెత్తి చూచింది వకుళ

శశిరేఖ అప్పుడే వచ్చింది, గోడుగోడున విలపిస్తూ.

ఆమె వెనుక మ్లానవదనంతో నిలిచివున్న మహేష్ వచ్చిరాని దుఃఖంతో, లేని కన్నీటిని రుమాలుతో ఒత్తుకుంటూ అన్నాడు.

"ఇపుడే వచ్చామమ్మా వకుళా ఊరినుంచి మేము. ఈ దుర్వార్త.. వినగానే ... నమ్మలేకపోయాము... ఎంత కష్టం! ఎంత కష్టం!"

మొద్దుబారిన వకుళ మెదడు కొద్దికొద్దిగా పనిజేయ సాగింది. గత సంఘటనలు జ్ఞప్తికి రాసాగాయి మెల్లగా.

తనూ శ్రీమంత్ మహేష్‌ను హెచ్చరించడానికి వెళ్ళిననాడు అక్కడ జరిగిన వాగ్యుద్ధం ...

శ్రీమంత్ స్నేహితుడైన సత్యాన్ని ఎవరో ప్రమాదానికి గురిచేశారని శ్రీమంత్ విరక్తిగా చెప్పడం

శ్రీమంత్‌కు ప్రమాదం జరిగినప్పుడు మహేష్ ఊళ్ళోనే లేకపోవడం ..

అన్నిటినీ సమన్వయ పరిచింది ఆమె ఆలోచన.

"ఏమిటి? అసలు ప్రమాదం ఎలా జరిగింది? ఏ ఆస్పత్రికి తీసుకెళ్ళారూ? అయ్యయ్యయ్యో! సమయానికే నేను ఊళ్లో లేకపోవాలా?" అందరినీ వివరాలడుగుతూ అతిదుఃఖం వెళ్ళబోస్తున్నాడు మహేష్.

"ఆ సమయానికి తాను ఊళ్ళోనే లేను" అనే విషయాన్ని ఎందుకు

అంతగా మనిషి మనిషికీ ఋతున్నాడు మహేష్?

వకుళ అంతరంగంలో అనుమానం రేకెత్తింది.

"పాపపుణ్య విచక్షణలేని నరరూప రాక్షసులందరికీ శత్రువులే ఔతారు మంచివాళ్లు. లోకానికి చూపటానికే యాక్సిడెంట్ లేక హార్ట్ అటాక్! అసలు జరిగేది వేరు "

ఆ రోజు శ్రీమంత్ ఆఫీసుకు వెళ్తూ ఆఖరిసారిగా అన్న మాటలు వకుళ చెవులలో గింగురు మంటున్నాయి.

శ్రీమంత్ విషయంలో కూడ అంతే జరిగినదనడం నిస్సందేహం!

అక్రమాలను అణచాలని అన్యాయంతో పోరాడి తానే అంతమైపోయాడు.

ఆమెలో విరక్తి అంతంతై ఆకాశమంత ఎత్తు ఎదిగిపోయింది అంతలో.

తమ మనుగడ కొఱకు మరొకరిని- అయిన వారినే కుట్టుపెట్టే ఉచ్చ ప్రపంచం!

ఇంకా తరిహా తంహాలుగా తన దుఃఖాన్ని ప్రకటింపుతూన్న మహేష్ దెస విశతంగా చూచింది

"వద్దు బావగారూ! మీ ఖరీదైన కన్నీరు ప్రవహించవలసినంత సంప న్నుడు కాదు శ్రీమంత్"

"అవేం మాటలే" శశిరేఖ అడ్డుపడుతూ అన్నది! "మేమంతా ఎంతగా ఏడుస్తున్నామో నీకొచ్చిన ఈ ఖర్మానికి "

"వద్దులే, ఏడుపులు వినరానంత దూరానికి- ఇక ఎవరి పనులకూ అడ్డు పడలేనంత అనూహ్య లోకాలకు ఎగిరిపోయిందిగా ఆ ప్రాణం! అతడి అంత్య క్రియలకు కూడా మీరు రావలసిన కష్టం కలిగించలేదనేదే నా తృప్తి."

"అంటే అంటే

తికమకపడుతూ ఖంగారుగా అడిగాడు మహేష్.

నిరసన ప్రదర్శింపుతూన్న విరాగహాసం నిలిచింది వకుళ పెదవులపై.

"అంటే మీ కోటి గొప్పవారు ఊళ్ళోనూ, జిల్లాలోనూ లేకుండా చూచుకునే బీదవారి ప్రమాద కారణ మరణాలు సంభవించుతాయి!"

అప్పటికప్పుడు ముఖాన ముసిరిన శ్వేదబిందువులను తుడుచుకుంటూ ఖంగారుగా చూచాడు అందరిదెసా మహేష్.

"ఏదో- బాధలో మాటలు లెండి!" అంటూ సర్ది చెప్పారు ఒకరు.

"ఇంతటి నిజాయితీ, సత్యసంధతా గల వ్యక్తిని నా ముప్పైఏళ్ళ సర్వీసులోనే చూడలేదు అతడికి నా జోహార్లు, -తడి ఆత్మశాంతికి ప్రార్థిస్తున్నాను " అంటూ అంతకుముందే బ్రహ్మాండమైన ఉపన్యాసం యిచ్చి, శ్రీమంత్ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి, కనులు తుడుచుకున్న క్రొత్త ప్రాజెక్ట్ మేనేజర్ వచ్చి వకుళ వద్ద కూర్చుని మఱలా కొని, సానుభూతి వాక్యాలు పలికాడు. ఒక కవరు వకుళకు ్చడు.

"ఇది శ్రీమంత్ ఆఖరి జీతం. నా చేతులతో ్పవలసి వచ్చింది." అంటూ కనులు తుడుచుకుని, "ఈ విషయం అడగడా- బాధగానే వున్నా అడ గక తప్పదు. మీరు మా ఆఫీస్‌లో ఉద్యోగం చేయుటప్పు అంగీకారమైతే.

లేకుంటే ఈ ఇల్లు ఎప్పుడు ఖాళీ చేస్తారో చెప్పండి మీకు అవసరమైన టైము తీసుకోండి"

పిచ్చిదానిలా చూచింది వకుళ.

ఏ సంస్థ సంపదా, ప్రతిష్టతా నిలిపేందుకై తన పతి ప్రాణాలర్పించాడో, ఆ సంస్థవారే నేడు- పతి మరణించిన పదవనాడే పత్నికి గుర్తు చేస్తున్నారు ఆమె నిలిచిన నీడ కూడా తమదేనని- ఆమెకు ఏమీ మిగలలేదనీ! ఇది లోకం!


"ఎక్స్క్యూజ్ మీ మిస్టర్" అంటూ మహేష్ ముందుకు వచ్చాడు.

"మా శ్రీమంత్ డ్యూటీలో మరణించాడు. ఆతడి కుటుంబానికి మీరు ఇవ్వవలసిన   ."

"సారీ మిస్టర్, అవన్నీ నా చేతిలో లేవు. తర్వాత మీరు అడిగి- ఋజువులు చేసుకోగలిగితే డైరెక్టర్స్ నిర్ణయిస్తారు అవన్నీ. అది వారి దయ".

చివాలున తల ఎత్తింది, అంతవరకూ అధో వదనయై కన్నీరు కార్చుతూన్న వకుళ

"మీకొక్క నమస్కారం నేను రేపే వెళ్ళిపోతున్నాను, మీ ఇంటిని



మీరు తీసుకోవచ్చు నా భర్తను మ్రింగిన ఆ ఉద్యోగము గానీ, ఆ ధనం గానీ నా కక్కర్లేదు. వారి దయాసిర్లియాలు కూడ నా అవసరం లేదు. నేనొక పౌరుష వంతుడి భార్యను !"

"మంచి మాట అన్నావమ్మా! నా బిడ్డ నాకు బరువా? పద రేపటివరకూ ఎందుకు? ఇవాళే వెళ్దాం మన యింటికి."

ఆ మాటలు అంటూన్న విశ్వేశ్వరిని నిశితంగా చూచింది వకుళ, పదునుగా అన్నది.

"నా భర్తను ఏనాడూ గౌరవించని నీ ఆదరణను నేను స్వీకరించలేను. నా కెవరి దయాధర్మాలూ అవసరం లేదు".

"మరి ... మరి?"

"యెవరి బ్రతుకు వారు బ్రతకడానికే ఈ కాళ్ళు చేతులూ వున్నాయి!"

ఆ యువతి ఆత్మాభిమానాన్నీ, అంతర్గత ఆవేదననూ అర్థం చేసుకొన్న వారు చేసుకున్నారు, లేనివారు "ఇదేం విడ్డూరమమ్మా?" అని నోళ్ళు నొక్కుకున్నారు.

"కలికాలం! ఆడదొక్కతే బ్రతుకుతుందట!"

గుసగుసలు పోయారు.

"మరి ఇప్పుడేమంటుందో మహాతల్లి?"

అంటూ తనకు అతి చేరువగా వచ్చిన స్త్రీని క్షణకాలం అర్థంకాక చూచింది వకుళ

ఆ స్త్రీ చేయి పాములాగా తన నుదుటిపైకి వస్తోంది.

"ఏమిటి?"

గట్టిగా ఆ చేతిని పట్టుకొని అడిగింది.


"ఏముందమ్మా మనసు దిట్టపరచుకో. ఎంతమందో ఆడవాళ్ళు అనుభవించిన కష్టమే యిది. భర్తతోపాటే పసుపు కుంకుమలూ .... ."

"పో దూరంగా".

ఆమె చేతిని బలంగా త్రోసివేస్తూ శివంగిలా లేచింది వకుళ.

"ఇది లోకాచారమమ్మా".

"భర్త పోయాక ఆ అలంకారమెవరికోసమే తల్లీ యిక?"



"ఏం ఈవాళ నీకే జరిగిందా? అనాదిగా వస్తూన్న ఆచారమేగా."

"నువ్వలాగే మొండిగా తిరిగితే మాకందరికీ అశుభం అతడి ఆత్మకు విముక్తి లేకుండా మనచుట్టూనే తిరుగుతుంది. మసల్ని పీక్కుతింటుంది"

అన్ని కంఠాలూ తలొక సలహా విసరుతున్నాయి, గందరగోళంగా.

అన్ని కనులూ దోషి వకుళపైననే కేంద్రీకరింపబడ్డాయి

"ఎంతో అణకువైన పిల్ల. ఇంత శివశక్తిలా మారిందేమిటి అప్పే. నా మాట వినమ్మా, ఆచార ప్రకారం అన్నీ చేయనీయి," అంటూ ఒక పెద్ద ముత్తైదువ ముందుకొచ్చింది

ఆమె చేతి గాజుల మలారం ఘల్లుమన్నది వెండి వంటి తెల్లని సిగముడి చుట్టూ చక్కగా వూలమాల అలంకరించి, నుదుట చక్కని కుంకుమ బొట్టుతో ఖరీదైన చీరలోవున్న ఆ ఎనభై ఏళ్ళ స్త్రీని నఖశిఖ పర్యంతం చూస్తూ అడిగింది వకుళ.

"మామ్మగారూ, మీ వారు ఏదైనా ఊరు వెళ్ళినప్పుడు కూడా మీరీ అలంకరణ అంతా చేసుకొనేవారా?"

"అయ్యో, అప్పుడు అసలే శ్రద్ధగా చేసుకోవాలి ఆయన క్షేమం కోసం."

“ఔను ఎక్కడున్నా ఆయన క్షేమం కాంక్షించి, ఆయనపై ప్రేమవుండే త్నీ ఆయన కోసమే ఆ అలంకరణను గౌరవించి చేసుకోవాలి మరో ళ్లోనో- మరో లోకంలోనో కాదు- నాపై ప్రేమగల ఆ వ్యక్తి భౌతికరూపం స్వార్థ నీచ ప్రపంచానికి కనుమరుగైనా నా గుండెలో గుప్తమయ్యే ంటుంది ఆ ఆత్మ నా చుట్టూ పరిభ్రమిస్తూనే వుంటుంది. ఆఖరి రోజున యన తన చేతితో నా నుదుట బొట్టుపెట్టాడు అంతకు ముందురోజే చక్కటి ాజులు తెచ్చారు అలాగే చెప్పగలవీ, చెప్పలేనివీ ఎన్నో తీపి సంఘటనలు ంటాయి అడుగడుగునా, ఆ మధురస్మృతులలోనే ఆయన భార్యగానే బ్రతు ంతా గడపదలచుకొన్న నేను ఆయన మెచ్చిన అలంకారాన్నీ ఆయన కట్టిన ళినీ గౌరవించుతున్నాను, ఆ జన్మాంతం వాటిని ధరించుతాను ఆ విలువా, రవమూ లేని స్త్రీ వాటిని తెంపిపారవేయాలి. ఆ విధంగా ఆ భర్తను మరచి వాలి నేను మాత్రం నా భర్త స్మృతులనూ నిత్యం పూజించుతాను, ఆయన స్తువులను ధరించుతాను!!”

అన్ని నోళ్ళూ ఆశ్చర్యంతో ఆవళించాయి

“ప్రపంచ ధర్మాన్నే నిరసిస్తావా? మేం ఒప్పం!” ఒక నడి వయస్కు-లు కనులెట్టజేసి మరీ అడిగింది

“ఒక నిజాయితీ నీతిగల వ్యక్తినీ, ఉత్తముడినీ గౌరవించలేని- నిలుపు లేని ఈ నీచ ప్రపంచం నా కక్కరలేదని నేనంటూంటే, ఇంకా ఆ ప్రపం ం నా వెనుకపడి ఏడుస్తూంటే నేను జాలిపడడం మినహా ఏమీ చేయలేను!”

చుట్టూ వున్న అందరి అవసరాలూ, ఆనందాలూ ఏ ఆలోచనా లేకుండా త్తిమేఱకు తీర్చిన ఒక అబల నుదుటి చిటికెడు కుంకుమ కొఱకా అందరూ న్ని ఆజ్ఞలిస్తూ ఆయాసపడిపోతున్నారు? మీ కనవసరం. నా యిష్ట ప్రకారం నుంటాను”

“నిజం చెప్పావమ్మా వకుళా!”

అందరూ ఒకటై నిరసించుతూన్న తరుణంలో మెచ్చుకుంటూన్న ఆ ఒకే క కంఠం శశిరేఖది. అక్కడి పరిస్థితి అలజడిగా వుండడం గమనించి అటు చిన వకుళను సిగ్గుతో క్రుంగిపోతూ చూచాడు మహేష్. అతడి చేతులకు కీలు!


గంగ,యమున ... సంగమం త్రివేణి
రుచి,సువాసన.పరిమళాల సమ్మేళనం
త్రివేణి
సుగంధ వక్కపొడి
TRIVENI
Pride of India
TRIVENI
SUPREME BETEL NUT POWDER
TRIVENI
TRIVENI
ప్రకృతి ప్రసాదించిన సుగంధ పరిమళ ద్రవ్యములతో
తయారుచేయుటలో దీనికి సాటి మరొకటి లేదు
PHONES 270 • 458
MFG BY
DESU VENKATA SUBBA RAO
TRIVENI NUT POWDER MFG CO
FORT ROAD
MACHILIPATNAM 521 001 A P
BRANCHES
• VIJAYAWADA • HYDERABAD
• SECUNDERABAD • VISHAKAPATNAM
• KAKINADA • TIRUPATI
• RAJAHMUNDRY • WARANGAL
• BANGALORE • MADRAS

అతడిపై కొన్ని అభియోగాలను చదువుతూ తమ ఆధీన లోనికి తీసుకున్నారు ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ వారు।

శశి పశ్చాత్తాప స్వరంతో మాట్లాడసాగింది.

"నీ మాటలు అక్షరాలా నిజం వకుళా. శ్రీమంత్ తాను చేసిన మంచి పనులలో నిత్యం జీవించే వుంటాడు. భౌతికంగా అతడు లేకున్నా మంచికి ప్రతిరూపమై, మానవతకు వ్యాఖ్యాతయై మనుగడ సాగించిన అతడు చిరంజీవి। ఆ ఉత్తమునితో గల అనుబంధమే నీ జీవితపు సౌభాగ్యలత।

బ్రతుకు పరమార్థమే తెలియక, చేయరాని పనులు చేసి, కళంకితులై బ్రతికే మావంటి వారి సిరులు నీ కీర్తి సిరిముందు దిగదుడుపే। ఒకనాడు సిరిలేని శ్రీమంతుడని నీ భర్తను నేను హేళన చేశాను. బ్రతుకంతా అతడిపై అర్థంలేని కక్ష సాధించినందుకు శిక్షగా నేను ఈనాడు ఈ నాగుపాముల వంటి అలంకారాలన్నీ విసర్జిస్తున్నాను. ఒక జీవచ్ఛవానికి భార్యనైన నా మెడలోని ఈ మంగళసూత్రం ఎంత మాత్రం సౌభాగ్య చిహ్నం కాదు. ఇది పాపాల ఉరిత్రాడు।

అంతవరకూ దుఃఖిస్తూ మౌనంగా వుండిపోయిన రఘురామయ్య ముందుకు వచ్చి వకుళను దగ్గరకు తీసుకుంటూ కన్నీటితో అన్నాడు·


"యెందరి కక్షలకో నీ భర్త బలి అయ్యాడు అయినా నీతిమంతుడైన అతడి భార్యగా నీవు నిత్యనివాళులు అందుకుంటావు. నిన్నెవరూ అవమానించలేరు. నీవు నిత్య సౌభాగ్యవతివి. నీ పసుపు కుంకుమలకు గల విలువ అమూల్యం, గౌరవం అపారం భర్తను అక్రమ సంపాదనలకు ప్రోత్సహించి, అనామకుని చేసే యెవతెకూ కూడ నీ యెదుట సౌభాగ్యవతినని విర్రవీగే అర్హత లేదు।".

కుమిలి కుమిలి ఏడ్చింది వకుళ.

"పద తల్లీ, నీకెవరి ప్రమేయమూ వద్దు. నాకోసం నాతో నాయింటికి రా. ఈ వయసులో నన్ను కష్టపెట్టకు. శ్రీమంత్ నాకు అల్లుడు కాదు- కొడుకునే పోగొట్టుకున్నట్లుంది నా బాధ. ఈ ముదిమిలో నీవు కూడ కళ్లెదుట లేకుంటే యెలా బ్రతికేది నేను? తర్వాత మెల్లగా నీ మార్గం నిర్ణయించుకొందువు గాని, ప్రస్తుతానికి- నేను బ్రతికున్నంత కాలం మాత్రం నాతోనే వుండాలి నువ్వు. కాదనకు".


క్రీస్తు మనకోసం మరణించాడు

పదునారవ శతాబ్దములో ఒక సైనికునికి, అతను చేసిన నేరాలకు ప్రతిగా క్రావర్‌వెల్ అతనికి మరణశిక్ష విధించాడు సంధ్యా సమయంలో గంట మ్రోగ గానే ఆ సైనికుని తుపాకితో కాల్చి చంపాలని ఆజ్ఞాపించాడు అయితే ఆ రాత్రి ఆ ప్రాణాంతకమైన గంట మ్రోగనే లేదు ఆ సైనికుని పెళ్ళాడబోతున్న బాలిక ఆ గంట వ్రేలాడదీసిన గోపురము పైకెక్కి గంట మ్రోగకుండ గట్టిగా తన చేతులతో పట్టుకుంది క్రావర్ వెల్ ఆ బాలిక చేసిన పనిని గూర్చి విచారణ చేయుటకు పిలువనంపగా, ఆమె వెక్కి-వెక్కి ఏడుస్తూ నలగ గొట్టబడి, రక్తం కారుతున్న తన చేతులను అతనికి చూపింది క్రావర్‌వెల్ కరిగిపోయాడు నీవు ఇంతగా సమర్పణ చేసియున్నావు గాబట్టి నీ ప్రియునికి నేను విధించిన మరణ శిక్షను రద్దు చేస్తున్నానని చెప్పాడు. మనలో ప్రతి ఒకరు దేవునికి విరుద్ధంగా తిరుగుబాటు చేసి మరణ శిక్షకు లోనైనవారమే. అయితే మరణశిక్ష విధించబడిన ప్రియునికోసం ఆ బాలిక తాను కలుగజేసుకుని తన చేతులను నలుగగొట్టుకుని తనకు కాబోయే భర్తను రక్షించినట్లు యేసుక్రీస్తు మనకోసం మధ్యవర్తిత్వం వహించి మనలను రక్షించాడు మనము జీవించు నిమిత్తము యేసుక్రీస్తు మన కొరకు మృతి పొందియున్నాడు, దీనిని మీరు విశ్వసిస్తున్నారా!


ఏయన్నార్ ఎంటీయార్ కన్న వయసు తక్కువ
గానీ ఎంటీయార్ సీయస్సార్ కన్న పదేళ్ళు
చిన్న కానీ 1925 లో పుట్టిన యస్వీయార్ కన్న
ఓ పదేళ్ళు తక్కువ – అందరికన్నా చిన్నవాడెవడూ–
ఒకో వాడి విడివిడి వయస్సెంత.....

గోద్రెజ్ స్టోర్‌వెల్

ఖరీదైన స్టీలు అల్మారా నిజానికి చూస్తే చివరికి చవకగా ఎలా పడుతుందంటే!



ఎందుకంటే దీనిలో మీకు, మరింత మన్నిక, మరింత భద్రత, మరిన్ని రకాల్లో ఎంచుకునే వీలు.

ఇప్పుడు అందమూ, మన్నికా కోసం గీట్లని నిరోధించే ఫినిష్‌తో

మరింత మన్నిక:
గోద్రెజ్‌కే ప్రత్యేకమైన ఆటోమేటిక్ ఎయిర్‌లెస్ ఎలక్ట్రోస్టాటిక్ పెయింటింగ్ ఎక్విప్‌మెంట్‌ను వాడి తద్వారా అత్యంత ఉత్తమమైన ఫినిష్‌ను తెచ్చారు స్టోర్‌వెల్‌కి

తుప్పు నుండి నిరోధం కోసం ప్రభావితమైన ప్రక్రియను చేసారు—దీనిని ఉత్తమ నాణ్యత గల ఉక్కుతో తయారు చేసారు అందుకే స్టోర్‌వెల్ మరింత కాలం అంటే తరతరాలుగా నిలిచి పనికొస్తుంది

మరింత భద్రత:
లాకర్‌కి దర్వాజా, మరే తాళం చెవితోనూ తియ్యలేని గోద్రెజ్ తాళం గోద్రెజ్‌కే ప్రత్యేకమైన, పైకి కనిపించని బందులూ, [illegible] లాకింగ్ [illegible]

మరిన్ని రకాల్లో ఎంచుకునే వీలు:
మీ ప్రతిబింబంలో ఎగుడు దిగుడులు లేకుండా ఉండేలాగ, దిగుమతి చేయబడిన 'ప్లేట్ గ్లాస్' నిలువుటద్దం (137 సెం.మీ.) పై నుండి క్రిందదాకా మీ ప్రతిబింబం సరిగ్గా కనిపించేలా
పైకి క్రిందికి వీలుగా చేసుకోగలిగే షెల్ఫులు టయ్-బార్ హేంగింగ్ రాడ్ అనేక కలయికల్లో, వీలుగా వుండేలా
3 రంగుల్లో—ఆలివ్ గ్రీన్, స్పెషల్ గ్రే, బి.వి.గ్రే

తేలికగా దొరికే వీలు:
దేశమంతటా గల 400 డీలర్ల ద్వారా తేలికగా దొరుకుతుంది.

గోద్రెజ్ Godrej®

మెరుగైన టెక్నాలజీ, మెరుగై[illegible]

ULKA-GS-1-82 R-TEL



వకుళ కనులు తుడుచుకొంటూ తల యెత్తి తండ్రి ముఖంలోనికి చూచింది.

ఆయన ముఖంలో గూడు కట్టుకున్న దుఃఖమూ, కడుపు శోకమూ ఆమెను కదలించి వేశాయి.

దుఃఖాన్ని మింగుతూ అతి ప్రయత్నంమీద ఒక్కొక్క పదాన్నే ఉచ్చరించింది.

“మీపై శ్రీమంత్‌కు యెనలేని గౌరవం. ఏనాడూ మీవ్యథ చూడలేకపోయేవాడు. ఏ పనిచేసే ముందైనే మీ యోగక్షేమాల గురించి యోచించేవారు, మీకు బాధ కలగని విధంగా ప్రవర్తించేవారు. ఆయన కోసమే. ఆయన ఆజ్ఞగా నేను మీ మాటను మన్నిస్తున్నాను నాన్నగారూ!”.

(సమాప్తం)

★ ★ ★ ★

Edited & Published by V. Leelavathy Raghavaiah, at 3-5-1039/1 Narayanaguda, Hyderabad-29 & Printed by P. Ramakrishna at Raghava Printers, 1-3-4/1/1, Chikkadpalli, Hyderabad-500 020.

